THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Twenty Sixth Day of the Eighth Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 13th August, 1987

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

POINT OF ORDER

re : Court Interference with the Assembly Proceedings — Venkateswara Commercial Corporation.

(*) సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):—అధ్యక్షా, ఒక సీరియస్ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ వేళ ఉదయం అన్ని పేపర్స్‌లోను రిపోర్టు అయింది. వెంకటేశ్వర కార్పొరేషన్ స్థల వ్యవహారం గురించి హైకోర్టు స్టే మంజూరు చేసింది. మొన్ననే మన శాసనసభలో దీని గురించి విస్తృతమైన చర్చలు జరిపాము. ఈ వెంకటేశ్వర కమర్షియల్ కార్పొరేషన్ సంస్థ విషయం, దానిపై 1979 లో మినహాయింపులను గురించి ఇక్కడ చర్చించుకోవడం దానికి సభా సంఘం వేయడం కోసం ప్రభుత్వం వారు అంగీకరించారు. ఈ సభా సంఘాన్ని వేయడములో కేవలం ప్రభుత్వంవారు అంగీకరించడమే కాదు, ఇక్కడ ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సభ్యులు కానివ్వండి, వి.జె.పి. సభ్యులు కానివ్వండి, అన్ని పార్టీలకు చెందిన సభ్యులు సభా సంఘాన్ని వెల్‌కమ్ చేశారు. దాని ఆధారముగా సభా సంఘాన్ని వేశారు. అయితే రాజ్యాంగానికి విరుద్ధముగా ఈనాడు హైకోర్టు సభా సంఘాన్ని ఏదైతే వేస్తున్నారో దానిని వేయకుండా స్టే ఇచ్చారు. స్టే మంజూరులో రెండు అంశాలు ఉన్నాయి. అవినీతి నిరోధక శాఖ వారి దర్యాప్తు మీద కూడా స్టే ఇచ్చారు,

---

* An asterisk before the name indicates confirmation by the Member.

దానికి స్టే అంటే ఒక ప్రభుత్వం యొక్క ఆర్డర్ కాబట్టి ప్రభుత్వపరంగా జరుగుతున్న ఎంక్వయిరీ కాబట్టి, స్టే అయినే పరవాలేదు. కాని రాజ్యాంగాన్ని ప్రభుత్వం సూచించిన వెంటనే ఆనరబుల్ స్పీకర్ గారు ప్రొసీడ్ కాకపోవడం సభా హక్కులను కాలరాచే పద్ధతిగా భావిస్తూ హైకోర్టు వారు స్టే ఇవ్వడం అనేది లెజిస్లేచర్‌ను అండర్ మైన్ చేయడం మనకు ఉన్న సార్వభౌమాధికారాలను కాలరాచినట్లు అవుతుంది. నేను 212 ప్రొవిజన్ చదువుతాను.

"Article 212. Courts not to inquire into proceedings of the Legislature :- (1) The validity of any proceedings in the Legislature of a State shall not be called in question on the ground of any alleged irregularity of procedure."

I also would like to refer Article 194 (3), in this connection Sir.

It reads as follows :—

"194 (3) In other respects, the powers, privileges and immunities of a House of the Legislature of a State and of the members and the committees of a House of such Legislature, shall be such as may from time to time be defined by the Legislature by law and until so defined." (shall be those of that House and of its members and committees immediately before the coming into force of Section 26 of the Constitution (Forty-fourth Amendment) Act, 1978.)"

I would also like to bring to your kind notice about Article 105 of the Constitution which reads as follows :

"105. Powers, privileges, etc., of the Houses of Parliament and of the members and committees thereof :—

(1) Subject to the provisions of this Constitution and the rules and standing orders regulating the procedure of Parliament, there shall be freedom of speech in Parliament."

ఇంకా వేరే ప్రొవిజన్స్ ఉన్నాయి. దీనిని చాలా తీవ్రంగా తీసుకోవలసిన అవసరం ఉంది. లెజిస్లేచర్‌కి, హైకోర్టుకి ఓపెన్‌గా కాన్‌ఫ్రంటేషన్ ఇది ప్రజల చేత ఎన్నుకోబడ్డ శాసనసభ. ఈ ప్రజలకు ఉన్న సార్వభౌమాధికారాన్ని అయిదు సంవత్సరాలు మనకు ఇచ్చారు. దాని ప్రకారంగా ఛట్టములు చేస్తున్నాము. సభలో ఏమైనా పొరపాట్లు, విమర్శలు జరిగితే ఉయ్ ఆర్ ఆన్సరబుల్ టు ది పీపుల్ ఆఫ్టర్ ఫయివ్ ఇయర్. కాబట్టి మనము చట్టం చేసుకున్నప్పుడు దానికి భిన్నముగా స్టే ఇవ్వడం, మన రాష్ట్ర ప్రజల సార్వభౌమాధికారాన్ని కించపరిచే

ఉన్నంగా ఉంది. రు హైకోర్టు ఆదేశాన్ని ఖాతరు చేయ ండా హౌస్ కమిటీ ఏష ంలో పోసీడ్ కావాలని మనవి చేస్తూ దీనిపైన స్పష్టమైన రూలింగ్ ఇవ్వాలని కోరుతూ చేస్తున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు (సిరిసిల్ల)—మన రాష్ట్ర శాసనసభ సార్వభౌమాధికారం కలిగినదైనప్పటికీ, రాజ్యాంగపరమైనటువంటి సభ యొక్క విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం పట్ల హైకోర్టు వారు తమ తీర్పు ద్వారా ప్రశ్నించారని చెప్పి నేను అర్థం చేసుకుంటున్నాను. 1952 నుంచి అప్పటి హైదరాబాదు శాసన సభ గాని, ఆ తరువాత ఏర్పడిన శాసనసభ గాని ఎంప్లిఫైడ్ సభ గాని — హైకోర్టు, శాసనసభ మధ్యన ఇంతటి వివాదాన్ని చిట్టగా నాకు గుర్తులేదు. అనేక సందర్భాలలో మీరు, మీరు రాజ్యాంగాన్ని బాగా పఠించిన వారు ఎడ్వకేట్. మేము కూడా రాజ్యాంగాన్ని పుస్తకంలో పెట్టుకొని సభా నిర్వహణలో రూల్స్ కూడా రాజ్యాంగ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని డ్రాఫ్ట్ చేశాము. వాటి ప్రకారం చూస్తే మన [illegible] ఉండియన్ — పేరే పెట్టుకొని విధులు నిర్వహించడం జరిగింది. ఎవరి విధులను, ఎవరి అధికారాలను వారు గౌరవించుకొని ఇటువంటి అతిక్రమించకుండా పరస్పర గౌరవం ఉంటేనే రాష్ట్రం నడవాలి. లేకపోతే ఈ దేశములో వున్నటువంటి ప్రజాస్వామ్యాన్ని నిర్వర్తించడం కష్టమని నేను ఎక్కువగా చెప్పుకోవలసిన అవసరం లేదు. నిన్న సుమారు సభా సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నాము. హైకోర్టులో [illegible] అంశాలలో రెండు అంశాలలో ఏమయితే మనం నిర్ణయాలు చేశామో, సభా సమయాన్ని హేయమని అనుకున్నామో, ఆ భూములలో వారు దేవీలు కొనుగోలు వ్యవహారం అవి హైకోర్టులో అప్పీలు నిచాగంలో ఉండవచ్చు. లేకపోతే అర్బన్ సీలింగ్‌కు సంబంధించినటువంటి విషయం కూడా వారి పరిశీలనలో ఉండవచ్చు. మనము శాసనసభ్వారా దేనిని కూడా ప్రశ్నించలేదు. దేనిని కూడా అవును, కాదు అని తీర్మానం చేయలేదు, శాసనసభలో ప్రశ్న రావడం, దానిని చర్చించడం చర్చలను కూడా మన రీతికి అనుకూలంగా చర్చించడం, వాస్తవాలను వివరంగా తెలుసుకోడానికి, వాస్తవాలను సేకరించడానికి ముఖ్యమైన కమిటీ అనేది ఏర్పాటుచేయబడుతుంది. హౌస్ కమిటీ లేక జుడిషియల్ కమిటీ గాని. మీ అధ్యక్షతలో, లేక మీ అధ్వర్యములో మీరు అనుభవజ్ఞులను కొంతమంది సభ్యులను నియమించడం, వారు ఆ ప్రాంతానికి వెళ్ళి, దానికి సంబంధించిన వాస్తవాలను, అవాస్తవాలను తెలుసుకొని అవసరం అయితే సాక్ష్యాలను సేకరించుకొని దానిపైన సమగ్రమైన నివేదిక తయారుచేసి మళ్ళా ఈ శాసనసభలో పెట్టి శాసనసభలో చర్చించి దానిపైన ఇచ్చిన నిర్ణయమే గాని, చేయబడిన చట్టమే గాని, చేయబడిన నిబంధనలే గాని రాజ్యాంగ వ్యతిరేకముగా ఉంటే లేక ఇదివరకు గుర్తించబడిన

సాంప్రదాయాలకు విన్నముగా ఉంచే వాటిని హైకోర్టువారు కాని జుడిషియల్ కాని ప్రశ్నిస్తే మనము దానిని బట్టి అర్థం చేసుకోవచ్చు. అసలు అంత దూరం ప్రశ్నించే సమస్య రాలేదు. హైకోర్టు వారు ఇంతవరకుకూడా ఎన్నడూ కూడా శాసనసభ కార్యక్రమాల గురించి ఎప్పుడూ కూడా వేలెత్తి చూపలేదు. అందులో
8-40 a. m. ప్రవేలు పెట్టలేదు. అనేక సందర్భాలలో మీరు స్వయంగా వార్నింగ్ ఇస్తున్నారు. అనేక సందర్భాలలో సలహాలు చెప్పే వారు చెబుతున్నారు. శాసనసభ కోర్టుకి సంబంధించినవి, సబ్ జ్యుడిస్ అయితే, ఏ మేరకు చర్చించాలో, ఆ మేరకే చర్చిస్తున్నది తప్ప నిర్ణయం చేయడం లేదు. నిర్ధారణకు రావడం లేదు. పొలిమేరలో ఉండే చెపుతున్నాము కాని మించి నడవడం లేదు. నిన్న వేసిన సభా సంఘంకానీ, ఇటీవల వేసిన సభా సంఘాలను వేటిని కానీ స్టే చేస్తూ, వీటి కార్యక్రమాన్ని నిలుపుచేస్తూ హైకోర్టు స్టే ఇవ్వడం రాజ్యాంగరీత్యా అపూర్వమయినది. కేవలం రాజ్యాంగంలో మనకు ఇచ్చిన హక్కులను, విధులను ధిక్కరించే విధంగా ఉంది. ఇటువంటి పరిస్థితి రావడం చాలా దురదృష్టకరం. మన ప్రజాస్వామ్య సమైక్యతకు, ఒకరినొకరు అర్థం చేసుకొని, అర్థవంతంగా, ప్రయోజనకరంగా పని చేయడానికి ప్రతిబంధకంగా ఉంది కనుక రాజ్యాంగం మనకి ఇచ్చిన పరిధులకు లోబడి, అనుగుణంగా వ్యవహరిస్తున్నప్పుడు ఇది మంచిది కాదు. హైకోర్టు వారు డివిజన్ బెంచికో, ఫుల్ బెంచికో వెళ్ళి ప్రయత్నం చేసుకొంచే అభ్యంతరం లేదు. కానీ శాసనసభవరకు ఏ సభాసంఘాన్ని నియమించినా, ఏ పనులుచేపట్టాలని ఇచ్చామో, ఇవ్వబోతున్నామో నిరాటంకంగా కొనసాగించాలి. హైకోర్టువారు ఏమి ఇచ్చినా, మన ఆత్మ గౌరవాన్ని, విశ్వాసాన్ని, రాజ్యాంగాన్ని మీరు కాపాడినట్లు అవుతుంది కనుక కొనసాగించాలి.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్):—అధ్యక్షా, రాజ్యాంగం ప్రసాదించిన పరిధిలోనే న్యాయ విభాగం పరిధి న్యాయ విభాగానికి, శాసన విభాగం పరిధి శాసన విభాగానికి, కార్య నిర్వాహక వర్గ పరిధి దానికి ఉన్నాయి. అప్పుడు దురదృష్టకరమైన విషయం ఏమంచే, అత్యంత విచారకరమైన విషయం ఏమంచే రాజ్యాంగం పరిధిలోనే, రాజ్యాంగం ఇచ్చిన పరిధిని ధిక్కరించి వ్యాయవిభాగం, శాసన విభాగ కార్యకలాపాలలో జోక్యం చేసుకుని రావడంగా, అధిగమించినట్లుగా ఈ చర్య కనిపిస్తున్నది. విచిత్రం ఏమంచే, హైకోర్టు కానీ ఏ కోర్టుకాని సుప్రీంకోర్టు అయినా సరే రాజ్యాంగం పరికారం చేసేదేమిటి ? శాసనసభ చట్టం ఉంచే దానిలో ఏమయినా తప్పులు చేశారా అని పరిశీలించిడానికి మాత్రం అధికారం ఉంది. చట్టాన్ని తెచ్చిన తరువాత చట్టంలో గల ఉద్దేశం సక్రమంగా అమలుచేయబడుతున్నదా, ఇంకోవిధంగా వాడుకుంటున్నారా అనేది ఇంటర్ వెన్ట్ చేసే అధికారం ఉంది. చట్టం చేయడాన్ని కాని, చేసే దానిని వద్దనడానికి కాని అధికారం లేదని అందరికి తెలిసిన విషయమే. విచిత్రం ఏమంచే, శాసనసభలో ప్రొసీడింగ్స్ ఏవైతే జరిగాయో, వాటిపై సభాకమిటి వేయడానికి ప్రభుత్వం అంగీకరించింది తమరు వేయాలి. అసలు ఇంకా వేయలేదు. వేయని

Point of Order :
re : Court Interference with the Assembly Proceedings–Venkateswara Commercial Corporation.

కమిటీని, ఇన్వని రిఫరెన్స్‌కి స్టే చేయడం [illegible] సమంజసమో అర్థం కావడం లేదు. వేసినట్లుగా భావించి, ఇది [illegible] జరిగినట్లే భావించి స్టే ఇవ్వడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది [illegible] ఇంత పక్షపాతానికి పూనుకోవడం అంటే, మొత్తం రాజ్యాంగాన్ని ఎవరు అమలు చేయాలి అనేది ప్రశ్న. తమరు రూలింగ్ ఇవ్వడమే [illegible], కాన్‌స్టిట్యూషనల్ హెడ్‌గా రాష్ట్రపతి దృష్టికి దీనిని తెవలసిన అవసరం ఉంది. రాజ్యాంగం ఇచ్చిన పరిధిని దాటి హైకోర్టు శాసన శాఖ విభాగంలోకి చొచ్చుకొని వచ్చింది కనుక శాసన సభ గౌరవానికి భంగకరంగా తీసుకోవాలి. మన అధికార పరిధిలోకి ఆక్రమణచేసినట్లుగా తీసుకోవాలి. ఇందుకు శాసన సభ తీర్మానం చేసి, ఈ కాన్‌స్టిట్యూషనల్ హెడ్‌గా జోక్యం చేసుకొని, వెంటనే నివారించాలని రాష్ట్రపతికి మన సభ నుంచి తెలియచేయాలి. హైకోర్టు నిర్ణయ [illegible] బైండ్–ఓవర్ మన మీద ఎలాంటిదీ లేదు. హైకోర్టు తీర్పుని అమలు చేయాలని ఎక్కడా లేదు. మన ప్రొసీడింగ్స్ వల్ల రాజ్యాంగ విరుద్ధంగా పోయింది కనుక రాష్ట్రపతికి తెలియజేసి, శాసన సభ తనకి గల సార్వభౌమాధికారాన్ని అమలు చేయాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy (Gadwal):—Mr Speaker, Sir, at the outset, I would like to make one thing clear that nobody can question the supremacy of the Legislature. The Legislature is definitely supreme in taking actions provided there are certain limitations. Equally, the Judiciary also has got its own limitations and its own supremacy provided it functions within its own sphere of limitations. In the same manner, the Executive. The point that has been raised now is definitely very interesting point and moot point also.

Mr. Speaker :—it is a serious matter. why do you say that it is an interesting point?

Sri D.K. Samarasimha Reddy :—I will say that also Sir. Under similar circumstances, that situation arose in Allahabad High Court in the year 1964. As my friend, Mr. Raghava Reddy has put it, the President of India exercised his powers under Art. 143 of the Constitution of India and has referred the matter to the Constitutional Bench of the Supreme Court. which heard the matter in length and in detail wherein all the Advocate Generals of entire country and the Attorny General, all were represented and an epoch making Judgement has been given by the Supreme Court, which has been reported in AIR 1965 S.C. 745. If we peruse the Judgement of the Supreme Court, it will make the things very clear, under what circumstances and under what provisions.... I do not want of waste the time of

this House by reading the entire text of the Judgement or the conditions laid down there. I am sure, Mr Speaker, Sir, you are aware of the Judgement. Now, in this praticular case, the priviltges of the Legislature, the powers of the Legislature vis-a-vis the individuals' privileges are also concerned. A citizen has also got certain rights which are guaranteed under the Constitution of India.

(Interruptions)

I am not going into the facts, though I have given a privilege motion against the Revenue Minister.

Mr. Speaker:—I have already sent it to the Revenue Minister for giving his comments.

Sri D.K. Samarasimha Reddy:—In view of the Judgement given by the Supreme Court, keeping in view that we must proceed in this matter, let us not swayed away by emotions. You know about that matter, Sir, where, even the Judges of the High Courts were sought to be taken under Contempt proceedings before the Legislatures inspite of that when the President of India referred the matter to the Supreme Court. Such a matter has already come up before this House.–In the case of "Eenadu", such a matter has come up before the Legislative Council.

(Interruptions)

I had an occasion to speak on the floor of the House giving out in detail as to what are the rights, powers of the Legislature and the powers of the Judiciary. So, I cannot repeat all those things and I would only request you to read the Judgement. I would request you once again to go through the Judgement of the Supreme Court which consists of the Judgement of 7 Judges of the Supreme Courts Constitutional Bench and when decide the matter, Tomorrow, let not an impression be created in anybody's mind that we have acted in haste. The constitution of the House Committee itself is a subject of disussion outside and it is an off-shoot of the supression of facts and mis-leading of the House. ...

(Interruptions)

Mr. Speaker:—What you have quoted about the Allahabad High Court is about the infringement of Articles 19 and 21 and the jurisdiction of the coutrs in awarding punishments, etc. But, here is a peculiar case arisen, for the first time in India. I think, where the proceedings of the Legislature are tried to be stalled by the High Court.

(Interruptions)

Sri D K Samarasimha Reddy:—Mr Speaker, Sir, I am not challenging the supremacy of the Legislature I am equally trying to protect the supremacy of the Legislature But that does not mean we have to bow our supremacy We have to function within our limitations with all responsibilities. That is all I want to submit.

(Interruptions)

Sir I do not want any interruption, Sir.

Mr. Speaker:—No interruption, please

Sri D, K. Samarasimha Reddy:—I would only request you, Sir, let us not be swayed away by emotions. I would only request let the wiser counsel prevail. Let us examine the principles laid down by the Constitutional Bench of the Supreme Court.

Mr. Speaker:—The Constitution itself say that the Courts have no jurisdiction to interfere with the proceedings of the Legislature.

Sri D. K. Samarasimha Reddy:—Here infringement of power of the High Court under Art. 226 also have to be borne in mind.

Mr. Speaker:—That is why, what I say is that the Legislative Assembly and the proceedings of the Assembly is not amenable, to the writ jurisdiction.

Sri D K. Samarasimha Reddy:—Under writ jurisdiction, a writ of mandamus, a writ of certiorari, a writ of quo warranto and a writ of prohibition will come. Under what circumstances, the provisions of Art 226 can be interpreted by the court and under what proceedings and under what circumstances a writ of mandamus or a writ of certiorari can be issued and under what circumstances a writ of prohibition can be issued and against whom, all these points have also be borne in mind. I am confident that the Hon. Speaker will definitely look into all these dictums led by the Supreme Court, We have got certain procedures laid down. We have to follow certain procedures and no doubt we have a system....

(Interruptions)

Mr. Speaker:—We are not going to show that much hesitation. We are having highest regard for the judiciary. We [illegible] anything affecting the judicial systems in the country [illegible] House is involved. Even at the stage of admission, [illegible] I think, business is there. The writ petition [illegible]

Sri D. K. Samarasimha Reddy:—No, Sir. The Writ is admitted. Before the issue is decided, with due respect to the Chair, I would like to request you to see that the word 'haste' do not go on record, Sir.

Mr. Speaker:—When the Assembly is made as a Party, what else is there now. What else is required? They made the Speaker, Secretary, Legislature also as the party of the proceedings, whereas we do not want to interfere with the affairs of the High Court.

(Interruptions)

Sri D. K. Samarasimha Reddy:—May I say one thing Sir, that the real culprit who has been behind this and who has mis-led the House and which has led to the triggering of a dispute between the Legislature and Judiciary, must also be borne in mind.

(Interruptions)

Mr. Speaker:—Let the other party also express their views and then we can go into the matter.

8-50 a. m. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, గౌరవ శాసనసభ్యుడు సమర సింహారెడ్డిగారు రిట్ జూరిస్‌డిక్షన్ విషయం చెప్పారు. మీరు సమాధానం చెప్పారు. రిట్ జూరిస్‌డిక్షన్‌లో 226 లో వున్న అనేక రిట్స్ యిచ్చే అధికారం నుండి కూడా మనం రక్షించబడినాము. శాసనసభకు యివ్వబడిన ప్రత్యేకమైన ప్రివిలేజెస్‌లోనే ఈ యొక్క హైకోర్టుల యొక్క రిట్ జూరిస్‌డిక్షన్ నుండి మనం మన పరిమితులలో రక్షించబడినాము. మనం మన పరిమితులను తప్పినప్పుడు వేరే విషయం. గౌరవ సమరసింహారెడ్డి గారు చెప్పినట్లుగా ఒక అవాస్తవమైన సమాచారం లేక మిస్‌లీడింగ్ సమాచారం యివ్వడం వలన యివ్వబడిన [illegible] గానే మనం విన్న హౌస్ కమిటీ వేసినాము. ఆ సమాచారం వాస్తవమో, అవాస్తవమా, మిస్‌లీడింగ్‌గా అనేది చర్చనీయాంశం. మనం ఎలాగూ ఒకటి వేశాము. వీటో ఒక సమాచారం పైన ఆధారపడి మీరు, మేము, మొత్తం సభ అంగీకరించిన తదుపరి హౌస్ కమిటీని వేసుకున్నాము. కాబట్టి ఆ సమాచారం వాస్తవమా, అవాస్తవమా, మిస్ లీడింగా అనేది ప్రివిలేజ్ మోషన్ వుంది. మనకు సభలో చర్చించుకోవడానికి సాక్ష్యాలు వున్నాయి. ఏ సమాచారం పైన ఆధారపడినప్పటికీ, శాసనసభలో, సమైక్యంగా మనం ఒక నిర్ణయానికి వచ్చాము. దీనికి స్పీకర్ గారిని, సెక్రటరీ గారిని, హౌస్‌ను పార్టీగా చేసి ఈ యొక్క కార్యక్రమాలను స్టాల్ చేసే విధంగా యింజన్‌క్షన్ కానిస్తే కాని రావడం కేవలం దురదృష్టం అని మనవి చేస్తున్నాము. ఇదే పద్ధతి కొనసాగితే ఈ దేశంలో ఒకరి పరిధిని మరొకరు అతిక్రమించి, ప్రశ్నించే దుస్సంప్రదాయం,

హైకోర్టు వారే కానివ్వండి, సుప్రీం కోర్టు వారే కానివ్వండి, తిరిగి ఆలోచించుకొని, ఎవరి హద్దులో వారు వుండే పద్ధతిలో, రాజ్యాంగాన్ని గౌరవించుకునే పద్ధతిలో మెలగాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వర్సిరెడ్డి (మక్తల్):— అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన విషయం యిది. శాసన కర్తలపైన న్యాయస్థానం వారు అతిక్రమించి, యింటర్ ఫియర్ అయినప్పుడు, వారి యింటర్ ఫియరెన్స్‌ను తప్పించుకునే విషయం. దీన్ని ఎప్పుడూ, ఎవరు హర్షించరని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ శాసనసభ చర్చించిన తరువాత, ఒక హౌస్ కమిటీని వేయాలని నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం. అది న్యాయమా, కాదా అనేది చేరే విషయం. ఈ యొక్క సభ తమ హక్కులను పురస్కరించుకొని హౌస్ కమిటీని వేయడానికి నిర్ణయించింది అటువంటప్పుడు ఈ కమిటి విషయంలో స్పీకరు గారిని, సెక్రటరీ గారిని పార్టీ చేస్తూ హైకోర్టులో స్టే రావడం జరిగింది హైకోర్టు వారు ఈ కమిటీ పైన స్టే యివ్వడం చాలా దురదృష్టకరం. ఇది కేవలం మన పరిధిలోకి ప్రవేశించడమే కాకుండా, యింటర్ ఫియరెన్సుగా మనం గుర్తించాలని నేను మనవి చేస్తున్నాను. ఈ హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తూ హౌస్ కమిటీని వేసినట్లు సమరసింహారెడ్డిగారు చెప్పడం జరిగింది. ఈ యొక్క హౌస్‌ను మిస్‌లీడ్ చేసినట్లయితే ఆ విషయం చర్చించి ఎవరయితే హౌస్‌ను మిస్‌లీడ్ చేశారో వారి పైన చర్యను తీసుకోడానికి ఈ హౌస్‌కు హక్కు వున్నది. అంతే కాని హైకోర్టుకు ఆ హక్కు లేదనే విషయం సమరసింహారెడ్డి గారు గమనించాలని తమద్వారా మనవి చేస్తున్నాను. ఏది ఏమయినప్పటికీ ఈ సంప్రదాయం యిదే విధంగా కొనసాగినట్లయితే, రేపు ఈ అసెంబ్లీని కూడా నడుపుకోకూడదు, ఆపి వేయాలి అని స్టే వచ్చినా, రావచ్చు, అలాంటి అవకాశాలు కూడా లేకపోలేదు. అదే కనుక జరిగితే ఈ సమావేశాలను ఎలా నడుపుకోవాలి, ప్రజాప్రతినిధులము విషయాలను ఎలా చర్చించుకోవాలి, ఈ కార్యకలాపాలన్నీ సాగించుకోవడం చాలా కష్టం అవుతుంది. మన పరిధిలోకి ఎవరూ ఇంటర్ ఫియర్ కాకూడదని కాన్‌స్టిట్యూషన్‌లోనే తెలియజేయడం జరిగింది. దీన్ని అతిక్రమించి హైకోర్టు వారు స్టే యివ్వడం చాలా విచారకరమైన విషయం. ఖండించాల్సిన విషయం. దీన్ని పాటించకూడదని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

Minister for Revenue (Sri Nallapareddy Sreenivasul Reddy):— Sir, there is clear violation of Article 212 of the Constitution.

(Interruptions)

Mr. Speaker:—Let there not be any emotions.

Sri Nallapareddy Sreenivasul Reddy:— Sir, I would like to say, Sir. I would not be carried away by emotions. ఆర్టికల్ 212

వయొలేషన్ జరిగింది. ఆర్టికల్ 194 వయొలేషన్ జరిగింది. పార్లమెంటుకు చెందిన 105 ఆర్టికల్‌కు ఇదే ప్రమాదం వాటిల్లుతుంది. రిట్ జూరిస్‌డిక్షన్ ఆర్టికల్ 226 పరిధిలోకూడా శాసన సభ మీద జూరిస్‌డిక్షన్ లేదు. అది జ్యూడిషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ అని మూడు విభాగాలు. జ్యూడిషియరీ తీర్పులు ఎగ్జిక్యూటివ్ మీద అన్వయిస్తాయి కాని లెజిస్లేచర్ మీద అన్వయించవు. ఆర్టికల్ 212 స్పష్టంగా వుంది. 211 కూడా. . .

9-00 a.m.

మిస్టర్ స్పీకర్ :—అది చదవండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—212 చదువుతాను, 211 కూడా చదువుతాను. 211ను మనం ఎన్‌క్రోచ్ చేయదలచుకోలేదు. జ్యూడిషియరి అంటే మనకు గౌరవం వుంది. ఆ గౌరవం 212 లో కూడా వుండాలని మనం కోరుకోవాలి.

Art. 212. Courts not to Inquire into proceedings of the Legislature :—(1) The validity of any proceedings in the Legislature of a State shall not be called in question on the ground of any alleged irregularity of procedure.

(2) No Officer or member of the Legislature of a State in whom powers are vested by or under this Constitution for regulating procedure or the conduct of business, or for maintaining order, in the Legislature shall be subject to the jurisdiction of any court in respect of the exercise by him of those powers. అని స్పష్టంగా వుంది. ఆర్టికల్ 211 లో కూడా జ్యూడిషియరిలో మనం జోక్యం చేసుకోకూడదని స్పష్టంగా వున్న విషయం. మనం ఏనాడూ జ్యూడిషియరిలో జోక్యం చేసుకోలేదు. జ్యూడిషియరీని ఒక్క మాట అని నిందించలేదు. అది జాగ్రత్తగా, గార్డెడ్‌గా ఈ సభను మీ ఆధ్వర్యాన చాలా హుందాగా జరుపుకుంటున్నాము. ఈనాడు ఈ ఆర్టికల్స్‌ను జ్యూడిషియరి వయొలేట్ చేయడం జరిగితే మనం సభా ప్రొసీడింగ్స్ ఒక్క అంగుళం కూడా మూవ్ చేయలేము. రాజ్యాంగం ప్రకారం పరిఢవిల్లే ఎన్నుకోబడిన సభ ఇది. ఈ సభ, సృష్టించిన, ఈ సభ క్రియేట్ చేసిన లెజిస్లేషన్‌ను ఆధారం చేసుకొని జడ్జిమెంటు ఇచ్చేది జ్యూడిషియరి, దానిని అమలు జరిపేది ఎగ్జిక్యూటివ్, దేని పవర్స్, దేని ఫంక్షన్స్ దానికి విభజింప బడ్డాయి. ఒకరి పనిలో ఎన్‌క్రోచ్ కావడానికి వీలు లేదు ఒకరి ఫంక్షన్సు, ఒకరి పవర్స్, ఒకరి రైట్స్ మరొకరు దొంగిలించటానికి, అపహరించటానికి వీలులేదు. ఈ విధంగా వున్న పరిస్థితిలో, ఈ శాసనసభ చరిత్రలో, భారత దేశ శాసన సభ చరిత్రలో ఎన్నడూ పూహించని విధంగా It has never happened in the annuls of Legislature in India. ఇటువంటి పరిస్థితులలో, కాన్‌స్టిట్యూషన్‌లోని ఆర్టికల్‌ను జ్యూడిషియరి వయొలేట్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. నేను వ్యక్తిగతంగా ఆరోపణ చేయదలచుకోలేదు. జ్యూరిస్డిక్షన్ లేనిచోట (ఇంటరియమ్ ఆర్డర్స్ ఆర్ పార్ట్ ఫ్ జ్యూడిషియరీ) Interim orders

passed by the Judiciary pertaining to the Legislature, are not valid orders because the High Court has no jurisdiction over this House. So, the interim orders passed by High Court yesterday, are not valid. We will not take cognisance of those orders. We need not implement those orders. We have to just ignore those orders. అని మనవిచేస్తున్నాను.

ఇక, అసలు విషయానికి వస్తాను. ఈ నాడు శాసనసభ్యులు హౌస్ కమిటిని వేయవలసిందని కోరారు. నేను ప్రభుత్వ పరంగా అంగీకరించాను. ఈ ఎఫిడిఏట్‌లో వాళ్ళకి నేను ప్రతిపాదించినట్లుగా వుంది. నేను తీర్మానం వ్యతిరేకించలేదు. వారి కోర్కె మీద నేను అంగీకరించడం....

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—మంత్రిగారు చెబుతున్నది వేరే భాగం...

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—నేను చెప్పేది వినకపోతే ఎలా ? సెక్రటరి రెస్పాండెంట్, ముఖ్యమంత్రి రెస్పాండెంట్, నేను రెస్పాండెంటు.

(ఇంటరప్షన్)

ఆర్డర్ ఎలా జరిగిందో నన్ను చెప్పనివ్వండి. I don't like to go into the merits of the case. కొంప తగలబడిపోతూవుంటే, సభ్యుల హక్కులకు భంగం కలుగుతూవుంటే

(ఇంటరప్షన్స్)

దయచేసి ఇంటరప్ట్ చేయకుండి. ఇలా ఇంటరప్టు చేయడం న్యాయం కాదు. ఏ పాయింటు మీద ఈ ఆర్డర్ ఎరయిజ్ అయిందో నేను మాట్లాడకూడదా ?

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మనిద్దరం ఒకే కేసును వాదించే ఎడ్వకేట్సుగా వున్నాము. మనిద్దరి మధ్యా తేడా లేదు. రాజ్యాంగ బద్దంగా ఏ విధంగా మన కేస్ న్యాయమైనదో, హైకోర్టు తీర్మానం ఏ విధంగా రాజ్యాంగ విరుద్ధమైనదో మనం ఏకాభిప్రాయానికి వచ్చాము, ఈ రోజు మనంధరకూ కావలసింది రాజ్యాంగపరమైనది కనుక....

మిస్టర్ స్పీకర్ :— రాజేశ్వరరావుగారూ, I am not going to allow anything which is not pertaining to the House to know under what circumstances, the orders have emanated. బ్యాక్ గ్రౌండ్ మనకు తెలియాలి కదా. ఎట్లా ఆర్డర్ వచ్చింది. Suddenly it appeared in the newspapers. ఆ డిటైల్స్ మనము తెలుసుకోవాలి కదా.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి: —ఐ గాట్ ఎ కాపి ఆఫ్ ది ఏఫిడవిట్. ఇక్కడ జరిగింది ఏమిటంటే సభ్యులు కోరారు. నేను అంగీకరించాను, తమరు ఎప్పాయింట్ చేయాలి ఇన్‌కన్సలేషన్ విత్ ది లీడర్ ఆఫ్ ది హౌస్, మీరు హౌస్ కమిటి ఎప్పాయింట్ చేయాలి, ఇంతవరకూ చేయలేదు. కానీ ముఖ్య

మంత్రిపై, నాపై కొన్ని మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేశారు. నీరుకొండకు సంబంధించిన ఇన్సిడెంట్‌ను దీనిలో చొప్పించి, దానిని దృష్టిలో పెట్టుకొని నేను, ముఖ్య మంత్రి గారు దీనికి ఆంగీకరిస్తూ తీర్మానాన్ని మూవ్ చేశామన్నారు. నీరుకొండ సంఘటన ప్పుడు ఆనాడు ముఖ్యమంత్రిగారు శాసన సభలో లేరు. కాని ముఖ్య మంత్రిగారిపై మోటివ్స్ ఎట్రిబూట్ చేశారు. ల్యాండ్ సీలింగ్ యాక్టు ఎగ్జిమ్షన్ మీద ఎంక్వయిరీకి ఒప్పుకోలేదన్నారు. చల్లా కొండయ్య కమీషన్‌ను ముఖ్యమంత్రిగారు ఒప్పుకొని నియమించి వున్న దానిని ఎఫిడివిట్‌లో తీసుకువచ్చాడు. దానిలో వున్న రిట్ ఆఫ్ మొండమస్ ఒక మంత్రిగారు వేశారు. రెండవ పిటిషన్ గోపాలరావుగారు వేశారు. దీనికి గోపాలరావు గారికి ఏమి సంబంధమో ఈ పిటిషన్‌లో లేదు. దానిలో అర్బన్ ల్యాండు సీలింగ్ యాక్టు సెక్షను 27 క్రింద ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినట్లు వ్రాశారు. ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదు. ఎడిషినల్ స్పెషల్ ఆఫీసర్ పర్మిషన్ ఇచ్చారు. సెక్షను 84 క్రింద ప్రభుత్వానికి కాన్సిల్ చేయటానికి అవకాశం వున్నా మేము కాన్సిల్ చేయలేదు. దానివల్ల మాకు ఎవరిపై కోపం లేదని అర్థం అవుతుంది. స్పెషల్ ఆఫీసర్ అండ్ కాంపిటెంట్ అథారిటి నిర్ణయించవలసిందని సమాధానంలో చెప్పాను. ఇకపోతే మూడవ రెస్పాండెంట్ తమరు. తమరు రెస్పాండెంటు నెంబరు 1.

9-10 a.m.

మిస్టరు స్పీకరు:—నెంబరు 1 కాదు. నెంబరు 8.

(శ్రీ) నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—రెస్పాండెంట్సు అంటాను. స్పీకరుగారు రెస్పాండెంటు, సెక్రటరీ, లెజిస్లేచరు రెస్పాండెంటు, సి.యం. రెస్పాండెంటు, నేను రెస్పాండెంటు. డైరెక్టరు ఆఫ్ ఎ.సి.బి. రెస్పాండెంటు. ఈ సభకు డైరక్టరు, ఎ.సి.బి కి సంబంధం లేదు. అది వేరే సంగతి. Let the law take its own course. ఈ సభకు సంబంధించిన వ్యవహారం కాదు. బౌట్ సైడ్ ది లెజిస్లేచరు. ఈ సభ డైరక్టరు రెస్పూక్యాకు రావడానికి లేదు.. ఈ సభ మిగిలిన నలుగురి రెస్పూక్యాకు రావాలని చెబుతున్నాను. అన్ ది ఫ్లోర్ ఆఫ్ ది అసెంబ్లీ ఏమి జరిగినా, వీరందరు-సభ ఏకోన్ముఖంగా రెస్పూక్యాకు రావాలి. రిట్ ఆఫ్ మ్యాండమస్‌ను వేశారు. ఈ రిట్ ఏమైంది అంచే ఆఫీసులో నెంబరు పడ లేదు. అందులో అంఛ్ మోషను. అది ఒక కామన్ మ్యాన్ యిస్తే—అంఛ్ మోషను చిన్న విషయము కాదు. అందులో అసెంబ్లీ ప్రొసీడింగ్సును స్టాల్ చేయడాని—అంఛ్ మోషను అడ్మిట్ చేసి-నెంబరు వేయకపోతే అది వట్టుకు రమ్మని ఆప్పటికప్పుడు యింటిరీయం ఆర్డరు పాసు చేశారు.

(ఇంటరప్షన్స్)

ఆర్ యు డిఫెండింగ్ జ్యూడిషీయరీ ?

Sri Ch. Vidyasagar Rao:—Let us not attribute motives to the Judges. By virtue of that, we the Legislators have became the respondents.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—న్యూస్ పేపరును ఆధారము చేసుకొని అఫిడవిట్ ఫైలు చేశారు.

Sri D.K. Samarasimha Reddy:—Let the remarks be expunged. Let us not swayed away by emotions.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఎక్స్‌పంజ్ చేయవలసిన పని లేదు.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):—గౌరవ రెవిన్యూ మంత్రిగారు మాట్లాడేటప్పుడు యీ సభ మా వలుగురి రెస్యూకు రావాలని కోరారు. అసలు ఈ సభకే రక్షణ కావాలి. మన సభయొక్క స్పీకరుగారిని రెస్పాండెంటు అంటే యావత్తు సభ రెస్పాండెంటు. అందువల్ల మనలను మనము రక్షించుకోవాలనే భావం వ్యక్తపర్చాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—ఎంఫైర్ హౌస్ ఈజ్ ఎఫెక్టెడ్. ముందే చెప్పాను. రెస్పాడెంట్సు అంటే అందరు—ఎంఫైర్ హౌజ్ ఈజ్ ఎఫెక్టెడ్ తరువాత, యీ రిట్ ఆఫ్ మ్యాండమస్‌కు ఎఫిడవిట్ వేసినప్పుడు డాక్యుమెంట్సు ఏమి ఎంక్లోజ్ చేయలేదు, Basing on the news reported in the newspapers వారు వ్రాసినట్లుగా ఫస్టు పేరా ఆఫ్ ది ఎఫిడవిట్‌లో స్పష్టంగా కనబరిచారు. రిపోర్టును న్యూస్ పేపరులో వచ్చినదానిని ఆధారము చేసుకొని అప్పటికప్పుడు ఆర్టికల్ 226 క్రింద రిట్ ఆఫ్ మ్యాండమస్‌ను మూవ్ చేసి అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేసి, అసెంబ్లీకి అంతరాయం కల్గిస్తూ మన విధి నిర్వహణలో భంగం కలిగించేటటువంటి ఏర్పాటు జరిగింది. ఇన్ని ఆర్టికల్స్‌ను వయొలెట్ చేస్తూ హైదరాబాదులో వున్న జ్యుడీషియరీ The judiciary has encroached upon the privileges, rights, power, functions, duties, responsibilities etc. of this House. The High Court of Andhra Pradesh has grabbed the powers, functions, duties, responsibilities, immunities etc. of the Legislature.

మిస్టర్ స్పీకర్:—ఆంధ్రప్రదేశ్ అనండి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యిమ్యూనిటీస్ ఆల్సో. మనకు యిమ్యూనిటీ వుంది. ఏమి మాట్లాడినా బయట ఎవరు అనడానికి లేదు. జ్యుడిషియరీ క్వశ్చన్ చేయడానికి లేదు. అటువంటివి అన్నీ కూడ అపహరించబడినవి. మనకు వున్నటువంటి హక్కులు అన్నీ వెళ్ళిపోయినవి. మనకున్న కార్యశక్తులు అన్నీ అపహరించబడినవి. మన కార్యక్రమాలు అన్నీ స్టాల్ చేయబడినవి ఈ పరిస్థితులలో What is the fate of parliamentary democracy in India? ఈ పరిస్థితులలో జ్యుడిషియరీ యింటర్‌ఫియర్ అయి

ఆదేశిస్తే ఒక యించు మూవ్ చేయకుండా చేస్తే, స్పీకరు గారిని కోర్టుకు రమ్మని ఆదేశిస్తే, స్పీకరుగారిని కోర్టులో నిలబడుమని ఆదేశిస్తే, మన పరిస్థితి ఏమిటి అని అడుగుతున్నాను. ఇంటీరియం ఆర్డర్సు సారాంశం చదివి విన్పిస్తాను. మిమ్ములను ఆదేశించింది చదివి విన్పిస్తాను. తలచుకుంటేనే ఎంతో బాధ, కన్నీరు పెట్టాలని పిస్తుంది ఈ ఆదేశము చూస్తే-ఈ సభకు అధిపతి అయిన మీకు యిచ్చినటువంటి ఆదేశము. The questions raised in the Writ Petition involved important provisions of the Constitutions besides being of far-reaching consequences. జడ్జిగారి ఒపినియన్ చెబుతున్నాను. I am of the opinion that the question should be decided by a Division Bench of the Hon'ble High Court. Hearing of the Writ Petition will be expedited and the Write Petition is directed to be posted on 7-9-1987. The Respondents shall file their counter. న్యాయమేనా గమనించండి. అత్యున్నత స్థానముమీద మీరు కూర్చున్నారు. ఒక న్యాయస్థానము మిమ్ములను ఆదేశించింది. ఈ సభకు వున్నటువంటి హక్కులను అపహరించి ఉన్నత స్థానము మీద వున్న మిమ్ములను ఆదేశించడం న్యాయమా అని అడుగుతున్నాను. You are one of the Respondents. You are directed by the Court to file your counter within two weeks. TheRespondents should file their counter within two weeks Untill the disposal of the Writ Petition, there shall be an Interim Stay on Enquiry by the House Committee appointed on the Floor of the Assembly. యింతవరకు ఫ్లోర్ ఆఫ్ ది అసెంబ్లీలో హౌస్ కమిటీని పాయింటు చేయలేదు. It is not in existence. ఈనాడు హౌస్ కమిటీ ఎగ్జిస్టింగ్‌లో లేదు. ఎగ్జిస్టింగ్‌లో లేనటువంటి దాని మీద ఇంటీరియం ఆర్డర్ ఎంతవరకు చెల్లుంది ? చెల్లదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మీరు కామెంటు చేయకుండా చదివితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— రాఘవరెడ్డిగారు, ఎవీ థింగ్ నాట్ సెక్సనరీ, నేను అపుతాను. కామెంటరీ అంటే ఒక సీరియస్ సమస్య వచ్చినప్పుడు దానిని తుణ్ణంగా పరిశీలించాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— హౌస్ కమిటీని కానిస్టిట్యూట్ చేయడమనేది It is the privilege of the House. It is the right of the House. మనకున్నటువంటి హక్కులకనుగుణంగా సభా సంఘాన్ని నియమిస్తాము. అసలు సభా సంఘం ప్రొసీడింగ్సులో కూడ యింటర్‌ఫియర్ అయ్యేదానికి అవకాశం లేకుండా ఆర్టికల్స్ 194, 212 చెబుతున్నాయి. శాసనసభ, శాసనసభచేత నియమించబడినటువంటి ఏ సభా సంఘం యొక్క ప్రొసీడింగ్స్‌లో, వారి వ్యవహారములో జ్యుడిషియరీ యింటర్‌ఫియర్ కావడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాము. తుళకున్న ఆమ్యూనిటీస్ అన్ని కూడ శాసన సభా

సంఘాలకుకూడ వున్నవని మనవి చేస్తున్నాను. ఈనాడు వున్నటువంటి పరిస్థితి- It is a day light brutal murder of Parliamentary democracy in India, అని మనవి చేస్తున్నాను. తరువాత It is an infringment on the duties. responsibilities, rights and privilages of this House. It is an affront on the House,

శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డి (మలక్‌పేట) :— అధ్యక్షా, ఇస్యూ డైవర్ట్ గాకుండా చూడండి.

(యింటరప్షన్స్)

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ఆర్టికల్ 211 ప్రకారం జడ్జెస్ యొక్క కాండక్టును చర్చించడానికి లేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— నేను జడ్జీని గురించి చెప్పలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— డే లైట్ బ్రూటల్ మర్డర్ అనే పదాలను ఎక్స్‌పంజ్ చేయండి.

Sri Nallapureddy Srinivasul Reddy:—I did not say that somebody has killed the democracy. It is a contempt of the House. It is the privilege of this House.

Sri Ch. Rajeswara Rao:- What has been murdered ?

Sri Nallapureddy Srinivasul Reddy :—With folded hands, I am 9-20 a. appealing the Members; allow me to say a few words. President is the costodian of the Constitution. వారు ఇంటర్‌వీన్ కావాలి. ఈనాడు రాజ్యాంగాన్ని పరిరక్షించాలి, వయొలేషన్ ఆఫ్ కాన్‌స్టిట్యూషను జరుగుతున్నది. పార్లమెంటరీ డెమోక్రసీని కాపాడవలసిన బాధ్యత ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా మీద ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—ఇది సీరియస్ ఇస్యూ. ఇస్యూను డైవర్టు చేయడం న్యాయం కాదు. ఈ హౌసులో ఎవరూ ఒక్కరు కూడా దానిని కాంట్రడిక్టు చేయడం లేదు.

Mr. Speaker :—I am trying to help you.

Sri N. Indrasena Reddy :—Has any Member objected to it Sir?

Mr. Speaker :—What is the basis for passing this order ? Is there any documentary or any other evidence available ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— నేను మనవి చేశాను. ఏ డాక్యుమెంటు కూడా బ్రీడ్యూస్ చేయలేదు.

మిష్టర్ స్పీకర్ :—దీని ప్రివిలేజెస్ అపహరించబడ్డాయా, వయొలేట్ చేయబడ్డాయా అనే విషయంలో మీతో అందరూ వక్కీభవించారు కాని వేరే విరుద్ధం ఏమీ లేదు. There is nothing to show that the order passed by the High Court was based on any documentary evidence except the newespaper.

(శ్రీ) నల్లపురెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—ఏ డాక్యుమెంటు ఎఫిడవిట్‌కు ఎన్‌క్లోజ్ చేయలేదు. న్యూస్ పేపరును బేస్ చేసుకొని ఎఫిడవిట్ ఫైల్ చేయడం జరిగింది.

Sri D. K. Samarasimha Reddy ;—Sir, If it is a Writ of Certiorari, documents must be filed but it is a Writ of Mandamus, so no documentary evidence is necessary.

(శ్రీ) సి. నర్సిరెడ్డి :—అసలు ఈ విధమైనటువంటి కేసు విచారణ చేసే అధికారం హైకోర్టుకు ఉందా లేదా అనేది సమస్య. అది సరిగా ఉందా లేదా అనేది వేరే విషయం.

మిన్టరు స్పీకరు :—అక్కడ కూడా చాలా మిస్‌లీడ్ చేయబడింది. హౌసు కమిటీ వేయకున్నా వేసినట్లు చెప్పబడింది.

Sri D.K. Samarasimha Reddy :—Sir, this Government has got the Advocate General. What was the Advocate General doing in the High Court? He was informed of it.

Sri Nallapareddy Srinivasul Reddy:—The Advocate General was not informed.

(Interruptions)

Sri D. K. Samarasimha Reddy:—I am much more interested in protecting the dignity of this House. Kindly refer to my speech when I made during Sri Ramoji Rao's case when this Government flouted the Legislative Council's Order....

(Interruptions)

Chief Minister (Sri N. T. Rama Rao) :—This is not pertaining to the question at present and at this stage. I am sorry.

Mr. Speaker:—I am expunging those words. In the process, you have said : " I am much more interested.." "You may say : "I am equally interested.."

Sri D. K. Samarasimha Reddy:—An impression will be created that I am holding a brief on behalf of the High Court. I heard a voice as saying so. Now I must clarify that position. I am interested

in protecting the dignity of the Legislature. I do not dispute the supremacy of the Legislature. When a similar point was raised in the A. P. Legislative Council in the case of the Editor of a particular Newspaper, what was the step taken by him

Mr. Speaker:—That is not the issue here. That will not go on record. you are allowed to talk on the issue which is now before the House but you do not want others to go into the details.

(శ్రీ ఎమ్. వెంకాయ్ నరసంపేట) :— అప్పుడు అసలు విషయం ప్రక్కదారి పెట్టే విధంగా ఆ వైపున కాని, ఈ వైపున కాని లాయర్లు ఉండడం మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమస్యకు సంబంధించినంతవరకు అందరికీ తెలిసినటువంటి విషయమే. కాన్స్టిట్యూషనులో ఏమి ఉన్నప్పటికీ సుప్రీంకోర్టు జడ్జీలు ఇచ్చిన తీర్పుల ప్రకారం చెప్పారు. జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచరు - ఈ మూడిటిలో ఎవరు ఎంతవరకు ఉండాలో అది చెప్పారు. ఇటీవలి కాలంలో అనేక రాష్ట్రాలలో శాసనసభ స్పీకర్లు తీసుకున్న కొన్ని చర్యలు లేక కోర్టు తీసుకున్న కొన్ని చర్యలను కోర్టులలో ఛాలెంజ్ చేయడం, అట్లాగే కోర్టులు తీసుకున్న కొన్ని చర్యలను స్పీకర్లు ఛాలెంజ్ చేయడం—ఇటువంటివి జరిగినప్పుడు ఒక జనరల్ కాన్సెన్సస్ ఏమిటంటే ఒక ఎక్జిక్యూటివ్ డెసిషన్లో మరొకరు జోక్యం చేసుకోకూడదు. ఏ బాడీకి ఆ బాడీ స్వతంత్రంగా వ్యవహరించాలి, సమన్వయ పరచుకోవాలని ఉంది. మనకు ఉన్నటువంటి అధికారాల ప్రకారం మనం ఒక హౌసు కమిటీ వేసుకొని ప్రొసీడ్ అవుతున్నప్పుడు దీనిని ఆపడం అనేది హైకోర్టు తీసుకున్నటువంటి నిర్ణయం ఏవిధంగా చూసినా అది సవ్యమైనది కాదు. మనం మన హక్కుల ప్రకారం ప్రొసీడ్ కావడం మంచిది. అయితే ఈ సమస్యను చర్చించేప్పుడు ఉద్దేశాలు కాని ఇంకొకటి కాని అంటకట్టు కొని అసలు సమస్యను స్పాయిల్ చేసురుసే విధంగా పోకుండా ఉండడం మంచిదని మనవి చేస్తున్నాను.

Sri A Dharma Rao (Duggirala):—Sir, we are second to none in protecting the honour of this House, the supremacy of this August House much so of the Hon'ble Speaker. But under these unfortunate circumstances, we have to consider the facts and circumstances that led to such a situation. Had the real facts been brought to the notice of this House, there would have been no necessity to appoint a House Committee at all. It is only on account of misleading statement made by the Minister, you have appointed a House Committee.

మిస్టర్ స్పీకరు:—ఇప్పుడు డిబేయిబుల్సులోకి పోవద్దని అన్ని వర్గాల సభ్యులు చెప్పడం జరిగింది. డిబేయిబుల్సులోకి పోవడం న్యాయమైన పద్ధతి కాదు ఈరోజు మనకు తెలుపబడింది కనుక అది పాటించకుండా ఫ్యూచర్ ప్రొసీడింగ్సు హౌస్

ఏమి చేయాలి అనే అభిప్రాయాలు చెప్పారు. మీరు బ్యాక్ గ్రౌండు అంశే చాలా బ్యాక్ గ్రౌండు, ఉంది. ఆ బ్యాక్ గ్రౌండు ఈ బ్యాక్ గ్రౌండులోకి పోకుండా ఉండాలి. ప్రస్తుతం వచ్చే హైకోర్టు ఇచ్చిందో ఆ ఆర్డరును పాటించాలా వద్దా, అది ఈ సభకు వర్తిస్తుందా లేదా అనేది చూడాలి. Under Art. 212 and 105, certain protection is given to the Legislatures. Here I must see that they are protected. I have to see that the rights are protected. I am not going to allow anybody to talk on the circumstances that led for the appointment of the House Committee. We need not dispute about the facts. I will confine only on one point—whether any such incident has occured in the annuls of the Indian Judiciary where the High Court stalled the proceedings of the Legislature.

Sri A. Dharma Rao :—Give me two minutes time Sir.

9-30 a. m. Mr. Speaker :—I will hear you for two hours. Have you got any case ? In respect of an individual Member you need not discuss here.

The Court is trying to stall the Proceedings. You may speak on that.

Sri A. Dharma Rao :—There are three wings of Democracy :

1. Legislature 2. Executive and 3. Judiciary.

In all respects, Legislature is 'Supreme'. However, there are checks and balances inbuilt in the Constitution, and they have to be honoured in the Interest Democracy.

The three wings have to function in their own spheres and limits. If one wing tries to usurp the authority of the other, complications may arise and calamity may be fall

An impression has been created that the House Committee constituted by this Legislature would go into certain matters which are pending in a Court, and that the issues pending in the civil court, are sought to be adjudicated by the House Committee here.

Mr. Speaker :—All the Members are one and there is no difference of opinion on the issue of Legislature being supreme. What is the new point ?

Sri A. Dharma Rao :—In Tamil Nadu and U.P., though the matters were no indentical.....

Mr. Speaker :—The question here is whether High Court or Supreme Court has passed such an order, saying that proceedings be stalled. Shall we stall the proceedings ?

You are a Senior Advocate. You tell now, whether such orders can be passed by the Judiciary, stalling the Proceedings (of Legislative Assembly) ?

Sri A. Dharma Rao:— Whole High Court has acted in a 'hasty manner', we should not act in a further hasty manner.

(శ్రీ ఎమ్ ఓంకార్ :—అడగగానే స్టే ఇస్తే రోజూ ఏదో సమస్య మీద స్టేలు వస్తూనే ఉంటాయి.

(శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:— హేస్టీగా పోకూడదని అందరూ అంటున్నారు-నిజం. మీరు కూడా కొంత తొందరగా రూలింగ్ ఇవ్వడం బాగుంటుంది. 804 లు, కాలింగ్ ఎటెన్షన్‌లు ఉన్నాయి—ఇందులో ఇంట్రెస్టెడ్ ఉన్నవారు వెళ్లి హైకోర్టు మంచి స్టే తెచ్చుకునే అవకాశం ఉంది.

(శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— హౌస్ కమిటీ వేశామంటే శాసన సభ విలువైన సమయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఒక సబ్ కమిటీ వేసి ఒక విషయం విచారించాలన్నప్పుడు, ఈ హౌస్ స్వయంగా వెళ్ళి విచారించినట్లై దాని అర్థం. అందుకే ఆ హౌస్ కమిటీ అనడం. అసలు వాస్తవాలు కూడా తెలుసుకోడానికి ఈ సభకు హక్కు లేదా? వాస్తవాలు తెలుసుకోవడానికి హౌస్ కమిటీ వేయడానికి హైకోర్టు స్టే ఆర్డర్స్ ఇవ్వడమంటే రాజ్యాంగాన్ని త్రోసిపుచ్చడం కాక ఇంకేమి అవుతుంది? సమరసింహారెడ్డిగారు సుప్రీంకోర్టు తీర్పు తెచ్చారు ఈనాడు కేసు విషయంలో. దాన్ని తెచ్చి హౌస్ ప్రొసీడింగ్స్ అపమని చెప్పడం ఈ రెండూ కలిపి చెప్పడం మంచిది కాదు. ఇది హౌస్‌లో జోక్యం చేసుకోవడం-దీనిని హౌస్ పూర్తిగా తిరస్కరించడంతో పాటు రాజ్యాంగ రక్షణ కోసం ప్రొసిడెంటుకు వ్రాయడం కూడా అవసరం.

(శ్రీ డి కె. సమరసింహారెడ్డి —నేను ఒక్కటే మాట చెప్పాను-సుప్రీంకోర్టు తీర్పు రామోజీరావు కేసుతో దీనికి సంబంధం ఉంది అని చెప్పలేదు. రామోజీరావు కేసులో నా స్టాండు ఏమిటి అన్నది చెప్పమన్నాను.

(శ్రీ సి. నర్సిరెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్, అధ్యక్ష. ఈ వ్యవహారం పైన ఇంచుమించు అందరి అభిప్రాయం ఒకే మాదిరిగా ఉంది. హౌస్ సుప్రీమసీ గురించి అందరూ ఒప్పుకొంటున్నారు—కాదు అనడం లేదు. హైకోర్టు ఇంటర్ ఫియర్ అయిందని అందరూ ఒప్పుకొంటున్నారు. ఇంక సమయం వృథా చేయకుండా తమరు నిర్ణయం చెబితే బాగుంటుంది.

(శ్రీ నల్లపురెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి:—మనం వేసిన హౌస్ కమిటీ రికమండేటరీ కాదు. విచారణ చేసి సిఫార్సులు మన హౌస్‌కు అందచేస్తుంది. నిర్ణయం తీసుకోవలసింది హౌస్. ఈ హౌస్ పని చేయకుండా హైకోర్టు ఇచ్చిన ఇంటెరిమ్ ఆర్డర్ వల్ల ఈ హౌస్ నావ్ ఎంటిటీ అవుతుంది. అందువల్ల హౌస్

నాన్ ఎంటిటీ కాకుండా ఉండకలసిన బాధ్యత ఈ హౌస్ అంటే మీద ఉంది. Sir, your honour, the honour of the Leader of the House, my honour, and the honour of the entire House is affected. దీని కాపాడవలసిన బాధ్యత అందరిది. తక్కువడా అందరం కాపాడి ఇ టిరిమ్ ఆర్డరును లెక్క చేయకుండా—తాము ఇప్పుడే హౌస్ కమిటీ ప్రకటిస్తే బాగుంటుంది.

Sir K. Vidyadhara Rao (Chintalapudi):—Sir, I want to submit that....

Mr. Speaker:—Do you want to add anything. Now, there is a concensus on this issue.

Sri K. Vidyadhara Rao:—Concensus has come because Members have freely expressed. I may also....

Mr. Speaker:—No, I am not allowing you.

శ్రీ ఎన్. టి. రామారావు:—మా సభ్యులు అందరూ కాడా ఏమి ద్వారా వెలిబుచ్చిన అభిప్రాయాలలో ఏకాభిప్రాయం ఉంది, బేధాభిప్రాయం ఏమీ లేదు. ఈనాడు లెజిస్లేచర్ కు ఉన్న హక్కులను అవరోధించే నిర్ణయం జుడిషియరీ తీసుకుంది కాబట్టి ఈ శాసనసభ హక్కులను రాజ్యాంగపరంగా కాపాడడానికి గౌరవనీయులైన రాష్ట్రపతిగారికి విజ్ఞప్తి చేయాలని సభ్యులు సూచించారు. ఇది పూర్తిగా వారి బాధ్యతగా తీసుకోవాలని, ఈ శాసనసభ హక్కులను కాపాడాలని ఒక తీర్మానపరంగా వారికి విజ్ఞప్తి చేద్దాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: మనం చర్చిస్తున్న విషయం సంబంధంగా మనం మనకు ఉన్న సంపూర్ణమైన అధికారంతో రాజ్యాంగంలో మనకు ఇవ్వబడిన హక్కులు, ప్రివిలెజెస్, అధికారాలతో ఒక నిర్ణయానికి వచ్చి, హైకోర్టు ఉత్తర్వు అసమంజసమని పక్కకు పెట్టాలనే దాని విషయంలో ఎలాంటి సందేహం లేదు. వేరే ఆలోచన ఏదీ సందర్భంలేదు కాదు. దయచేసి ఆ ప్రస్తావన ఇప్పుడు తీసుకు రాకుండా ఉండటమే మనకు బాగా ఉంటుందని మనవిచేస్తున్నాము.

శ్రీ ఎన్. టి. రామారావు: అధ్యక్షా, దీని విషయంలో నేను మనవి చేస్తాను. తమరు చర్చించాలి. అందుచేతనే లేదు పూర్తిగా యీ జుడీషియరీ కాని, యీ ఎగ్జిక్యూటివ్ కాని, యీ లెజిస్లేచర్ కాని, యీ మూడు భాగాలుగా మన రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ఉంది. ఒకరు మరి ఒకరి పరిధిలో అడుగు పెట్టడం కాని నిర్దేశపరంగా వారు చేసేటటువంటి కార్యక్రమాన్ని పంగంకల్పించడం కాని అది యే మాత్రం పరిధైన పద్ధతి కాదు. ఇది రాజ్యాంగ పృష్టులు యెవరూ ఊహించరు. అటువంటిది యీనాడు మనకు సంభవించింది అనుకుంటున్నప్పుడు మన ఒకరు మరి ఒకరియొక్క హక్కులలో, పరిధిలలో వారు కాసించే అధికారాన్ని తీసుకుంటున్నారు, అని అనుకున్నప్పుడు

పూర్తిగా యీ రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత గౌరవనీయులు పెద్దలు రాష్ట్రపతి గారికి ఉంది. కాబట్టి మనకు యీనాడు ఉన్నటువంటి యీ పరిస్థితిని వారికి వ్యక్తం చేయడం మన ధర్మంగా భావించాలని పత్రిక ఒకరికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. యీనాడు యీ లెజిస్లేచర్ కు సంబంధించినంతవరకు ఎగ్జిక్యూటివ్ ని కూడా యిందులో కలపడం జరిగింది. ఈ విషయాన్ని పూర్తిగా మరొక విషయానికి ముడిపెట్టడం జరిగింది. ఇదివరకే గౌరవనీయ మంత్రివర్యులు వారి యొక్క ఉద్దేశ్యంతో వెలిబుచ్చడం జరిగింది. ఒకరినొకరిని అధిక్షేపించడం ఉంది కాని పూర్తిగా రాజ్యాంగాన్ని మనము రక్షించడం లేదని యీనాడు మన అందరికీ అభిప్రాయంగా తేలింది. కాబట్టి దాని విషయంలో పూర్తిగా ఎగ్జిక్యూటివ్ కి కాని జ్యుడీషియరీకి కాని లెజిస్లేచర్ కి కాం జరిగినటువంటి యీవాడు వాస్తవ పరిస్థితులను గుర్తించి పూర్తిగా లెజిస్లేచర్ కి రక్షణ కల్పించాలి, ఎగ్జిక్యూటివ్ కు రక్షణ కల్పించాలి, దాని పరంగా ఒక తీర్మానాన్ని మాత్రం యిస్తున్నాను. ఎవరినీ అధిక్షేపించడం లేదు. ఈ తీర్మానాన్ని ఆమోదించి గౌరవనీయులు రాష్ట్రపతిగారికి పంపించాలనేదే నేను మనవిచేస్తున్నాను. మరి యింకా యేమైనా అభిప్రాయం ఉంటే తమరి ద్వారా వెలిబుచ్చితే సభకు తెలియపరచవచ్చును.

(శ్రీ ఎం. ఓంకార్ :—ఏదో ఒక తీర్మానం ద్వారా భారతదేశ అధ్యక్షులు అందరికన్నా పెద్ద వారు అయినప్పటికి తీర్మానం ద్వారా చెప్పవలసిన సమస్య కాదు. స్పీకర్ గా మీరు కాన్ స్టిట్యూషన్ ప్రకారం మన హౌస్ హక్కును ఎక్సర్ సైజ్ చేయాలి. మనము ఎసర్ట్ చేసుకోవలసిన సమస్య. ఒకరిని ప్రొటెక్ట్ యస్డడ కాదు. ఒకరికి అపీలు చేసేది కాదు; రిప్రజంటేషన్ కాదు. కనుక మనము యెవరినీ ప్రొటెక్ట్ యడవలసిన అవసరం లేదు. మనకు వున్న హక్కులను మీరు స్పీకర్ గా, హెడ్ ఆఫ్ ది హౌస్ గా మీరు పవర్స్ను ఎక్సర్ సైజ్ చేసుకోవలసిందే తప్ప యే రకమైన తీర్మానం అవసరం లేదు.

Mr. Speaker:— We have certain powers and privileges. We are not helpless. We are competent; and for that matter we are sufficiently competent to protect our rights and privileges. When there is pressure from any side, or effort to intervence, in our affairs, we are competent enough to deal with such eventualities effectively.

When we find that our 'effectiveness' is being tried to be subdued or eroded, then we are capable to rise to the occasion and deal with such things. We may think of approching higher ups when we feel necessary.

(శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :—మీరు ఎగ్జిక్యూటివ్ ను దీనిలో యిన్ క్లూడ్ చేస్తే యేమి అవుతుంది అంటే,...

Mr. Speaker :— Do not worry about that. Do not worry about something wich is not real. Do not try to put something into my mind wich is not there I have respect for every Member ; and each one will be heard.

(శ్రీ) కె. బాపిరాజు (కైకలూరు) :— నేను లీగల్ ఎక్స్‌పర్టును కాదు. అయితే నేను అపేదనతో తమరిని అడుగుతున్నాను. అవకాశం యిస్తారని అశిస్తున్నాను. నేను ఒక సిటిజన్‌గా, ఒక లెజిస్లేచర్‌గా కొంత బాధ నాకు కలిగి తమ పర్మిషన్‌తో మాట్లాడాలనే ఒక కోరిక ఉంది. ఇప్పుడు యీ భారత దేశంలో యీ ఫైర్ సిస్టమ్ యీ బ్యూడిషియరీ, పార్లమెంటరీ,అండ్ బ్యూరోక్రసీ, దురదృష్టంగా 40 సంవత్సరములు దాటిన తర్వాత కూడా యెవరు సుప్రీం అనేటటువంటి పరిస్థితిలో యీ నాడు మనము డిస్కషన్ చేసుకోవడం జరుగుతోంది. కాబట్టి 4 సంవత్సరముల క్రిందట నేను పార్లమెంటు స్పీకర్ బలరాం జాకర్ గారిని ఒక మీటింగులో కలవడం జరిగింది. ఈ ముగ్గురిలో యెవరు గొప్పో తెలుసుకోవడం కోసం యింకా సరియైన నిర్ణయం రాక ప్రజలు దీనిని గురించి పీనలైజ్ అవుతున్నారు. మన ముగ్గురం దెబ్బలాడుకుంటే యెవరము కూడా పీనలైజ్ కావడం లేదు. కాబట్టి యిప్పటివరకు దీనికి సొల్యూషన్ రాలేదు. దయచేసి మీరు ఒక హైపవర్ కమిటీని ఒకటి పెట్టుకొని చీఫ్ జస్టిస్‌ను పిలుస్తారో స్పీకర్‌ను పిలుస్తారో వారిని పిలిచి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ను పిలిచి ఒక సమగ్రమైనటువంటి మీటింగు పెట్టుకుంటే ఒక దారి దొరుకుతుందని బలరాం జాకర్ గారిని 4 సంవత్సరముల క్రిందట చెప్పడం జరిగింది. కాబట్టి యీ నాడు యీ రకమైన ఉత్తర్వులు వచ్చిన తర్వాత, మరల ఒకసారి,–మన సమరసింహారెడ్డిగారు మాట్లాడినారు. ముఖ్యమంత్రిగారు ఒక విషయంలో పొసిటివ్‌గా అయినారు, చైర్మన్ సయ్యద్ ముఖిర్ పాగారి తీర్పు మీద ఆ నాడు రూలింగ్ యిచ్చి ఎడిటర్ రామోజీగారిని . . .

మిస్టర్ స్పీకర్ :— దానికి సంబంధం లేదు. It will not go in record మీరు కాకు యీ విషయంలో సహాయపడండి.

(శ్రీ) కె. బాపిరాజు :— సహాయపడడంలో యెట్టి లోటు లేదు.

మిస్టర్ స్పీకర్ :–ఆ యిస్యూ డ్రాప్ చేయండి. నేను ఎలా చేయడం లేదు.

(శ్రీ) కె. బాపిరాజు :—లాయర్లు కనుక ఆర్గ్యూ చేస్తూ ఉంటే యెవరి లాయరు అర్గ్యూ చేస్తే వారు గెలిచినట్లుగా అనిపిస్తుంది, కాని చివరికి ఉన్న జడ్జిమెంటు చేరు. దయచేసి దీనిని అంత సున్నితంగా తీసుకోకుండా, అవసరం అయితే మీరు పార్లమెంటు స్పీకర్‌ని, యితరులను కూడా—ఎందుకనంటే మొన్న తమిళనాడులో స్పీకర్ గారి తీర్పును సుప్రీం కోర్టు అప్‌హోల్డ్ చేసింది. వారు రాష్ట్రపతి ఎలక్షన్‌కు ఓటుకు వెళ్ళాలంటే అవ్‌హోల్డు చేసింది. దీనికి ఒక సైవల్

నిర్ణయం కాకుండా ఆవసరం అయితే రేపు అయినా రూలింగ్ పక్కాగా చేయాలని గౌరవానికి భంగం కాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—బాపిరాజుగారూ, చాలా సంతోషం, మీరు యిచ్చిన సలహా పురస్కరించుకొని యేమో కాని స్పీకర్స్ అందరూ కలిసి ఒక మీటింగు జరిపినారు. ఒక నిర్ణయానికి వచ్చినారు. ఆ కాపీ కూడా ఉంది. దాని ఫైండింగ్స్ కూడా ఉన్నాయి. అయితే బహుశ మీ సలహామేరకు వారు రేపో మాపో మీటింగు జరిపి ఉండవచ్చును ఎందుచేతనంటే మీరు 4 సంవత్సరములు క్రిందట చెప్పినారు. ఇది 1984 లో జరిగింది.

(శ్రీ ఎన్.టి. రామారావు :—దీనికి సంబంధించిన చర్చ జరగాలనేదే నా భావన కాని మరొకటి యేమీ లేదు. ఏదైనప్పటికి యీ నాడు యింత తీవ్రమైన ఆందోళన సభ్యులందరిలో కల్గింది కాబట్టి కేవలం యిది తమ రూలింగ్‌కు అను గుణ్యంగా గౌరవనీయులైన రాష్ట్రపతిగారికి యీ నాడు మన అభిప్రాయాల్ని తెలియపరచాలని సభ్యులు చెప్పినారు తప్ప, యిది తీర్మానం అంటే, యిటువంటివి జరగకుండా సరియైనటువంటి సమన్వయపరమైన విధానాన్ని నిర్వహించే బాధ్యత వారికి ఉంది కాబట్టి ఆ బాధ్యతను నిర్వహించవలసిందిగా వారిని కోరడం జరుగుతుందని, మరొకసారి మనవిచేస్తున్నాను. తమరు యే విధంగా రూలింగ్ ఇస్తారో ఆ విధంగా ఇస్తే ఆ విషయంలో యే మాత్రం అభ్యంతరం ఉండదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు :—ఎవరి పరిధులు, ఎవరి సరిహద్దులు ఎంతవరకు ఉన్నాయనేది సుస్పష్టముగా పొందుపరచబడి ఉన్నాయి. వైయలేషను జరుగుతున్నది. ఎప్రోచ్ అయి—చేయాలనే ఆవసరమే లేదు. ఆ స్టేజి కూడా లేదు. నిస్సహాయులము కాము. నిస్సహాయులము అయితే

(సభ్యులు చప్పట్లు కొట్టారు)

అప్పుడు సహాయం కోరుదాము. We are very competent to deal with all such matters effectively I have to see that this House is protected. Now, we may put an end to this. I will pronounce my Ruling before the House is adjourned today. I will have to go through the views expressed by vairous members here.

BUSINESS OF THE HOUSE

(శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :—క్వశ్చను అవరు అయిపోయిందా ?

మిస్టర్ స్పీకరు :—క్వశ్చను అవరు అయిపోయినట్లే.
The Question Hour is waived.

(శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :—గ్రామాధికార్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంటు, హైకోర్టు ట్రిబ్యునల్ యిచ్చినటువంటి తీర్పు విషయంలో ఎడ్వకేట్ జనరల్ తో డిస్కస్ చేస్తామన్నారు, దానిగురించి చెబుతామని అన్నారు. ఈ రోజువరకు ఆ ఇస్యూ ఏమీ రాలేదు.....

Mr. Speaker:-I will let you know before the House is adjourned. ఈ రోజు సంపూర్ణమైన సమాధానం వచ్చేటట్లు చూస్తాను.

(శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— ఎడ్వకేట్ జనరల్‌తో మాట్లాడినాము. ఎడ్వకేట్ జనరల్ రివిజను పిటీషను సుప్రీంకోర్టు రిజెక్టు చేసినది అని చెప్పినారు. మేము రిక్రూట్ చేస్తున్నాము. ఎడ్వకేట్ జనరల్‌తో పని లేదు.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— రాజీవ్ గాంధిగారు వచ్చినప్పుడు స్పీకరు అచ్చటకు వచ్చినప్పుడు సరైన ట్రీట్‌మెంటు జరగలేదు. అక్కడున్నటువంటి ఆఫీసర్సు అండర్ ఎస్టిమేట్ చేసిన విషయంలో నేను ప్రివిలేజ్ మోషను యిచ్చాను. దాని గురించి యింకా ఏమీ రాలేదు.....

Mr. Speaker:— That is about the privilege of Speaker. My privilege is involved. All right.

Sri N. Indersena Reddy:—It is the question of the privilege of this House Sir. You are the head.

Mr. Speaker:—That was the procedure being followed hitherto I think the same procedure was followed.

Sri N. Indrasena Reddy:—Previously, there was no such a titude towards the Speaker. It is a question of protocol.

Mr. Speaker:—You mean unauthorised persons had occupied the seats.

Sri N. Indrasena Reddy:— No 'unauthorised person' is above you.

Mr. Speaker:— I will get the protocol list, and if there is anything, we will rectify.

(శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:— ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ విషయంలో నేను క్వశ్చను యిచ్చాను. లాస్టు టు సెషన్సు నుంచి హౌస్‌లో వస్తుందని చెప్పారు. ఈవాళ అయినా వస్తుందో లేదో చెబుతారా? రేపు అయినా సరే.

మిస్టర్ స్పీకర్:— ఆల్ రైట్. I will look into it.

(శ్రీ మహ్మద్ జానీ (గుంటూరు-1):— ఈ సమావేశములో యింతకు ముందు నేను గుంటూరు డైరీనేజీ, మంచినీటి సమస్య గురించి కాలింగు ఎటెన్షను యిచ్చాను. అది ఏ రోజు వస్తున్నది?

మిస్టర్ స్పీకరు:— 14వ తేదీకి పోస్టు అయినది.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—ప్రభుత్వోద్యోగుల వయో 28 సంవత్సరముల నుంచి 34 సంవత్సరముల వరకు యిదివరలో ఉన్నటువంటి దానిని.....

Sri N.T. Rama Rao:— Cabinet has taken a decision. Now. It is 34 years.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఎపాయింట్‌మెంట్ ఆఫ్ లా శక్రటరీ గురించి లా మినిష్టరు గారితో స్టేటుమెంటు యిప్పించుతారా?

Mr. Speaker:— I will ask him.

(శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్) :— హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో మంచి నీటి సమస్య గురించి నేను నోటీసు యిచ్చి 10, 15 రోజులు అయినది.

మిస్టర్ స్పీకరు:— మంచినీటి సమస్య మీద రెండు గంటల చర్చ రేపు వస్తున్నది.

(శ్రీ యం భాగారెడ్డి (జహీరాబాద్) :—బంగోలు జిల్లా మార్టూరు గురించి 804 రూలు క్రింద ఒక నోటీసు యిచ్చినాను. కాని యింతవరకు రాలేదు.

మిస్టర్ స్పీకరు:— మీ ముందే చెప్పాను పోస్టు చేయమని. కాని ఎందు వలన రాలేదో..

(శ్రీ యం భాగారెడ్డి:— కనీసం రిప్లయి అయినా యిప్పిస్తారా?

(శ్రీ డి. (శ్రీపాదరావు:— ఇంటర్మీడియేట్ సైన్సు సబ్జక్టు విషయంలో గ్రేసు మార్కుల విషయంలో సోమవారం నాడు మంత్రిగారి చేత సమాధానం చెప్పిస్తాను అని తమరు అన్నారు. సోమవారం పోయి ఈవాళ గురువారం వచ్చినది. కెమిస్ట్రీ సబ్జక్టులో అవుట్ ఆఫ్ సోర్సును యిచ్చారు గ్రేసు మార్కులు కలుపుతామని మంత్రిగారు చెప్పుతారా?

(శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్ష, ఈ ఏజెండా ముందుకు నడవబోతున్నదా?

మిస్టర్ స్పీకర్ :— నడవబోతున్నది...

(శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):— ఫారెస్ట్ వేస్ట్రీలు 8000 మంది కార్మికుల విషయంలో నేను 804 రూలు క్రింద నోటీసు యివ్వడం జరిగింది. వారి పరిస్థితి గురించి మాట్లాడటానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకరు— యిప్పుడు వస్తున్నది.

(శ్రీ యం. భాగారెడ్డి :—నేను ఒక ప్రివిలేజి మోషను (శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారి మీద యిచ్చాను.

Mr. Speaker :—I have already referred it.

(శ్రీ యం. వి. చౌహాన్ :—యిది శాసనసభా, * * * * ...

Mr. Speaker:—I am expunging these remarks- చౌహాన్‌గారు అ విధంగా మాట్లాడకూడదు.

(శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :—సర్ పిల్లు ఎంప్లాయీస్ షేమే యంలో ఈ నెపను అయ్యేలోపల మంత్రిగారి చేత ప్రకటన చేయించుతామని చెప్పారు. రేపటితో ఈ శాసనసభా సమావేశాలు ముగియున్నవి. కాబట్టి

* * * * Expunged as ordered by the chair.

ప్రకటన చేయించండి. తరువాత (శ్రీ) వేణుగోపాలాచారి గారి లెటరు (శ్రీ) డి. కె. సమరసింహా రెడ్డి గారు మీకు సమర్పించారు, మీరు ఫారిన్ టూరు వెళ్ళుతున్నారని తెలిసినది. మీరు లేనప్పుడు ఆ డాక్యుమెంటు జుడిషియరీ ఎంక్వైరీలో అవసరం ఉంటుంది కదా ; అటువంటప్పుడు ....

మిస్టర్ స్పీకర్ :—అది సెక్రటరీ కస్టడీలో ఉంటుంది. ఎప్పుడు అవసరం అయితే అప్పుడు ఆయన తీసుకునివెళ్ళి మరల తీసుకుని వస్తారు.

(శ్రీ) సిహెచ్. విద్యాసాగర రావు :—మీ కస్టడీలో డాక్యుమెంటు ఉంది. జుడిషియరీ ఎంక్వైరీ జరుగుతుంది.

Mr Speaker ;—As I have said, it is under the custody of Secretary, Assembly.

(శ్రీ) ఎ. నరేంద్ర :—హౌస్ నడుస్తూ ఉండగా ముఖ్యమంత్రి గారు గీత కార్మికుల సభలో గవర్నమెంటు పాలసీ ప్రకటించారు. దానిమీద నేను ముఖ్యమంత్రిగారిమీద ప్రివిలేజ్ మోషను యిచ్చాను. ఆ విషయంలో ఏమైంది.

Mr. Speaker :—I am waiting for the comments of C. M' ప్రివిలేజ్ మోషను మీద ముఖ్యమంత్రిగారిని కామెంట్సు ఇవ్వండి అని అడిగాము.

10-00 a.m. (శ్రీ) డి. చినమల్లయ్య (ఇందుర్తి) :—మొన్న రైతుల రుణాలపైన వడ్డీ మాఫీ చేయమని కోరిన దానిమీద మంత్రి గారితో సమాధానము ఇప్పిస్తామని అన్నారు. రుణాల వాయిదా పొడిగించమని కోరినాము. జూన్ నుండి డిసెంబరుకు తేదీని పొడిగించమని అన్నాము. దానికి సమాధానము రాలేదు. సమాధానమిప్పిస్తారా ?

(శ్రీ) పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాద్) :—నిన్న అసెంబ్లీ ఎదుట నేను, దామోదరరెడ్డిగారు, చిత్తరంజన్ దాస్ గారు వెళ్ళినప్పుడు మాపై లాఠీ ఛార్జి జరిగింది. మేము ధరణా చేసే పరిస్థితి లేకుండె. రివల్లిక్ ఫోర్జ్ కంపెనీ కార్మికులు వారి విషయంలో ముఖ్యమంత్రిగారు లేబరు మినిష్టరు గారిని పిలిపించి మాట్లాడుదామని అస్యూరెన్సు ఇచ్చివుండిరి. రెండవసారి కూడా పిలిపిస్తామని అన్నారు. పిలువకుండానే 48 మంది కార్మికులను సస్పెండులో వుంచి, మేనేజిమెంటు గివ్ అప్ ఇస్తామని ఒప్పుకుంది. అది ఇవ్వకుండానే ఫ్యాక్టరీ లాకౌట్ లిప్పు చేయడం జరిగింది. కార్మికులతో అసెంబ్లీ ముందు మాట్లాడటానికి మేము వెళితే అక్కడ పోలీసులు మేము ఎం.ఎల్.ఏ.అమని తెలిసికూడా ఇష్టమువచ్చినట్లు రక్తం వచ్చేటట్లు లాఠీతో కొట్టినారు. దామోదరరెడ్డి గారికి రక్తం వెల్లడం అయింది. మినిష్టరుగారు ఏమి చర్యలు తీసుకుంటారో తెలియదు. నిన్న సాయంత్రము స్టేట్‌మెంట్ యిచ్చి బయటకు పోయారు. అక్కడ కార్మికులకు అన్యాయం జరుగుచున్నది. మనుష్యులను అసెంబ్లీ ఆవరణలోనే కొడితే మాకు రక్షణ బయట ఎట్లా వుంటుంది ? అధికారులపైన ఏమి చర్య తీసుకొంటారు ?

మిస్టర్ స్పీకర్ :—నోటీసు యివ్వండి. జరిగిందేమో వ్రాసి యివ్వండి. పోలీసు గురించి నిన్ననే స్టేట్ మెంట్ యిచ్చారు. I am here to protect the interest of the M.L.As., I will look into it, if a notice is given.

శ్రీ ఎం. భాగా రెడ్డి :— సెక్రటరీ గారికి నోటీసు యిచ్చాము.

Mr. Speaker :—I have seen them. I asked them to go to the hospital and I am here to protect the interests of the Legislators. I will look into it.

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— కడపలో మునిసిపల్ చైర్మన్‌గా ఎన్నికయిన కిరన్ భాపా గారు వారాపు 40 మంది గూండాలను తీసుకొనివచ్చి 'ఉదయం' కరెస్పాండెంటును కొట్టిన విషయం మీ దృష్టికి తేడానికి 804 క్రింద నోటీసు యిచ్చాను. ఏమయిందో తెలియదు?

మిస్టర్ స్పీకర్ :— మైసూరారెడ్డి గారు, మీవి ఎన్నో క్వశ్చన్స్ అడ్మిట్ చేయడం జరిగింది. డిస్కషన్‌కు రాని వాటికి వ్రాతమూలకంగా ఆన్సర్ వస్తుంది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు) :— మునీంద్రనాథ్ అనే ఒక వ్యక్తి నకిలీ ఆర్. టి. ఓ. గా నేషనల్ హైవే రోడ్డు నెం. 7 పైన లారీలను ఆపుచేయడం, డ్రయివర్స్‌ను బెదిరించి డబ్బులను వసూలు చేసిన విషయం పత్రికలలో వచ్చింది. ఆ నకిలీ ఆర్. టి. ఓ ఆర్థికమంత్రి గారి పుత్రుడని నేను ఒక నోటీసు యిచ్చాను. నా నోటీసు ఏమైందో తెలియదు?

మిస్టర్ స్పీకర్ :—ఆర్థిక మంత్రిగారు ఎట్లా ఇన్వాల్వవుతారు? ఎందరో ఏదో చెబుతుంటారు. 'ఆర్థిక మంత్రి గారి కుమారుడు నకిలీ ఆర్. టి. ఓ.గా' అని చెప్పడం ఇటీజ్ నాట్ ప్రాపర్.

Sri A. Dharma Rao :— I think his son is involved. . . . .

Sri N. Indrasena Reddy :— Sir, he has disputed it. In the last Assembly Session, he disputed that he was not his son. Was it so Sir?

Mr. Speaker :— I am not here to answer all those things.

Sri A. Dharma Rao :— Sir, we have given a privilege notice about the Chairman of Housing Committee pertaining to Neerukonda stating that he did disclose certain facts of the Committee to the Press. That amounts to privilege of the House.

Mr. Speaker :— For that everybody said that they are not going to press for the information. Nothing of that sort has happened. Your own Party members came and spoke there. I have asked for their comments and they said they were not pressing and there is no question of any further thing to do.

(శ్రీ బద్దం బాల్ రెడ్డి (కారవాన్) :— పాడి పరిశ్రమ వారు సరఫరా చేసే సెమ్మి పాకెట్టు 600 గ్రాములుండవలసింది 110 గ్రాములు తక్కువగా వుంది. 890 గ్రాములు మాత్రమే వుంది. ఈవాళ సిపిల్ కోర్టు దగ్గరున్న బూత్‌లో సప్లయి చేయబడిన పాలలో బొద్దెంకలు, జెల్ల పురుగులు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాలు దొరకక యిబ్బంది పడుతున్న సందర్భంలో నెల రోజులు ముందుగానే డబ్బులు తీసుకొంటున్నారు. మంచి పాలు సరఫరా చేయటకు బదులుగా బొద్దెంకలు, పురుగులు పాల పాకెట్లలో వస్తున్నాయి. అది జరుగకుండా మంత్రి గారు హామీ ఇస్తారా? ఇప్పుడు ఒరిగిన దానికి బాధ్యులను శిక్షిస్తారా?

(శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :— హనుమకొండలో మిర్యాల భిక్షపతి అతనికి లాకప్ మరణం జరిగింది. దాన్ని గురించి మా పార్టీ తరపున ఓ-రీ గురు సభ్యులము, విద్యాసాగరరావు గారు (బి.జె.పి.) అందరం కలిసి ఒక నోటీసు సబ్‌మిట్ చేశాము. ఈవాళ, రేపు మాత్రమే మన సెషన్ జరిగేది వుంది కాబట్టి లాకప్ మరణం గురించి చర్చించకపోతే ఏట్లా అధ్యక్షా? తమరి పేపీలో నా నియోజక వర్గం డిండి ప్రాజెక్టుకు సంబంధించినది అడ్మిట్ చేశారని చెప్పారు. మరి అది ఈ సెషన్‌లో వస్తుందా?

మిస్టర్ స్పీకర్ :— ఏదయితే డిస్కషన్‌కు రాలేదో దానికి వ్రాత మూలకంగా రిప్లయి వస్తుంది.

(శ్రీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి (రామాయంపేట) :— మొన్న మీరు వరద, కరువు ప్రాంతాలలోని రైతుల రుణాలు వడ్డీ మాఫీ విషయంలో ఒక ముఖ్యమైన ప్రశ్నను పోస్టుపోన్ చేయమని, కోపరేటివ్ మినిస్టరు గారిని చర్చలో పాల్గొనమని అన్నారు. నిన్న అది వచ్చినది. కానీ చర్చకు రాలేదు. ఈ రోజయినా చర్చకు వచ్చేట్లు మంత్రివర్యులచేత సమాధానము యిప్పించవలెనని కోరుతున్నాను.

10 10 a.m. (శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—అధ్యక్షా, నేను గతములో కూడా మీకు మనవి చేశాను. 804 క్రింద ఇచ్చాను. ఒక ఆడపడుచు లత్తమ్మ అనే ఆమెను వేరువంక మండలము ఆమెను పిలుచుకువచ్చి మానభంగం చేసి అనేక రకాల చెరిచినందుకు ఆమె పోలీసు స్టేషనులో ఒక కంప్లయింటు ఇచ్చినా ఇంత వరకు ఆ లింగారెడ్డి అనే అతనిని అరెస్టు చేయలేదు. అతను కేవలం తెలుగు దేశం పార్టీలో ఉన్నటువంటి వ్యక్తి కాబట్టి అయనను అరెస్టు చేయలేదు. పోలీసు వారికి 10 వేల రూపాయలు ఇచ్చి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఆ ఆమాయకురాలు అనేక రకాల పోలీసు డిపార్టుమెంటుకి ప్రాధేయ పడ్డ కూడా ఇప్పటివరకు హోంమంత్రిగారు ఏమీ చర్య తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :— అఫెన్సెస్ విషయంలో పార్టీ పేరు తీసుకురావడం మంచిది కాదు, సమంజసం కాదు.

(శ్రీ వి. శ్రీరాములు :—అతనిని ఇంతవరకు అరెస్టు చేయలేదు. హోం మినిష్టరుగారితో ఇప్పటికైనా అతనిని అరెస్టు చేసేటట్లు చేయండి.

మిష్టర్ స్పీకర్ :—ఆయన చూస్తారు. ఆఫెన్సెస్‌లో పార్టీ పేరు లేకండి, మీకు అవకాశం ఇచ్చినప్పుడు దానిని సద్వినియోగం చేసుకోవాలి.

(శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :—విజయనగరం ఎస్.ఇ. పంచాయతీ రాజ్ పరిధిలో 500 కార్లు బార్లను ఆ కన్‌సరన్‌డ్ కంట్రాక్టర్లు దానిని స్కాండల్ చేశారు. ఇది స్పష్టంగా మేము అధికారులను కూడా అడగడం జరిగింది. ఆ కంట్రాక్టర్లు మీద అందుకు సంబంధించిన అధికారుల మీద మేము తమకు కూడా నోటీసు ఇవ్వడం జరిగింది. అది ఇంతవరకు సభలో ప్రివిలేజ్ పెట్టడం జరగలేదు. అలాగే శాసన సభ జరుగుతుండగానే నా నియోజకవర్గంలో అమృత లింగానగరం అనేటటువంటి గ్రామంలో కంచరాల జగన్నాధరావు అనే వ్యక్తిని డేలైట్ బుర్గిటల్ మర్డర్ చేయడం జరిగింది. ఆ మర్డరే కాకుండా దానికి సంబంధించి మరి రెండు మర్డర్లను కూడా కలిపి మీకు 804 ఇవ్వడం జరిగింది. దయచేసి దీనిమీద ఖచ్చితమైన ఏక్షన్ తీసుకోడానికి సరిఅయిన డైరెక్షన్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :—మీకు రిజెన్ రిపై వస్తుంది.

(శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :—ప్రకాశం జిల్లాలో జూన్ 80న జరిగినటువంటి కోపరేటివ్ ఎన్నికల సందర్భంగా కంభం శాసన సభ్యుడి ఇంటిమీద బాంబులు వేసి అక్కడ భీతావహాన్ని సృష్టించడం జరిగింది. ఇప్పటికి కూడా దెబ్బలు తగిలిన వారికి ఏ మాత్రం రక్షణ లేదు. పోలీసులు ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. ఇప్పటికి కంభం మాజీ శాసన సభ్యుడు కందుల నాగార్జునరెడ్డి గూండాలతో బాంబులు తీసుకువచ్చి అక్కడ హైరవిహారం చేసినప్పటికి పోలీసులు ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. అక్కడకు వస్తే చంపుతాము అని బెదిరింపులు ఉన్నాయి. ప్రభుత్వం సరి అయిన చర్యతీసుకోలేదని 804 మూవ్ చేయడం జరిగింది. అది ఎప్పటికి వస్తుంది ?

మిష్టర్ స్పీకర్ :—రిటన్ ఆన్సర్ వస్తుంది.

MATTERS UNDER RULE 304:

re:—Murder of Harijan, Godiyada Village, Vizianagaram District on 25-7-1987.

(శ్రీ కె. యర్రిన్ నాయుడు (హరిశ్చంద్రాపురం) :—అధ్యక్షా, విజయనగరం జిల్లా గంట్యాడ మండలం గొడియాడ గ్రామంలో, ఆ గ్రామంలో ఉన్నటువంటి హరిజనులు వారి కాలనీ అధీనంలో ఉన్నటువంటి భూమిని సాగు చేస్తున్నప్పుడు ఆ గ్రామానికి సంబంధించిన అగ్రకులాలవారు వచ్చి వారిని మారణ ఆయుధాలతో దాడి చేసి ఆ గ్రామంలో లక్కవరపు పోతయ్య అనే ఒక ఆసామి ఆ గ్రామంలో చనిపోవడం జరిగింది. ఒక 16 మంది వ్యక్తులు తీవ్రముగా గాయపడిన సంఘటన కూడా మీ ద్వారా నేను మంత్రిగారికి తెలియ

తేస్తున్నాను. 16 మంది గాయపడిన వారిలో ఇప్పటికి కూడా ఇద్దరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరి ఇంతవరకు ఎవరూ కూడా ఆ గ్రామాన్ని ప్రభుత్వం తరపు అయితే నేమి ఎవరూ ఆ గ్రామాన్ని సందర్శించడం అనేటటువంటిది జరగలేదు అని కూడ చెప్పి మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇప్పటికి కూడా ఆ గ్రామంలో ఉన్నటువంటి అగ్ర కులాలవారు హరిజనులకు ఫర్ గా ఎవరైనా సరే సాక్ష్యము చెప్పినట్లయితే మరి వాళ్లను కూడా ప్రాణాలతో ఉంచడం జరగదు అని చెప్పి ఇప్పటికి కూడా చెబుతున్నందువల్ల, సరి అయిన సాక్ష్యము లేనందువల్ల భయభ్రాంతులు పొందుతున్న సంఘటన కూడా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి నేను తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆ గ్రామంలో ఒక హరిజనుడు తీవ్రముగా చంపివేయబడితే కూడా ఈరోజు రాష్ట్రములో ఉండే పెద్దలు కాంగ్రెస్ నాయకులు ఎవరూ కూడా వాళ్లను గురించి పట్టించుకోని సంఘటనలు జరుగుతున్నాయి అంటే వాళ్లకు ఆ గ్రామంలో కాంగ్రెస్ (ఐ) గూండాలు తీవ్రముగా గాయపరచినందుకే వారు నోరు విప్పి ఎవరూ కూడా మాట్లాడడం లేదు అనే సంఘటన మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మరి ఈ రోజు ప్రధానమంత్రి గారు నీరుకొండ గ్రామాన్ని సందర్శించి మరి విజయనగరం జిల్లాలో ఇంతకంటే హరిజనులకు తీవ్రముగా గాయపెట్టి ఒక హరిజనుడిని మర్డరు చేసినా కూడా ఆ గ్రామాన్ని సందర్శించలేదు అంటే ప్రధానమంత్రిగారికి హరిజనుల మీద అభిమానం అనేది ఉంటే ఈ రాష్ట్రంలో అతను వచ్చేపరికి ఇక్కడ కూడా ఒక మర్డరు జరిగింది. దీనికంటే దారుణంగా హరిజనులను అక్కడ చంపడం జరిగింది. అటువంటప్పుడు ఆ గ్రామాన్ని సందర్శించలేదు అంటే మరి ఏదో రాజకీయంగా దురుద్దేశంతోను ఈ రాష్ట్రాన్ని పర్యటించినట్టు మనకు స్పష్టంగా విదితం అవుతోంది. అయితే తెలుగుదేశం హరిజనులను చంపిస్తే మరి వారు విజిట్ చేయరా అని మీ ద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మరి ముఖ్యంగా ఇప్పటికి కూడా ఎవిడెన్సు రావడం లేదు. ఎవరైతే హరిజనులకు ఫర్ గా ఎవిడెన్సు ఇస్తారో వాళ్ళు అందరిని చంపేస్తాము అని చెప్పి అక్కడ ఉండే కాంగ్రెస్ నాయకులు తాలూకు పోలీసులతో చాల చిత్రి హింసలు చేస్తున్నారు కాబట్టి ఆ విషయం కూడా మీ ద్వారా నేను మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇటువంటి అకృత్యాలు జరిగేప్పుడు మన రాష్ట్రంలో ఇప్పుడు చాల మంది కాంగ్రెస్ నాయకులు నిరాహార దీక్షలు అవి అన్ని చేస్తున్నారు. మరి ఎన్నో సంఘటనలు జరిగాయి. విజయనగరం గంట్యాడ మండలములో గొడియాడ గ్రామంలో హరిజనుడు చనిపోతే మరి అతని గురించి వెళ్లి ప్రభుత్వం చేసి వాళ్లకి సహాయ కార్యక్రమాలు చేయడానికి ఎందుకు పూనుకోలేదు అంటే దీనిని బట్టి మనకు స్పష్టం అవుతుంది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీకి చెందిన హరిజనుడు అయిన చేతనే మరి ఇటువంటి కార్యక్రమాలకు వారు పూనుకోవడంలేదని స్పష్టం అవుతుంది. ఎందుకంటే ఈ రోజు రాష్ట్రంలో ప్రతి రోజు కూడా హరిజనుల మీద దురా

చారాలు జరుగుతున్నాయి కాబట్టి దీని మీద ప్రభుత్వం తగుచర్యలు తీసుకుని అక్కడ వాళ్లకు రక్షణ ఏర్పాట్లు చేయాలని ఇంతవరకు ఏ పరిస్థితులు ఉన్నాయో మీ ద్వారా గౌరవ మంత్రిగారు ఈ సభకు తెలియజేయాలని చెప్పి మీ ద్వారా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి కాల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ గొడియాడ గ్రామంలో హరిజనుడుని హత్యచేసినటువంటి సంఘటన ఇది. తోడి శాసన సభ్యుడు వివరముగా తెల్పడం జరిగింది. 24-7-1987 నాడు చనిపోతే మరి అతనితోపాటు 28 మంది మారణాయుధాలతో అగ్రకులాలవారు దౌర్జన్యముచేసి 28 మందిని గాయపరిస్తే ఇప్పటివరకు కూడా వారు అసువ్రతి పాలైన విషయం మీ దృష్టికి వచ్చింది. మరి ఇలాంటి దౌర్జన్యం మారణ ఆయుధాలతో దాడి చేసినటు వంటి అగ్రకులాలవారిని ఇంతవరకు ఎవరినీ ఆ స్థానిక పోలీసు వారు అరెస్టు చేయకపోవడం చాల శోచనీయం. ఈనాడు 45 వ స్వతంత్ర సమరయోధులు యొక్క దినాన మనం ఎన్నో వాగ్దానాలు చేసినటు

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

వంటి ఈ సభద్వారానే మరి అనాడు 1942 లో మహాత్మాగాంధి యొక్క నాయకత్వాన ఆంగ్లేయులను పారద్రోలడానికి క్విట్ ఇండియా అనే పదాన్ని ఒక సిద్ధాంతంగా ఒక ఆయుధంగా, అనాడు మనం తీసుకుని మన దేశానికి స్వతంత్రం తీసుకువచ్చినటువంటి మహనీయులు ఎంతోమంది క్రాంతికరులు దేశం గురించి పాలు అయినటువంటి విషయం కూడా తెలుసు. కాని ఈ రోజు జరుగుతున్నటువంటి శాసనసభలో కూడా మూడు రోజుల క్రితం మన మంత్రివర్యులు నీటి పారుదల శాఖామాత్యులు మొన్న జరిగిన సిమెంటు కుంభకోణములో కాదు, అధ్యక్షా, ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చినట్టు మా తెలుగుదేశం ప్రభుత్వం క్విట్ కరప్షన్ అన్న విషయాన్ని కూడా తీసుకురావడం జరిగింది. కాని కరప్షన్‌తో ఆనాడు సామ్రాజ్యం విషయంలో మహాత్మాగాంధి యిచ్చినటువంటి ఆయుధం కాదు, కాని ఈ నాడు సమాజం కులతత్వాన్ని కిట్ కాస్టిజమ్ అనే పదాన్ని ఉపయోగించడానికి మనం అదరం కూడా సహకరించాలి. ఈ నాడు తెలుగుదేశం 10-20 a.m.
ప్రభుత్వం అయినా ఏ ప్రభుత్వం అయినా యీ హరిజనులపైన జరిగే అత్యాచారాలను ఖండిస్తేనే, యిక్కడ సభ్యులు అందరూ కూడా ఆ విధంగా కంకణం కట్టుకుంటేనే యీ అత్యాచారాలను అరికట్టగలుగుతాము సమాజంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాని ఎవరు అయితే యీ అగాయిత్యాలు చేస్తున్నారో వారిని, ధనికులను ఉంచరుస్తున్నారు కాని పేదవారికి ఎవరూ సహాయం చేయడంలేదు. ఇంతవరకూ విజయనగరంలోని ఆ గ్రామంలో 28 మంది వ్యక్తులు గాయపడితే ఆలాంటి వ్యక్తులపట్ల శ్రద్ధాళక్తులు చూపడంలేదు, ఈ గ్రామాలలో తెలుగుదేశం వారికి మద్దతు యిస్తున్నవారిపై అత్యాచారాలు చేస్తున్నారట వారు. ఇదివరకు కారంచేడు, పదిరికుప్పం,

నీరుకొండలలో జరిగిన సంఘటనలపై దర్యాప్తులు జరిపిస్తున్నారు. కాని కరీంనగర్ జిల్లాలో కూడా యిటువంటి సంఘటనలు హరిజనులపై జరిగినవి. కరీంనగర్ జిల్లాలో ప్రభాకర రెడ్డి అనే అతనిని చితకబాదారు. 75 సంవత్సరాల వృద్ధుడిని లాక్ చేశారు. హరిజనుల మీద ఇటువంటి సంఘటనలు జరుగుతున్నవని మనవిచేస్తున్నాను.

(శ్రీ) కె. రామమోహనరావు (చీపురుపల్లి) :—అధ్యక్షా, ఈ గొడియాడ గ్రామంలో 28 మంది హరిజనులను కొట్టడం జరిగింది. ఒకతను విశాఖపట్నం హాస్పిటల్‌లో మరణించాడు. ఇంకా 16 మంది హాస్పటల్‌లో చేరితే 14 మందిని డిస్‌చార్జి చేసారు. ఇంకా యిద్దరు హాస్పటల్‌లో ఉన్నారు. కాంగ్రెసు వారు యీ కేసును బయటకు రాకుండా అక్కడ తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెసు వారికి ఎగేనెప్టుగా సాక్ష్యం చెప్పినట్లయితే వారు తీవ్ర పరిణామాలకు లోను అవుతారని బెదిరిస్తున్నారు. మండల్ ఎన్నికలలో తెలుగుదేశం వారికి అక్కడ హరిజనులు మద్దతు యిచ్చారని ఆ విధంగా కాంగ్రెసు వారు బెదిరిస్తున్నారు. అక్కడ దాడులకు గురి అయిన వారికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం జరిగింది. చనిపోయినవారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. ఇందులో 14 మందికి దెబ్బలు బాగా తగిలాయి కాబట్టి వారికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) టి. శీతారాం :—అధ్యక్షా, విజయనగరం జిల్లాలో గొడియాడ గ్రామంలో ఒక హరిజనుడిని అగ్రకులాలవారిచే హత్య చేయడం జరిగింది. ఇక్కడ దురదృష్టకరమైన విషయం ఏమిటంటే స్వాతంత్రం సంపాదించుకున్నప్పటి నుంచి అస్పృశ్యత పోవాలని, సమాజంలోని హరిజన, గిరిజన బడుగు వర్గాల వారికి ప్రభుత్వం సహాయం చేయాలని, వారికి రక్షణ కల్పించాలనీ చెప్పుకుంటూ వస్తున్నాము. కాని దురదృష్టకరమైన విషయం యీ సమాజంలో ఉన్న బలహీన వర్గాల వారికి హరిజన కులస్థులకు న్యాయం జరగాలన్నప్పుడు ప్రభుత్వం న్యాయం చేయాలనుకుంటున్నప్పుడు యీహరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నాయి. ఆ గ్రామంలో ఉన్న హరిజనులు గడచిన 4, 5 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో స్పష్టంగా తెలుగుదేశం వారికి మద్దతుగా బండాలు పట్టుకొని తిరిగారని కాబట్టి మేము వారిని హత్య చేసామని అక్కడ ఉన్న కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు ధంకావధంగా చెబుతున్నారు. కాబట్టి ఎంత మంది అయితే అగ్రకులాలవారు యీ హత్యను చేయించారో వారందరిని శిక్షించాలని కోరుతున్నాను. అక్కడ ఏ వర్ణం వారు అయినా కులాలు వారు అయినా ఎవరు అయినా కులాలు, మత భేదాలు లేకుండా ప్రభుత్వం వెంటనే యాక్షన్ తీసుకోవాలి. ఇప్పటివరకూ ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయవలసి ఉన్నప్పుడు మాకు వచ్చిన సమాచారం ఏమిటంటే అక్కడ పోలీసువారు మెతకతనంతో వ్యవహరిస్తున్నది. కాబట్టి అక్కడ వారిని అరెస్టు చేయడానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి చేయాలని హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను.

దోషులైనవారి మీద యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. ఈరోజు యీ కాంగ్రెసు పార్టీనాయకులు ఆంధ్ర రాష్ట్రంలో నిన్నకాక మొన్న సీకుకోడలో జరిగిన దాని మీద దానిని ఒక రాజకీయ సమస్య చేసి, దానిని జాతీయ సమస్యగా మార్చి ప్రధాన మంత్రిని ఆ గ్రామానికి తీసుకువచ్చి అక్కడ ఏదో హత్య జరిగిందని చెప్పి రాజకీయమైన రంగు పులమడమేనా అని యీ సభ ద్వారా అడుగుతున్నాను. హరిజనులతో కూడా తెలుగుదేశం వారిజనులని, కాంగ్రెసు (ఐ), సి.పి.ఐ, సి.పి.ఐ ఎం. హరిజనులని యీ విధంగా పక్షపాత ధోరణిలో అక్కడ ప్రవర్తించడమేనా అని ప్రధానమంత్రిగారిని నేను యీ సభ ద్వారా అడుగుతున్నాను. విజయనగరం జిల్లాలో జరిగిన యీ హత్యను కూడా సందర్శించమని అడుగుతున్నాను. ఎందుకు ప్రధానమంత్రిగారు అక్కడకు రారని అడుగుతున్నాను. ఎందు బీహార్‌లోనో, గుజరాత్‌లోనో, మీరట్‌లోనో సజీవ దహనాలు జరుగుతుంటే ఆ రాష్ట్రాలకు వెళ్ళలేని దమ్ము, సాహసం, ఖలేజా లేనటువంటి ప్రధాన మంత్రి యిక్కడ ఎక్కడో మారుమూల గ్రామంలో నీరుకొండలో హత్య జరిగితే చూడడానికి కాళ్ళాన్ని వెచ్చించిన ప్రధానమంత్రి దమ్ము ఉంటే, ధైర్యం ఉంటే, శక్తి ఉంటే విజయనగరం జిల్లా గొడియాడ గ్రామానికి వచ్చి అక్కడ జరుగుతున్నటువంటి, కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు కార్యకర్తలు జరుపుతున్నటువంటి అత్యాచారాలకు వెంటనే ఆయన శిక్ష విధించవలసిన అవసరం ఉంది. ఇపుడు మన హోమ్ మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే మిగిలిన ముద్దాయిలను కూడా వెంటనే అరెస్టుచేసి వారిమీద తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను, తరువాత పరిధానమంత్రి ఆ గొడియాడ గ్రామానికి ఎపుడు వస్తారో దయచేసి పి.ఆర్.సి. చెర్మిసిడెంటు గారు ప్రోగ్రాము పంపించవలసిందిగా కోరుతున్నాను. అయన ప్రోగ్రాము ఎపుడూ ప్రభుత్వానికి పంపించడం జరగదు. కాబట్టి పరిధామంత్రి విజిట్ చేసే డేట్ నిర్ణయించి ఏరోజు ఆయన వస్తున్నారో ప్రభుత్వానికి తెలియజేయాని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. శ్యామసుందర శివాజీ (సోంపేట) :—అధ్యక్షా, యీ గొడియాడ గ్రామంలో హరిజనుని హత్య విషయంలో యిక్కడ సభ్యులు మాట్లాడారు. నేను మాత్రం రెండు విషయాలు అడుగుతున్నాను. హరిజనులపై దాడి జరిగినపుడు ఏ పార్టీవారైనా, ఆ హరిజనుడు ఏ పార్టీకి సంబంధించిన వాడైనా ఒకే విధమైన సానుభూతి చూపించాలని మనవి చేస్తున్నాము. ఈ సంఘటన నీరుకొండ సంఘటన జరిగిన తరువాత జరిగింది. అయితే ఇక్కడ 10.30 a.m.
ఒక విషయం గమనించాలని మిమ్ములను కోరుతున్నాను. నీరుకొండ ఏ నియోజకవర్గంలో ఉందో ఆ నియోజకవర్గానికి తెలుగుదేశం యం.ఎల్.ఏ. ప్రాతినిధ్యం వహిస్తున్నాడు, అట్లాగే ఈ సంఘటన జరిగిన ప్రాంతం ఏ నియోజకవర్గములో ఉందో ఆ నియోజకవర్గానికి కాంగ్రెసు పార్టీకి చెందిన యం.ఎల్.ఏ. ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. నీరుకొండ గ్రామం ప్రాధాన్యతను సంతరించుకొంది, దాని గురించి బేధాభిప్రాయంలేదు. అక్కడికి చాలామంది పెద్దలు వచ్చారు. అయితే

ఇప్పుడు సత్యవీడు నియోజకవర్గంలోని గ్రామంలో ఈ సంఘటన జరిగితే కనీసము మన ప్రభుత్వానికి సంబంధించినవారు ఎవరూ ఆ గ్రామాన్ని సందర్శించకపోవడం దురదృష్టకరమైన విషయము. అందువల్ల అక్కడ బాధితులకు తగిన విధంగా సహాయ సహకార్యాలు అందాయో లేదో ఒక మంత్రిగారు వెళ్లి పరిశీలించవలసిన ఆగత్యం ఉందని మనవిచేస్తున్నాను. అక్కడి హరిజనులు ఏ విధమైన భయభ్రాంతులకు లోనై ఉన్నారో ప్రత్యక్షంగా వెడితేగాని తెలియదు. నీడకొండకు జాతీయ స్థాయి నాయకులు వెళ్ళారు, ఇక్కడికి కనీసం మన రాష్ట్రానికి చెందిన నాయకులయినా వెళ్లలేదు కాబట్టి ఒ మంత్రిగారిని పంపించి వారికి ధైర్యము కల్పించవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— అధ్యక్ష, విజయనగరం జిల్లా గంట్యాడ మండలంలోని గొడియాడ గ్రామంలో జరిగిన సంఘటనను తమద్వారా సభదృష్టికి తెస్తున్నాను ఎన్నో సంవత్సరాలుగా అక్కడ భూములలో వ్యవసాయము చేసుకొంటున్న హరిజన కార్మికులపై కొంతమంది కాంగ్రెసు నాయకుల ప్రోత్సాహముతో పాశవికంగా దాడి చేసిన నాడు అక్కవరపు పోతయ్యగారికి జరిగిన ఘోరమైన అన్యాయం గురించి కూడా ఒకసారి ఆలోచించాలి, అదే సందర్భంలో తీవ్రంగా గాయపడిన 15మందిని విశాఖపట్టణం కె. జి. హాస్పిటల్‌కు తీసుకెళ్ళడం జరిగింది అయితే ఎన్నోరోజులు గడిచినా దోషులను శిక్షించకపోవడం తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. కల్లిబొల్లి కబుర్లు చెప్పడం కాదు, ఆ భూములపై ఆధారపడి బ్రతుకున్నవారిని తరిమి తరిమి కొట్టే దోడీ వ్యవస్థకు మద్దతుగా అక్కడవున్న శాసనసభ్యులుగానీ, పెద్దలుగానీ ప్రోత్సహిస్తుంటే చూస్తూ ఊరుకోడానికి వీలులేదు, అదేవిధంగా గతంలో దేవరపల్లిలో తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇచ్చారనేకారణంతో కనుమూరి సామ్యూల్ అనే హరిజనవ్యక్తిని అన్యాయంగా చంపడం జరిగింది. మిత్రులు శివాజీగారు చెప్పినట్లు నీరుకొండ గ్రామానికి ప్రధానమంత్రిగారు వచ్చారు, మాకు సంతోషమే. వేదలకు అన్యాయం జరగకూడదనేదే ప్రధాన ధ్యేయం అయితే అక్కడికి వచ్చినప్పుడు కనుమూరి సామ్యూల్ గారి కుటుంబాన్ని పరామర్శించలేదే. అట్లాగే విజయనగరం జిల్లాలోని ఈ గ్రామంలో భూముల కోసం పోరాటం చేస్తున్న వారిని అన్యాయంగా హత్యచేస్తే కనీసం అక్కడికి వెళ్ళి వారిని పరామర్శించే నైతికస్థాయి ఈ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు లేకపోయిందే. వారు నీతి నిజాయితీతో వ్యవహరింపదలిస్తే ఆ సంఘటనకు బాధ్యులయినవారి పార్టీకి చెందినవారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి, విచారణ జరిపించడానికి ఎందుకు దిమ్మదు చేయలేదు ? ఇక ఆ గ్రామానికి వెళ్ల హరిజనులను పరామర్శించి వారికి మనోస్థయిర్యాన్ని కల్పించవలసిన అవసరం ఉందని మంత్రిగారిని కోరుతున్నాను. మీరు పాత్యం చెప్పడానికి పోలీసు స్టేషను ప్రక్కల ప్రాంతానికి వచ్చి వెడితే మిమ్మల్ని సమూలంగా సర్వనాశనం చేస్తామని ఈరోజుకూ వారిని బెదిరిస్తున్నారు. అందువల్ల ఈ దురంతాన్ని అవడం కోసం ఈ సంఘటనపై, దేవరపల్లిలో హత్యకు గాయకుడు

సామ్యూల్‌ను హత్యచేసిన సంఘటనపై సమగ్రమైన విచారణ జరపడం కోసము సభా సంఘాన్ని వేయాలి. అక్కడ కాంగ్రెసువారు హరిజనవేటను సర్వనాశనం చేస్తున్న వానిపై విచారణ చేయడానికి సభా సంఘాన్ని నియమించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను.

హోమ్ శాఖమంత్రి (డా. కె శివప్రసాదరావు):—అధ్యక్షా, విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలోని గొడియాడ గ్రామంలో 24-7-87 వ తేదీన కాంగ్రెసు పార్టీకి సంబంధించిన అగ్రవర్ణాలవారు జరిపిన దాడిలో అక్కరవరపు పోతయ్య అనే తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక వ్యక్తి మృతి చెందగా, 16మందికి గాయాలు తగిలి హాస్పిటల్‌లో చికిత్సకోసం చేసినమాటవాస్తవమే. ఆ గ్రామంలో ముఖ్యంగా ఉత్తరీయులు, కొప్పుల వెలమ, హరిజనులు— ఈ మూడు కులాల వారు ఎక్కువగా ఉన్నారు. వారిలో ఉత్తరీయులు, కొప్పుల వెలమవారిలో అధికమంది కాంగ్రెసు పార్టీకి చెందినవారు కాగా హరిజనులు, కొద్దిమంది ఉత్తరీయులు, కొద్దిమంది కొప్పుల వెలమలు తెలుగుదేశం పార్టీకి చెందినవారు. అక్కడ అడపా దడపా రాజకీయాల మూలంగా, పార్టీల మూలంగా ఘర్షణలు జరుగుతున్న మాట వాస్తవం. గతంలో శ్రీరామనవమి సందర్భంలో కూడా అక్కడ ఘర్షణలు జరగడం, కేసులు పెట్టడం కూడా జరిగింది. అయితే 24-7-1987 న అక్కడ జరిగిన తగాదా భూమికి సంబంధించినది. అక్కడ దాదాపు 54 సెంట్ల బంజరు భూమి ఉంటే కరక శ్రీరాములు అనే కొప్పుల వెలమ, వానికిసంబంధించిన హరిజనులు కూడా యం. ఆర్. ఓ. ద్వారా 1986వ సంవత్సరంలో పర్మిషన్ తెచ్చుకోవడం జరిగింది. అయితే దాని లీజ్ రైట్స్‌ను 1986 లో ఆర్ డి ఓ. కేన్సిల్ చేశారు. దానిని జాయింట్ కలెక్టరు కన్ఫర్మ్ చేయడం జరిగింది. దీనిపై హరిజనులు, కరక శ్రీరాములు లిసి ల్యాండ్ రెవెన్యూ కమిషనర్‌కు అప్పీలు చేసుకోవడం జరిగింది. అక్కరవరపు పోతయ్యతో కలిసి మొత్తం ఎనిమిది మంది హరిజనులు డి-ఫారం పట్టాలు ఇవ్వాలని ఆర్. డి. ఓ. గారికి మరొక పిటిషన్ పెట్టుకోవడం జరిగింది. అది ఇంకా పరిశీలనలో ఉంది. వారితోపాటు గతంలో ఈ వెలమలుకూడా మంచినీటి ట్యాంకు కోసం ఈ భూమిని మంజూరుచేయవలసిందిగా రిప్రజెంట్ చేయడం జరిగింది. ఇంతలో హరిజనులకు సంబంధించిన రేగేటి సన్యాసి అనే సర్పంచ్ కొప్పుల వెలమవారితో కలిసి ఈ భూమి పంచాయతీకి సంబంధించింది కాబట్టి హరిజనులు అక్కడికి ప్రవేశించకుండా డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తీసుకోవడం జరిగింది. దానిమీద 29-7-87వ తేదీన కొప్పుల వెలమలు ఆ భూమిలో ట్యాంకును త్రవ్వడం, మట్టిని చానిచుట్టు కట్టగా పోసుకోవడం జరుగుతుండింది. ఇంజక్షన్ ఆర్డర్ ఉంది కాబట్టి హరిజనులు అక్కడ ఇంటర్ ఫీయర్ కావద్దని పోలీసులు చెప్పడం జరిగింది. అయితే గత నెల 24వ తేదీన కరక శ్రీరాములు నాయకత్వంలో హరిజనులు ట్యాంకును త్రవ్వుతున్న కొప్పుల వెలమల వద్దకు వెళ్లి తమకు కూడా ఇంజక్షన్ ఆర్డర్ ఉంది కాబట్టి ట్యాంకును త్రవ్వడం మానుకోవాలని అడగడం జరిగింది. దానిపై వర్షణ

మొదలైంది, అందులో 16 మంది హరిజనులు గాయపడడం, కొందరు ఎక్కువగా గాయపడడం, వారిని కె.జి. హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. వాళ్ళలో ఒక్కవరపు పోతయ్య అనే వ్యక్తి 25వ తేదీన మృతిచెందడం జరిగింది. అట్లాగే కొప్పుల వెలమలకుసంబంధించిన వారిలో ఐదుగురు వ్యక్తులు గాయపడడం జరిగింది. వెంటనే పోలీసులు ప్రవేశించి పరిస్థితిని అదుపులోకి తేవడం జరిగింది. క్రైమ్ నెంబర్స్ 85/87, సెక్షన్స్ 147, 148, 325 ల క్రింద కేసులు బుక్ చేయడం జరిగింది. తరువాత క్రైమ్ 86/87 అండర్ సెక్షన్, 147, 148, 149 ఐ.పి.సి. క్రింద బుక్ చేయడం జరిగింది. అయితే గాయపడిన ఒకొర పోతయ్య మరణించగానే దాన్ని 302 క్రింద కన్‌వర్టు చేయడం జరిగింది. అక్కడ శాంతిభద్రతలు కాపాడడానికి పోలీసులను ఏర్పాటు చేయడం జరిగింది. పరిస్థితులు అదుపులో ఉన్నాయి. అక్కడ గాయపడిన హరిజనులకు పూర్తి రక్షణ కల్పించడం జరిగింది.

గౌరవసభ్యులు—శ్రీ బాల్ రెడ్డిగారు చెప్పుతూ అరెస్టులు ఏమీ జరగలేదని చెప్పారు. ముద్దాయిలు ఎవరు అయితే ఉన్నారో 88 మందిలో 88 మందిని వెంటనే—విత్‌ఇన్ త్రీ డేస్‌లో, 28—7—87న అరెస్టు చేయడం జరిగింది ఇద్దరు హాస్పిటల్‌లో ఉన్నారని చెప్పారు. మీరంతా స్వల్ప గాయాలతో ఉన్న వారికి చికిత్స జరిపి డిస్చార్జి చేయడం జరిగింది. ఇంకో ఇద్దరు హాస్పిటల్‌లో కోలుకుంటున్నారు. అక్కడ వారికి పునరావాసానికి కావలసిన సహాయ కార్యక్రమాలను చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇక్కడ గమనించింది ఏమిటంటే — అసలు భూస్వాములు ఏ విధంగా వ్యవసాయ కూలిలైనటువంటి హరిజనులను హింసించారనేదానికి నిదర్శనం. అసలు వీరు కొండ దానికంటే కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, ఇక్కడ భూమి గవర్నమెంటు హరిజనులకు ఇచ్చింది, వారు సాగు చేసుకుంటున్నారు, లీజుకు తీసుకుని సాగు చేసుకుంటుంటే వారికి భూమి లేనప్పుడు వారికి పట్టాలు ఇవ్వాలి రూలు ప్రకారంగా. వారి స్వాధీనంలో ఉన్నది, వారు లాండు లెస్ పూర్ అయినప్పటికి కూడా వారికి పట్టాలు ఇవ్వలేదు, పోగా, అక్కడ ఉండే అధికార వర్గం ఆ ఊరి సర్పంచ్, ఇతర భూస్వాముల యొక్క ప్రభావానికి లోనై దాన్ని ఇవ్వకుండా ఎప్పటికప్పుడూ ఎక్‌సాలీ పట్టా చేస్తూ వచ్చారు ఎక్‌సాలీ పట్టా పోయి ఇప్పుడు వారి భూమిని ఈ సర్పంచ్ అక్రమంగా, ఒక స్టేను సంపాదించి చెరువులు త్రవ్వడానికి సిద్ధమయ్యాడు. స్టేలో చెరువు గురించి ఉందా? చెరువు త్రవ్వడానికి స్టే తీసుకున్నామని లేదు. అసలు స్టేటస్‌కో మెయిన్ టెయిన్ చేయాలని చెప్పి తీసుకువచ్చి, ఆ చెరువును త్రవ్వడానికి ఏర్పాటు చేస్తే ఇది ఏమి అవ్యాయం? మీకు త్రవ్వడానికి ఉందా? మాకు సాగు చేయవద్దు అని మీరు స్టే తెచ్చారు. మీరు కూడా ఏమి చేయవద్దని చెప్పితే, దాన్ని లెక్క చేయకుండా వారి మీద ఎటాక్ చేశారు. వారు ఆత్మరక్షణ చేసుకున్నప్పుడు ఆ దెబ్బలు తగిలాయి అని మంత్రిగారు చెప్పితే నాకు ఆశ్చర్యంగా ఉన్నది. మనిషి చనిపోతేకూడా 302 కాకుండా 307 పెట్టారు. మంత్రిగారు 307 పెట్టారని చెప్పారు. 302 క్రింద

ఇవర్టు ఎందుకు కాలేదు. ఇప్పటివరకు ఎంతమంది అరెస్టు అయ్యారు? చాంట్లో గాడా పోలీసుల పక్షపాతం కనిపిస్తున్నది. దీన్ని సీరియస్ వ్యవహారంగా సుకోవలసిన అవసరం ఉంది. ఇండ్లు భూములు వారాలంటే ఇవ్వాలి. ఆ భూమిని వారు సాగుచేయడానికి పోతే మొత్తం చాడిస్తారు. అప్పటి నుంచి ఇంతవరకు వారికి ఎలాంటి రక్షణ జరగలేదు, చనిపోయి గాడా ఇన్ని రోజులు అయినా, దాదాపు 20 రోజులు దాటినా ఎవరు వెళ్లిన గాపాన పోలేదు. అంటే, రాజకీయంగా ఉండి ఏదైనా చేస్తేనే పోతారా? కాంగ్రెసు హత్యలు చేసిన చోట పోరు అన్నమాట. అసలు ఇది ఏమి పాపము? వాన్ని అసలు పైకి తెచ్చి లోకానికి చూపిస్తున్నారు. ఇది ఏమీ పద్ధతి అని మనవిచేస్తున్నాను. ఇప్పటికి కూడా ఆ గ్రామాన్ని దర్శించాలని డిమాండు చేస్తూ ండించే పద్ధతి స్వీకరించాలని, వెంటనే ఆదేశించాలని, దానితోపాటు వారికి భూమి పట్టాలు ఇప్పించి ఆ భూమిలో ఇళ్లు వేసుకోవడానికి కేటాయించాలని, చనిపోయిన కుటుంబానికి కావలసినది చేయాలని కోరుతున్నాను. ఏవిధంగా మీరు ఎరకొండలో చేశారో ఆ విధంగా అక్కడ చేయవలసి ఉంటుంది. కల్ప్రిట్స్ ఎవరు అయితే ఉన్నారో వెంటనే వారినీ అరెస్టు చేయడానికి మీరు ప్రయత్నించాలని కోరుతున్నాను. మొత్తం విచారణ జరపడానికి హౌసు కమిటీని వేయండి. వేసి విచారిస్తే మరీ మంచిది.

శ్రీ డా. కె. శివప్రసాదరావు :— మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు జరిగినటువంటి ఘటన 24 తేదీన జరిగింది. ఆరోజున వారు చనిపోలేదు, 304 క్రింద బుక్ చేయడం, 25 తేదీన ఆకోర పోతయ్య చనిపోయినప్పుడు 302 క్రింద కన్వర్టు చేసి రిజిస్టరు చేయడం జరిగింది దోషులు ఎవరు అయినా శిక్షించడానికి ఏమీ వెనుకాడేది లేదు. మూడురోజుల లోపల ముగ్గురిని అరెస్టు చేయడం జరిగింది. అలాగే, అక్కడికి వెళ్ళి పరిస్థితులను విచారించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

ఒక గౌరవసభ్యుడు :— అధ్యక్షా, గుడియాల మండలంలో జరిగినటువంటి దాడి గురించి ఇప్పటికీ పోలీసు డిపార్టుమెంటువారు సంబంధితులు ఎవరు అయితే ఉన్నారో, హరిజనులను చంపినటువంటివారు వారి పేర్లను మంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పలేదు. అది చాలా అన్యాయం అక్రమం. 63 సెంట్ల భూమి గరకా శ్రీరాములుకు 6 సంవత్సరాల క్రిందట లీజు ఇచ్చారు ఈ రెవిన్యూ డిపార్టుమెంటువారు కాంగ్రెసువారు లీజు ఇచ్చిన తరువాత పరిస్థితి ఏమిటంటే, మునిసిపల్ ఎలక్షన్స్‌లో హరిజనులు తెలుగుదేశానికి సపోర్టు చేశారన్న అభిప్రాయంతో వారు కావాలని ఇది క్యాన్సిల్ చేయించారు. ప్రశాంతి పథకంలో యీ గొడియాలలో ఉన్నటువంటి యీ 63 సెంట్ల భూమిని కోనేటు త్రవ్వించి ప్రజలకు వీరో న్యాయం చేస్తామనే అభిప్రాయంతో చేశారు. కాని వారు నిజంగా ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశ్యం కాదు. హరిజనులు మండల్ ఎలక్షన్‌లో సపోర్టు చేశారు కాబట్టి, వీరు యీ సౌకర్యాలకు దూరమయ్యారు. ఆ గ్రామంలో

ఉన్నటువంటి వైస్ ప్రెసిడెంటుగారు, ఇందుకూరు సీతారామరాజు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది కాబట్టి, సంబంధిత ముద్దాయిలు అయినవారిని వెంటనే లాకప్ చేసి హౌసు కమిటీ వేసి న్యాయాన్ని చేకూర్చాలని కోరుతున్నాను; అలాగే, మొన్న జరిగిన నీరుకొండ విషయంలో ప్రధానంగా ప్రధానమంత్రిగారు సందర్శించి ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నారు. అలాగే, ప్రధాన మంత్రిగారు ఇలాంటి విషయాన్ని చాలా చొరవతో హరిజనులకు న్యాయం చేకూర్చి ముద్దాయిలను అరెస్టు చేయాలని కోరుతున్నాను. హోం మినిస్టరుగారు క్రింద తీసుకుంటారని ఆశిస్తూ చనిపోయిన పోతయ్యకు ప్రభుత్వ పరంగా రు. 10,000 ఉదారంగా ఇచ్చింది. ఇంకా ఎక్కువగా సహాయం చేసి హాస్పిటల్‌లో ఉన్న 15 మందికి కూడా సహాయం అందించాలని, ఈ విషయంలో హౌసు కమిటీని కూడా వేయాలని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. యర్రన్ నాయుడు:— అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పుతూ ఫ్యామిలీస్‌కు రు. 10,000 ఇచ్చారని చెప్పారు. నేమ్ ఇన్ సిడెంటు నీరుకొండలో జరిగింది. ఎంతో గందరగోళం జరిగింది. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఇందులో ఉద్యోగాలు ఇచ్చారు. దానికంటే బ్రూటల్‌గా వారు సాగుచేస్తున్న భూమిలోకి వెళ్ళి అగ్రవర్ణాల వారు దాడి చేస్తే కనీసం వారికి ఉద్యోగాలు అయినా ఇవ్వాలి. రాష్ట్రంలో ఇంత ధాగుణాలు చేస్తున్నారు. గ్రామంలో బోర్డు పెట్టుకుంటే సింపతి పెరుగుతుంది. తెలుగుదేశం హరిజనులు కాబట్టి ఏమి చర్య తీసుకోలేదు. ఇప్పుడు అయినాసరే, వారికి నోరు లేకపోయినాసరే ఆడగడానికి, ప్రభుత్వం ద్వారా కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నాను. నీరుకొండ విషయంలో అల్రెడీ ఒక హౌసు కమిటీ వేశారు. టరమ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో ఆ హౌసు కమిటీ కూడా ఈ బాధ్యతలు అప్పచెప్పి అక్కడ జరిగిన వాస్తవిక విషయాలను ఈ హౌసుముందు పెడితే చర్చించడానికి వీలవుతుందని మనవిచేస్తున్నాను.

10-50 a.m.

డా. కె. శివప్రసాదరావు :— మేడం స్పీకర్, వారాయణస్వామి గారు ముద్దాయిల పేరు చెప్పవలసిందిగా అడిగారు. 86 మంది ముద్దాయిలు వున్నారు. వారి లిస్టు నా దగ్గర వున్నది. కావాలంటే చదువుతాను. అక్కడ భూమి వివాదం ఏదయితే వున్నదో, ఆది వేరియస్ స్టేజెస్‌లో ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ గారి దగ్గర పెండింగ్‌లో వున్నది. అలాగే ఇన్‌జంక్షన్ ఆర్డర్ వివిధ స్టేజెస్‌లో ప్రస్తుతం సాల్వ్ చేయడానికి వీలులేని పరిస్థితిలో వున్నది. బాధితులకు సహాయం చేస్తామని మనవిచేస్తున్నాను. ఎర్రం నాయుడుగారు హౌస్ కమిటీని వేయవలసిందిగా అడిగారు. అక్కడి బాధితులకు పునరావాసం కల్పించడంలో, సహాయం చేయడంలో ఎక్స్‌గ్రేమియా మాత్రమే కాకుండా,

మిగతా సహాయం కూడా తప్పకుండా చేస్తాము. బాధితులు అనేవారు, ఎవరయినా సరే బాధితులే, ఎక్కడయినా బాధితులే, వారందరికీ తప్పకుండా తగిన సహాయం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, కొన్ని కొన్ని సంఘటనలు దురదృష్ట వశాత్తు ప్రాముఖ్యత లేకుండా మరుగునపడి పోతూ వుంటాయి. మరుగున పడిన సంఘటనలను 804 క్రింద ఈ శాసనసభలో చర్చించడానికి అవకాశం తీసుకుంటూ వుంటాము. ఒక చిన్న పీస్ ఆఫ్ ల్యాండ్‌ను సాగుచేసుకుంటూ వుంటే కూడా ఆస్తులు వున్న వర్గాల వారు భరించలేకుండా వున్నారు. ఏ కులానికో, ఏ పార్టీకో చెందినవారిని నేను అనడం లేదు. ఎకరమో, అరఎకరమో, ఒక సెంటో, ఒక కుంటో భూమిని హరిజనులు సాగుచేసుకుంటూ వున్నా ఆస్తి వున్న వర్గాలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నాయి. అటువంటి సందర్భంలో ఈ హత్య జరిగిందనేది మనంలోకి తీసుకుంటే దీని తీవ్రత అర్థం అవుతుంది. ఎవరి ప్రాణం అయినా ఒకటే కదా. ప్రాణాలు తీయనప్పుడు, ఏ సంఘటనా జరగనప్పుడు, చంపాలని ఊహించుకుంటున్నాడని 307 సెక్షన్ క్రింద ఎటెంప్టు ఆఫ్ మర్డర్ అని చెప్పి అనేక సందర్భాలలో దొంగతనాలు జరిగినప్పుడు, ఇష్టం లేని సందర్భాలలోను, నెల రోజులు, రెండు నెలలు, జామీను యివ్వడానికి వీలులేని సెక్షన్స్ వేసి జైళ్లలో పెడుతూ వుండగా, అంత సంఘటన జరిగినప్పుడు సెక్షన్ 307 క్రింద ఎలా వేశారు? పోలీస్ వారి ప్రవర్తన ఇటువంటి సందర్భాలలో దిక్కులేని వాడికి దిక్కులేని సెక్షన్స్ వేసే విధంగా కనబడుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మరొక విషయం, ప్రధానమంత్రి గారిని రమ్మని వచ్చి చూస్తే బాగుంటుందని గౌరవసభ్యులు ఎవరో చెబుతూ వుంటే విన్నాను. ముఖ్యమంత్రిగారే ఎందుకు వెళ్ల లేదని అడుగుతున్నాను. హోం మంత్రి గారు అయినా ఎందుకు వెళ్ల లేదని అడుగుతున్నాను వీరు వెళ్లి వుంటే ఈ విషయానికి తప్పక ప్రాముఖ్యత వచ్చి వుండేది. మరొక అంశానికి నేను పోటీ పడడం లేదు. ఒక చిన్న భూమి చెక్కను ఆధారం చేసుకొని ప్రతీకే మామూలు వ్యక్తి ప్రాణం పోయినప్పుడు, అటువంటి సందర్భాలలో సాంఘిక నేరాలు, అన్యోన్యతా నేరాలు జరిగినప్పుడు అవి రాజకీయంగా ఉపయోగపడే సందర్భాలలో మాత్రమే ప్రాముఖ్యత యివ్వడం జరుగుతోంది. ఆర్థికంగా అణగారిపోతున్నవాడు తనకాళ్ల మీద తాను నిలబడడానికి పూనుకున్నప్పుడు, జరిగిన ఇలాంటి సంఘటనలు అడుగుకు పోతున్నాయనే విషయం సభ గుర్తించాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఇవన్నీ మనమందరం బాగా ఆలోచించవలసిన అవసరం వుంది. ఇటువంటి సంఘటనలు ఎందుకు బయటకు రావడం లేదు? ఎందుకు వీటికి ప్రాముఖ్యత రావడం లేదు? అన్న విషయం ప్రభుత్వం గమనంలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. ఇప్పుడు వెళ్లడం, చూడడం, అంతా ఆర్టిఫిషియల్‌గా చేసేకంటే ఆ యొక్క కేస్‌ను ఖచ్చితంగా విచారణ చేయించి దోషులు శిక్షించబడేటట్లు, బాధితులకు తగిన సహాయ సహకారాలను ప్రభుత్వం చేయాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

డా. కె. శివప్రసాదరావు :— గౌరవసభ్యులు వెంకటపతి గారు 307 సెక్షన్ వేశారంటూ చెప్పారు. సెక్షన్ వేయడానికి ఒక నిర్ణీతమైన పద్ధతి వున్నది. మారణాయుధాలతో దాడి చేసినప్పుడు, బలమైన గాయాలు తగిలినప్పుడు సెక్షన్ 307 వేయడం సందర్భంగా ఉంటుంది. ఈ కేసులో కూడా ఆ విధంగానే 307 వేయడం జరిగింది. ఆ యొక్క ఘటన జరిగిన—ఒక రోజు తరువాత గాయపడిన వ్యక్తి మృతి చెందడం వెంటనే దాన్ని 302 సెక్షన్ క్రింద మార్చడం జరిగింది. అదే విధంగా బాధితులకు రక్షణ ఏర్పాటు చేయడంలోను, సహాయ కార్యక్రమాలను అందజేయడంలోను లోపాలు ఏమీ జరుగలేదు. పటిష్టవంతంగా ఆమలు చేయడం జరిగింది

(శ్రీ యస్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఎంతమందిని అరెస్టు చేశారు ?

డా. కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, 88 మంది ముద్దాయిలలోను, 88 మందిని అరెస్టు చేయడం జరిగింది. ముగ్గురిని అరెస్టు చేయవలసివున్నది

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— అధ్యక్షా, వారిని అరెస్టు చేసి ఎన్ని రోజులు రిమాండ్‌లో పెట్టారు ? వారిని అరెస్టు చేశారే కాని, వారి వెనుక వున్న రాజకీయ నాయకుల పోషణలం వల్ల ఏ విధమైన చర్యా తీసుకోలేదని అంటున్నాను. హరిజనులకు తగు న్యాయం జరగడం లేదు. హరిజనులు ఈ నాటికి గ్రామం నుండి పారిపోతున్నారు. మీరు ఏదో కన్నీటి తుడుపుగా మాత్రమే వారిని అరెస్టు చేయడం జరిగింది. హరిజనులకు న్యాయం జరగడం లేదు. సామాన్యమైన జీవన భృతి కోసం పాటుపడే హరిజనుని మీద దమన కాండ జరిగితే దాని విషయంలో కనీస శ్రద్ధ కూడా చూపించకపోవడం సిగ్గుచేటు. ఎందువల్ల అశ్రద్ధ జరుగుతోంది ? అందరు హరిజనులలోను ఒకటే రక్తం వుంటుంది, కాంగ్రెస్ రక్తం, తెలుగు దేశం రక్తం అంటూ విడిగా వుండదు.

చైర్మన్ :— ఒక్కొక్కరి చేర్లు పిలుస్తాను. మాట్లాడండి.

శ్రీ టి. సీతారాం :— గౌడియాడ గ్రామంలో ఇందుకూరు సీతారామరాజు అనే అతను ఆ గ్రామానికి వైస్ సర్పంచ్. ఆ యొక్క గ్రామంలో రిజర్వ్డ్ సీట్ క్రింద ఎవరయితే సర్పంచ్‌గా వున్నారో, వారు కాకుండా ఈ సీతారామరాజు డీఫ్యాక్టో సర్పంచ్‌గా వ్యవహరిస్తున్నాడు. ముద్దాయిలు ఎవరయితే వున్నారో, వారిని విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెట్టి రక్షణ కల్పిస్తున్నారు. వారెంటుగా వాళ్ళు ఎస్కేప్ అవుతున్నారు. పోలీసులు ముద్దాయిలను పట్టుకోవడంతో మెతక వైఖరిని అవలంభిస్తున్నారు. ఆ యొక్క నియోజక వర్గంలోనున సభ్యుడైన సాంబశివరాజు గారి అండదండలు ఆ ముద్దాయిలకు వున్నాయి. అందువల్లనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెట్టి రక్షణ కల్పిస్తున్నారు. ఈ విధమైన చర్యలకు వత్తాసు పలుకుతున్నప్పుడు, అందుకు సంబంధించిన పోలీస్ అధికారులపై స్పష్టమైన యాక్షన్

ఏమి తీసుకోబోతున్నారని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ వాస్తవాలన్నీ బయటకురావలసి వుంది. వాళ్ళు యిన్‌జక్షన్ సూట్ తెచ్చారు, మీరు ఇన్‌జక్షను ఇంటు యిచ్చారని అంటున్నారు. ఈవిషయాలన్నీ వెలుగులోకి రావాలంటే ఈ శాసన సభ ద్వారా ఖచ్చితంగా ఒక హౌస్ కమిటీని వేయవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో సభా సంఘాన్ని వేయవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. శివప్రసాదరావు:—గౌరవ సభ్యుల యొక్క ఆవేదనను అర్థం చేసుకున్నాను. కొన్ని వాస్తవాలను వారు మరచిపోకూడదని మనవి చేస్తున్నాను. ఇందుకూరు సీతారామరాజు అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వీరికి నాయకుడు అయినప్పటికి ముద్దాయిల లిస్టులో వారి పేరు లేదు. ఈ యిస్యూలో పోలీస్‌లు లీనియెంట్‌గా వున్నారనేది వాస్తవం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం:— అధ్యక్షా, వాస్తవానికి ఇందుకూరి సీతారామరాజు అనే వ్యక్తి యే వీటన్నింటికి కారకుడు, అక్కడ వున్న శాసన సభ్యుని మీద్దతుతో. పోలీస్‌లే మేనిపులేట్ చేసి ఆయన పేరును తప్పించడం జరిగింది. ఈ విషయాలు అన్నింటిని వెలుగులోనికి తీసుకురావడానికి సభా సంఘాన్ని నియమించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టరు కె. శివప్రసాదరావు:—ఇందులో వారి పేరు లేదు కాబట్టి వారిని 11-00 a. m. అరెస్టు చేసే ప్రసక్తి రాదు. అలాగే పోలీసులు కూడా అక్కడ మెతక ధోరణి వహిస్తున్నారు అనడం వాస్తవం కాదు. ఇది జరిగిన మూడు రోజులలోనే దాదాపు 88 మందిని, ముగ్గురిని తప్పించి అరెస్టు చేయడం జరిగింది వారందరిని రిమాండ్‌కు పంపడం జరిగింది. అందువల్ల పోలీసుల ఫ్రొటెక్షన్ ఉంది, మెతక ధోరణి లేదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. సీతారామ్ :— ఇది సీరియస్ ఇష్యూ.

శ్రీ ఎన్. ఆర్. జయదేవనాయుడు (చంద్రగిరి) :—హౌస్ కమిటీని వేయాలి.

Chairman :— I will ask the Minister to give you the reply. Dont get excited unnecessarily.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (మధిర): —క్లారిఫికేషన్ అధ్యక్షా, ఇక్కడ సమస్య ఏమిటంటే ప్రధానముగా వెనుకబడిన జాతుల పైన హరిజనులు, గిరిజనుల పైన జరుగుతున్నటువంటి దాడులలో కనపడే పరిస్థితి ఏమిటంటే రాజకీయంగా ఉపయోగించుకోవడానికి ఎక్కడ ఏ రకంగా వీలుంటే వారు ఆ రకంగా ఆ పద్ధతిగా లాభాలు పొందుతున్నారు. అది నీరుకొండ కాని పాలకొల్లు కాని గొడియాడ గాని, యు. పి. లో గాని, బీహారులో గాని ఇటువంటి సంఘటనలను రోజువారి పత్రికలలో మనము చూస్తున్నాము. దీనికి సంబంధించిన వాస్తవాలను

జరగడం లేదని ఒక ప్రక్క చెపుతూనే, సంఘటన జరిగి ఇన్ని రోజులైన ఒక మంత్రిగారు కూడా వెళ్ళ లేదు. పైగా హరిజనులకు ఈ నాటికి గ్రామం నుంచి బహిష్కరిస్తున్నారు అని పరిస్థితి తెలిసినప్పుడు అక్కడ పోలీసు కేంప్ పెట్టి నిందితులపైన కఠినమైన చర్యలు తీసుకోవడములో ప్రభుత్వం ఎందుకు వెనుకబడవలసి వచ్చిందని అడుగుతున్నాను. ఒక్క దళితుడు కూడా వెళ్ళ లేదు. నీరు కొండకు ఇచ్చిన ప్రాధాన్యతను చూస్తే ఖచ్చితముగా రాజకీయాల పరిస్థితి నీరుకొండ కానివ్వండి. ఏదైనా కానివ్వండి ఉన్నత వర్గాల వారు కావాలని దాడులు చేస్తున్నారు, వారు సహించలేని పరిస్థితి ఉంది. కనీసం ఇప్పుడయినా గ్రామస్థులకు రక్షణ కల్పించడం కోసం తగిన చర్యలు తీసుకుంటారా ? హరిజనులు అక్కడ ఉండడం లేదని, బయటకు వచ్చేస్తున్నారని అర్థమవుతోంది. తక్షణమే వారి రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—సభ్యులందరి ఆందోళన చూస్తూ ఉంటే అసలు నిజంగా హరిజనుల పట్ల ప్రేమ ఉన్నదా అన్న అనుమానం నాకు కలుగుతోంది. ఎందుగురించి అంటే నేను మొదలే చెప్పాను. కేస్టిజమ్—కులతత్వం నశించాలి, దీనికి అందరూ పాటుపడాలి. సాంఘిక సంస్కరణల ద్వారా వారికి రక్షణ కల్పించాలి ఇది జరిగి 20 రోజులు అవుతోంది. ఒక హరిజనుడిని చంపేస్తే అక్కడ ఉన్నటువంటి పోలీసు వారు మామూలు కేసు పెట్టడం జరిగింది. అసలు 147, 324, 148 పెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది? అక్కడ మారణాయుధాలతో దాడి చేస్తే ఇది ఎటెంప్ట్ టు మర్డర్ అని మొదలు పెట్టలేదు. తరువాత పెట్టడం జరిగింది. ఇప్పుడు 302 పెడుతున్నాము. అంటే మొట్ట మొదటి నుంచి హరిజనులపైన ప్రేమ లేదని తెలుస్తోంది. అసలు ఇది ఎందుకు జరిగింది అంటే భూమి గురించి వేద, దళిత హరిజనులు ఎవరైతే ఉన్నారో వారు దున్నుకొనే భూములను కూడా దక్కనీయకుండా ఈనాడు తెలుగు దేశం ప్రభుత్వం ఎందుకు చేస్తున్నదని మీ ద్వారా అడుగుతున్నాను ? ఏవో కేసులు పెట్టామని చెప్పడం చూస్తే వారికి హక్కు ఉన్న భూమిని వారు సాగుచేస్తూ ఉంటే దానికి తప్పుడు సాక్ష్యాలతో ఆభూములను అగ్రకులాల వారు అనుభవించడానికి ప్రయత్నం ఎందుకు చేసినారు ? ప్రభుత్వం హరిజనుల భూములు వెంటనే వారికి కల్పించాలి. ఈ చుట్టు ప్రక్కల కూడా ఇటువంటి సంఘటనలు జరిగితే, దిండిగల్ లో హరిజనుల భూములను స్వాధీనపరుచుకొంటే అప్పటి కప్పుడు ముఖ్యమంత్రిగారు వెళ్లి ఆ భూములను ఇప్పించారు, నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. ఇక్కడ ఎందుకు జరగడం లేదన్నది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. ఆ భూములను హరిజనులకు స్వాధీన పరచాలి. దోషులను కఠినముగా శిక్షించాలి.

శ్రీ కె. విద్యాధరరావు: —ఈ గొడియాడ గ్రామంలో జరిగిన సంఘటన పోతయ్యగారిని హత్య చేసిన విధానం గురించి చాలా మంది సభ్యులు వివరించడం జరిగింది కాని జరుగుతున్నది ఏమిటంటే ఈ సప్రెషన్, ఐ. పి లు ఎకౌంటబిలిటీ

వి. సి. లకు ఏదైనా మేలు చేయాలి, వారికి అండదండలు ఉండాలి అని ప్రభుత్వం ఆలోచిస్తూ ఉంటే ఈ వేళ హరిజనులను ఎక్స్‌ప్లాయిట్ చేయడం జరుగుతోంది. ఈ వేళ దేశంలోని అనేక ప్రాంతాలలో హరిజనులపైన అత్యాచారాలు జరుగుతున్నాయి. కాని ఇది అవకాశంగా తీసుకొని వివిధ రకాలుగా ఎవరికి వారు అనుకూలంగా ఎక్స్‌ప్లాయిట్ చేయాలని చూస్తున్నారు. కాని క్రక్స్ ఆఫ్ ది ఇస్యూ-దీనిని ఏ విధంగా చట్ట రూపములో తీసుకువచ్చి హరిజనులకు రక్షణ చేయాలనే ఆలోచన మటుకు ఎవరికి లేనట్లుగా కనిపిస్తోంది. ఈ వేళ నీరుకొండ ఇస్యూ ఒకరకంగా అక్కడ ప్రొసెషన్ జరుగుతూ ఉంటే దాడి చేసి హత్య చేసిన మాట వాస్తవమే, దానిని ప్రభుత్వం ఖండించింది, ముఖ్యమంత్రిగారు విజిట్ చేయడం దానిని సాల్వ్ చేసి వారికి అండదండలు కలుగచేయాలని చూశారు,ఈ వేళ గొడియాడ గ్రామములో చూస్తే ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములు వారు దున్నుకుంటూ ఉంటే వారి పైన ప్లాన్డుగా, ప్రిప్లాన్డుగా, ప్రీమెడిటేటెడ్‌గా దాడి చేసి హత్య చేయడం జరిగింది. ఈవేళ ఎటాక్ చేసిన వారు అక్కడి స్థానిక శాసనసభ్యుని బంధువులు, కాదా ? కేవలం ఈవేళ అధికారములో ఉన్న శాసనసభ్యుడి బంధువు అయిన కారణంగా అక్కడ తగిన చర్య తీసుకోకుండా దానిని వేరే రకంగా మార్పు చేయవలసి వస్తున్నది అంటే ప్రభుత్వం ఈ విషయములో వెనుకబడినట్లు నాకు అనుమానం కలుగుతోంది. నీరుకొండ గ్రామములో దానిని హైలైటు చేసి రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ వారు ప్రయిమ్ మినిస్టర్‌ని తీసుకునిరావ్వండి, ఎవరినయినా తీసుకురానివ్వండి, అర్థం చేసుకోడానికి పరిజులు ఉన్నారు. దానిని గుర్తిస్తారు. ప్రభుత్వం ఏమి చేస్తున్నది అని గుర్తించడానికి దేశపరిజులు ఉన్నారు. ఈవేళ మన రాష్ట్రములో జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యత వుంది. ఈవేళ ఒక గ్రామానికి ఒకరకంగా మరొక గ్రామానికి మరొక రకంగా కాకుండా హరిజనులపైన జరుగుతున్న అత్యాచారాల విషయములో ఒకే విధంగా వ్యూ చేయవలసిన అవసరం ఉంది. ఈవేళ గొడియాడ గ్రామంలో జరిగిన దానికి హరిజనుడి కుటుంబంలో వారికి ఉపాధి కలిగించే అవకాశం ఎందుకు కల్పించలేదు? పట్టా ఇచ్చిన భూమి మీద దాడి చేసిన మాట వాస్తవమేనా ? వాస్తవమైతే చంపిన వారు శాసనసభ్యుని బంధువులా? ఇంతవరకు సరయిన చర్య తీసుకోకుండా ఉండడానికి కారణం ఏమిటి ? నీరుకొండలో హరిజనులపై అత్యాచారాలు జరిగితే హౌస్ కమిటీ వేయడం జరిగింది. ఈ విషయం కూడా మంత్రిగారు 11-10 a.m. తగిన ఆదేశాలిచ్చి, తప్పు నిర్ణయం చేసి, నీరుకొండ హౌస్ కమిటీకి ఇంక్లూడ్ చేయాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy :—Madam Chairman, there is a saying, when the waste time increases, lifeline decreases. When the musole line increases, mental line declines. Now I have heard a statement made by certain hon. Members which is dispataging Hon'ble Prime Minister. I request you to expunge them from the records.

Sri T. Seetharam :—No, No, No. . . .

(Interruptions from the treasury benches)

ప్రధాన మంత్రి రాలేదా ?

(ఇంటరప్షన్స్)

(శ్రీ) బి. బాల్ రెడ్డి :— ఏం మాట్లాడుతున్నారు ? హరిజనుల మీద ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారు. . . .

(ఇంటరప్షన్స్)

(శ్రీ) ఎ. ధర్మారావు :—గుడ్డి గవర్నమెంటు, మంత్రి కూడా అక్కడికి వెళ్లలేదు.

(శ్రీ) డి.కె. సమరసింహారెడ్డి :—నేను అడిగిన దానికి ఏమి చెబుతారు ? చెప్పండి. What is your ruling.

(ఇంటరప్షన్స్)

Chairman :—Nothing goes on record.

Sri D.K. Samarasimha Reddy :—You give the ruling.

Chairman:—All right. మంత్రిగారూ రిప్లయ్ ఇవ్వండి.

డా. కె. శివప్రసాదరావు:— అధ్యక్షా, ఈ సంఘటనలో ఇందుకూరి సీతారామరాజు, కాంట్రాక్ట్ సాయకుడు ముద్దాయి కాదని చెప్పాను. క్షమించాలి. ఆయన ముద్దాయి. ఈ వ్యక్తి లోకల్ ఎం. ఎల్. ఎ.కు బంధువు. తరువాత వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ అక్కడ హరిజనులకు రక్షణ లేదన్నారు. సంఘటన జరిగిన వెంటనే పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. హరిజనులకు పూర్తి రక్షణ ఏర్పాటు చేశాము. గౌరవ సభ్యుడు బాల్ రెడ్డిగారు చెప్పారు. 807 సెక్షన్ క్రింద ముందుగానే కేసు రిజిస్టర్ చేశారు. చెల్లులు తగిలిన వ్యక్తి మరణించగానే 302 సెక్షన్ కూడా యాడ్ చేయడం జరిగింది. సహాయ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముద్దాయిలను ఎవరైనా సరే విడిచే ప్రసక్తి లేదు. సరైన చర్య తీసుకోవడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. గౌరవ సభ్యులందరూ చెప్పిన దానిని బట్టి ఈ సంఘటన మీద విచారణ చేయడానికి హౌస్ కమిటీ వేయడానికి నాకు అభ్యంతరం లేదు

re: Misappropriation of funds in Grameena Kranthi Pathakam in Raichoti Constituency.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి (రాయచోటి) :— అధ్యక్షా, "తెలుగు గ్రామీణ క్రాంతి పథకం" క్రింద కడప జిల్లాకు మంజూరయిన నిధులలో 50 శాతం రాయచోటి నియోజక వర్గంలో దుర్వినియోగం అయింది. ఆర్.ఎల్.జి.పి.,

ఎన్.ఆర్.ఇ.పి., ఫుడ్ ఫర్ వర్క్ క్రింద చేపట్టే రోడ్ల పని, చెరువులు, కాలువల పనికి ప్రణాళికా బోర్డు ఆమోదం క్రింద బోగస్ పనులు ఇచ్చారు. రాజంపేట ఎం.పి., పాలకొండ రాయుడు, జిల్లాపరిషత్ చైర్మన్ ఈశ్వర్, బాలకృష్ణ ఇ.ఇ., చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ నలుగురు బోగస్ వర్క్స్ 152 పాత డేట్‌తో, సుమారు ఒక కోటి రూపాయల వరకూ (రు. 90 లక్షలు) పనులు లేకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం జరిగింది. తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కాదు పార్టీ కార్యకర్తల పథకం అంటారు. పనులు లేకుండానే, రు. 80 లక్షలకు బిల్లులు తయారు చేశారు. రాయచోటి మండలంలో పని చేస్తున్న సూపర్ వైజర్ని రామారావునికి బదిలీ చేశారు. చేయించి, తిరిగి రాయచోటి నాయకులు తమ ఇళ్ళ వద్దనే ఉంచుకోవడం జరిగింది. 80 లక్షలు పనులు లేకుండా బిల్లులు తయారు చేసి ప్రజా ధనం దుర్వినియోగం చేయడానికి సిద్ధవడినారు. ఈ విషయం తెలియగానే మేము పంచాయతీరాజ్ మంత్రిగారికి, ఎస్.ఇ., సి.ఇ., మిగతా శాఖ అధికార్లకి, ముఖ్యమంత్రిగారికి కూడా లెటర్ వ్రాయడం జరిగింది. అక్కడ ప్రజలకు త్రాగడానికి గ్రుక్కెడు నీరు కూడా లేక రాయచోటి ప్రజలు బాధ పడుతున్నారు. పశుగ్రాసం లేక కసాయిలకు పశువులు అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారు. ప్రజాధనం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వాడుకుంటూ, దుర్వినియోగం చేస్తున్నారు. కనీసం రాయచోటి నియోజకవర్గంలో నాలుగవ వంతు నిధులను ఉపయోగించినా కూడా పశుగ్రాస సమస్య, ఎలక్ట్రిసిటీ సమస్య ఉండేవి కాదు. ఇంత ప్రజాధనం దుర్వినియోగం చేసిన రాజకీయ నాయకులపై, ప్రభుత్వాధికారులపై కఠిన చర్య తీసుకోవాలి. ఇదే కాకుండా రు. 8 కోట్ల విలువ గల పనులు సూపర్ వైజర్ కి ఎస్టిమేషన్‌కి వేయడం కోసం వచ్చాయి. వీటిపై న్యాయ విచారణ చేయాలి. సభా సంఘం వేయాలి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల):—అధ్యక్షా, కడప జిల్లాలో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం పేరుతో జరిగిన పని. ఇది నిజంగా క్రాంతి పథకమే. నూటికి నూటయాభై పాళ్లు ఇది క్రాంతే. క్రాంతి అనేది ఏ మాత్రం కనపడదు. టార్చిలైటు వేసుకుని చూసిన కనపడే అవకాశం లేదు. ఇంతకు ముందు జిల్లా ప్రణాళిక బోర్డులనేవి ఉండేవి. వాటిలో ఈ పనులు పాస్ కావలసిన అవసరం ఉండేది. దాదాపు రు. 8 కోట్లకి సంబంధించి రాయచోటి నియోజకవర్గంలో రెండు మూడు తాలూకాలలో రు. 2 కోట్లు లక్కిరెడ్డి పల్లిలో మరొక రు. 1 కోటి కడప నియోజకవర్గంలో ప్లానింగ్ బోర్డు సమావేశంలో క్లియర్ చేయడం జరిగింది. అసలు ఎన్ని పనులు అయితే దీనిలో తీసుకోబడినాయో అంతకు రెట్టింపు పనులు కేవలం జిల్లాపరిషత్‌లో గల కొంతమంది అధికారులు యాడ్ చేసుకున్నారు. లోకల్ ఎం.పి. తప్పకు కావలసిన మనుషుల పేర్లు చెబుతారు, పని అమలుకి రాదు, రోడ్ల మీద కనీసం మమ్ను కూడా వేసే పనిలేదు. ఏ పని చేయకుండా, కేవలం గెస్ట్‌హౌస్‌లలో ఎం.బుక్స్ మానిప్యులేట్ చేసి, వర్క్స్ మానిప్యులేట్ చేసి, బిల్స్ తీసుకోవడంతప్ప

ఏ మాత్రం పని జరగలేదు. కేవలం ఎం.బుక్స్ ద్వారా పనులు మానిప్యులేట్ చేసినది ఒక్క రాయచోటిలోనే రూ. 60 లక్షలుంది. బిల్స్ తయారయి, పేమెంట్ ప్రాసెస్‌లో రూ. 1 కోటి ఉంది. ఒక చోట ఒక పని చేయాలి సక్రమంగా అంటే ఒక పూర్తి డివిజన్ ఉండాలి. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముగ్గురు, నలుగురు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏడి మంది అసిస్టెంట్ ఇంజనీర్లు అవసరం. ఎంత మంది అధికారులున్నారు? ఎన్ని డివిజన్స్ ఉన్నాయి? ఒక తాలూకాలో మూడు, నాలుగు పనులు చేశారంటే, నిజంగా ఎప్పుడయినా పని మీదకు వెళ్లారా? చెక్ మెజర్ మెంట్ ఎప్పుడయినా చేశారా? టూర్ డైరీస్ ఎట్లాగున్నాయి? ఎస్.ఇ. గాని, ఇ.ఇ. గాని, డెప్యూటీ ఇ.ఇ.లలో ఎవరయినా ఒక్కరయినా పనుల మీదకు వెళ్ళింది లేనిదీ టూర్ డైరీలు చూస్తే తెలుస్తుంది. పని జరగనే లేదు. పని జరిగినంతవరకు కాంట్రాక్టర్ తయారు చేసుకోవడం, బిల్స్ పే చేసుకోవడం జరిగింది. దీనిలో భాగాలు. బిల్లు మొత్తములో 60 పెర్సంటు అనధికారులకు, 40 పెర్సంటు అధికారులకు భాగాలు పంచుకోవడం జరిగింది. కోటి చిల్లర బిల్స్ వస్తే దీనిలో 60 లక్షల మేరకు పార్లమెంటు సభ్యుడు పాలకొండరాయుడు, ఆయన మనుష్యులకు, మిగతా 40 పెర్సంటు అక్కడున్న అధికారులు పంచుకోవడం జరిగింది, ఏమాత్రము పని జరగలేదు. భారీ ఎత్తున 2, 3 తాలూకాలకు సంబంధించి 3, 4 కోట్లు రూపాయలు దుర్వినియోగం జరిగింది. మొత్తము రాష్ట్రములో గ్రామీణ క్రాంతి పథకం క్రింద ఎంత దుర్వినియోగము జరిగినట్లు? దీన్ని గురించి హౌస్ కమిటీ ఒకటి, ఫుల్ స్కేల్ ఎంక్వయిరీ మొత్తం అన్ని జిల్లాలకు సంబంధించిన పనులకు సంబంధించి ఎంక్వయిరీ ఒకటి కావాలి. 2, 3 తాలూకాలకు సంబంధించి సభ దృష్టికి తెచ్చాము. దీనిపైన ఒక ఎంక్వయిరీ కావాలి. చిన్న చిన్న వాటికే హౌస్ కమిటీలను వేసిన ఘనత మనకు వుంది ఎన్ని హౌస్ కమిటీలు వేస్తారనేది మంత్రిగారు చెప్పాలి. 2, 3 కోట్ల రూపాయల బిల్స్ బాగా ఇచ్చారనే ఉద్దేశ్యముతో అక్కడున్న తాలూకృష్ణ, ఇ.ఇ. గారికి ప్రమోషన్ యిచ్చి ఎస్.ఇ. చేశారు.

11.20 a.m.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ వై. రామచంద్ర రావు) :—అధ్యక్షా, "తెలుగు గ్రామీణ క్రాంతిపథకం" అనే ఒక క్రొత్త పథకాన్ని 1986 నవంబరులో ప్రారంభించారు. గ్రామ పాంచాలలో స్థానికంగా అవసరమయి వుండి, నైపుణ్యం అవసరం లేని అనేక చిన్న చిన్న పనులను అమలు పరచడం తోపాటు గ్రామీణ పాంచాలలో లభ్యమయ్యే ఆపారమైన యువశక్తిని ఉపయోగించుకోవాలన్నదే ఈ పథకం ఉద్దేశం. ఈ పనుల అమలు వల్ల ప్రజలకెంతో మేలు చేకూరుతుంది. స్వచ్ఛందంగాను, ఉచితంగా లభ్యమయ్యే శ్రామిక శక్తిని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా "శ్రమదళాలు" ద్వారా దీనిని ప్రజల ప్రాజెక్టుగా అమలు జరుపుతారు. ఈ పథకం క్రింద సామాగ్రి, కూలి ఖర్చులలో నిమిత్తం లేకుండా జరిగిన పని విలువలో 60 శాతం ప్రభుత్వం

చెల్లిస్తుంది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ కాలాల పరిధిలో పథకాలను అమలు చేయడానికి, అనుమతులు ఇవ్వడానికి జిల్లా ప్రణాళికా బోర్డులకు అధికారం ఇవ్వడం జరిగింది.

తొలి విడత గ్రామీణ కార్మిక పథకాలను అమలు చేసే నిమిత్తం కడప జిల్లా ప్రణాళిక బోర్డుకు గాను ప్రభుత్వం విశాఖం రూ. 309.858 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది.

కడప పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు రూ. 610.84 లక్షల అంచనా వ్యయంతో 935 పనులను తన డివిజనులో చేపట్టారు. అందుకు ప్రభుత్వం తన వంతు సగం వాటా రూ 305.42 లక్షలకు గాను రూ. 188.758 లక్షల మొత్తాన్ని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు ఆ పనుల ఖర్చు నిమిత్తం విడుదల చేసింది

రూ. 177.48 లక్షల అంచనా వ్యయంతో రాయచోటి సబ్ డివిజన్‌లో 242 పంచాయితీరాజ్ శాఖ పనులను జిల్లా ప్రణాళిక బోర్డు ఆమోదించింది. అందులో రూ. 178.48 లక్షల అంచనా వ్యయంతో 212 పనులను ప్రారంభించటం జరిగింది. రూ 168.81 లక్షల అంచనా వ్యయం గల 199 పనులను పూర్తి చేయటం జరిగింది. దీనిలో ప్రభుత్వ వాటాగా రూ. 71.71 లక్షలు చెల్లించటం జరిగింది.

ప్రత్యేక నిధులను దుర్వినియోగం చేశారని, సరిగా వినియోగించ లేదనే ఆరోపణలపై కడప జిల్లా కలెక్టరు విచారణ జరిపారు. కడప పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిర్వహించిన రికార్డులలో జిల్లా ప్రణాళిక మండలి మంజూరు చేసిన పనులను కనుగొనడం జరిగింది. కడపలోని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా ప్రణాళిక మండలి ఆమోదించిన పనులకు సంబంధించి వర్కు ఆర్డర్లు జారీ చేయటం జరిగింది. పంచాయతీరాజ్ ఇంజనీరింగు సిబ్బంది నాణ్యతా పర్యవేక్షణ క్రింద ప్రతిపాదితులు ఈ ప్రతిపాదిత పనులన్నీ చేపట్టారని ఆమే తెలియజేశారు. జిల్లా ప్రణాళిక మండలి జరిపిన వివిధ సమావేశాల మినిట్సు పుస్తకాలు చెక్కు చెదరకుండా జిల్లా కలెక్టరు ఆధీనంలో వున్నాయని కూడా ఆమె తెలియజేశారు.

జిల్లా కలెక్టరు కొన్ని పనులను కూడా మచ్చుకు అక్కడక్కడ తనిఖీ చేశారు. అసలు అంచనాల ప్రకారం పనులు పూర్తికాలేదని, పనులలో కొంత భాగం మాత్రమే పూర్తయ్యాయని ఆవిడ అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్ శాఖ, నిర్మాణ నాణ్యత నియంత్రణ సూపరింటెండెంటు ఇంజనీరు పనులను తనిఖీ చేసి పనుల నిర్వహణలో నాణ్యతను నిర్ధారించేందుకు తదివరకే చర్యను ప్రారంభించటం జరిగింది. రాయచోటి విభాగంలోని పనులకు సంబంధించిన రికార్డులను ఇప్పటికే స్వాధీనం చేసుకొని కడపజిల్లా కలెక్టరు వ్యక్తిగత ఆధీనంలో వుంచటం జరిగింది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, గ్రామీణ క్రాంతి పథం అని సోదర సభ్యులు చెప్పినప్పుడు అటువైపునుంచి క్రాంతి పథం అన్నారు. ఈ క్రాంతి పథం క్రింద ఏమైనా రోడ్స్ వేశారనేది చూపిస్తే క్రాంతి పథం అవే అనుకొందాము. రోడ్స్ కన్పించవు. క్రాంతి పథం అనుకోవాలో, ఏమి అనుకోవాలో అర్థం కావడం లేదు. మంత్రిగారు చెప్పినట్లు ప్లానింగ్ బోర్డుల్లో మంజూరై ఉండవచ్చు. మంజూరయిన రోడ్ పనులు చేశారట. మంజూరు కాని రోడ్ పనులకు బిల్స్ చేయలేదని చెప్పడం హాస్యాస్పదం. పని చేశారా లేదా బిల్ చేశారా లేదా అనేది చెప్పలేదు. బిల్స్ చేసినదానికి ఏమి చర్య తీసుకొన్నారు? ఆ చర్య గురించి చెప్పలేదు. ఏవో దేవతా వస్త్రాలలాగ వుంది. ఆర్.ఎల్.ఇ. జి.పి, ఎన్.ఆర్.ఇ.పి. క్రింద జరిగిన రోడ్ పైన ఎర్రమట్టి అయినా చల్లారా? ఆ రోడ్ పనులకు బిల్ చేసి డబ్బు తీసుకున్నారు. ఆర్.ఎల్.ఇ.జి.పి., ఎన్.ఆర్.ఇ.పి. క్రింద డ్రౌట్ వర్క్స్ క్రింద జరిగిన పనులకు సంబంధించి ఎమ్ బుక్స్ తీసుకువచ్చి ట్యాలీ చేస్తే దానిలో ఈ రోడ్స్ వస్తాయి. దానిపైన మట్టి పోశామని బిల్స్ చేసుకున్నారు తప్ప పని జరగలేదు. వీరు 8 కోట్లు యిచ్చామంటున్నారు. వీరు 8 కోట్లు యిస్తే 6 కోట్ల రూపాయల పని జరిగి వుండాలి. ఒక తాలూకాలో 6 కోట్ల రూపాయల పని జరగాలి. అంత డెవలప్ మెంటు జరిగి వుండాలి. వీరు 8 కోట్లు యిస్తే మిగతా 8 కోట్లు కంట్రాక్టర్స్ ఎక్కడ నుంచి తెచ్చారు? ప్రభుత్వం 50 పెర్సంటే యిస్తుంది. మిగతా 50 పెర్సంటు శ్రమదానం చేయించాలి. ఆ శ్రమ దానం చేసేవారు మా జిల్లాలో ఎక్కడా కన్పించరు. కంట్రాక్టర్స్ సొంత యింటి నుంచి తెచ్చి పెట్టారా? లేకపోతే ఈ పనులు ఎట్లా పూర్తయినాయి? రాయచోటి సబ్ డివిజనులోనే 212 పనులను మంజూరు చేశారు. ఎస్టిమేటెడ్ కాస్టు 178 లక్షలు. వాల్యూ వర్క్ డన్ ఈజ్ 188 లక్షలు. వాల్యూడ్ బిల్స్ 188 లక్షలు. పేమెంటు 65 లక్షలు 65 లక్షల రూపాయల పనులు చూపించగలుగుతారా? ఇద్దరు, ముగ్గురు కానన సభ్యులు పోయి చూస్తే చూపించగలుగుతారా? కడప డివిజన్‌లో 118 వర్క్స్ చేపట్టారు. వాల్యూ వర్క్ డన్ ఈజ్ 65 లక్షల 18 వేలు, వాల్యూడ్ బిల్ 40 లక్షలు. దీనికి వర్క్ చూపిస్తారా? ఎన్.ఆర్.ఇ.పి. ఆర్.ఎల్.ఇ.జి.పి. క్రింద, డ్రౌట్ వర్క్స్ క్రింద తీసుకొన్న పనులకు ఎమ్. బుక్స్ తీసుకు రమ్మనమనండి. వాటితో ట్యాలీ చేస్తే తెలుస్తుంది. పని లేకుండా పే చేశారు. రాబోయే గ్రామీణ క్రాంతి పథం పనులకు డబ్బు వస్తే దుర్వినియోగం చేయాలనుకున్నారు. దానికి ఇప్పుడే బిల్స్ రెడీ చేసి పెట్టుకున్నారు. ఇంతకంటె ఘోరం ఇంక ఎక్కడా జరగదు. ముఖ్యమంత్రి చండశాసనుడు, ఎవ్వరినీ సహించరు అన్నారు. వీరిని ఏమి చేస్తారు? చెవులూడ గొట్టి డబ్బు రాబడుతారా? ఒక ఎం.పి కి సంబంధించి ఆఫీసరు ఈ పనులన్నీ చేశారు. సూపర్ చెక్ చేయకుండా అయ్యవకు ఇంతకంటె వున్న పని ఏమిటి? సూపర్ చెక్ చేయవలసిన అవసరం లేదా? సూపర్ చెక్ లేకుండా పే చేశారని,

ఆ త్మ చేసుకోవాలి. హౌస్ కమిటీని వేస్తారా ? తప్పు జరిగిందని కలెక్టరు ఒప్పుకున్నారు. కొంతవరకు తప్పు జరిగింది. ఎవరినైనా పంపించి ఎంక్వయిరీ చేయించండి.

(శ్రీ కె. రామచంద్రరావు :— అధ్యక్షా, తమ ద్వారా ఇంతకుముందు 11-30 a.m
సభ్యులకు మనవిచేశాను, గ్రామీణ క్రాంతి పథకం 50 పర్సంటు సబ్సిడీ, వడ్డీ మీద కొత్తదిగా ప్రవేశపెట్టబడింది. దానిని శాంక్షన్ చేసే పూర్తి అధికారం జిల్లా ప్రణాళికా మండలికి అప్పగించబడింది. కడప జిల్లా నుండి దాదాపు 6 కోట్ల రూపాయలు వర్క్స్ శాంక్షన్ అయితే ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌గా 809.66 లక్షలు ఆ జిల్లాకు కేటాయించడం జరిగింది. ఎక్కడ ఏ పని చేయాలో ప్లానింగ్ బోర్డుకు పదిలిపెట్టడం జరిగింది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :— మీ పార్టికి మెజారిటీ వుంది. కనుక శాంక్షన్ చేయించుకున్నారు.

(శ్రీ కె. రామచంద్రరావు :— ఇంతకుముందు శాంక్షన్ కాని వర్క్స్ చేశారని సభ్యులు ఆరోపించారు. ఇప్పుడు శాంక్షన్ అయ్యాయిని ఒప్పుకొంటున్నారు. మొత్తం వర్క్స్ జిల్లా ప్రణాళికా మండలి ఆమోదం పొందినవే, వీరు తేది గౌరవసభ్యులు ఒక లేఖ ద్వారా కలెక్టరు దృష్టికి ప్రభుత్వ దృష్టికి ఈ విషయం తీసుకువస్తే వెంటనే కలెక్టరుగారిని విషయాలన్నీ పూర్తిగా విచారణ చేసి రికార్డ్స్ సీజ్ చేసి రిపోర్టు పంపవలసిందని చెప్పితే వీరు తేది లోపుననే కలెక్టరు మొత్తం రికార్డ్స్ సీజ్ చేసుకొని వర్క్స్ ఇన్‌స్పెక్ట్ చేశారు. చేసిన పనులలో పొరబాటు ఏమీ జరగలేదని ఆమె పంపిన రిపోర్టు సారాంశం. దానిని వక్రంగా చెబుతూ పొరబాట్లు వున్నాయని కలెక్టరు ఒప్పుకున్నారని చెప్పడం భావ్యం కాదు.....

డా. వై. ఎస్ రాజశేఖరరెడ్డి :— మంత్రిగారు చదివిన స్టేటుమెంటును మరొక్కమారు చదవమనండి.

(శ్రీ కె. రామచంద్రరావు :— దాని తరువాత కూడా దీనిని తుణ్ణంగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో ఎస్.ఐ. విజిలెన్స్‌ను వెంటనే ఇక్కడ్నుంచి పంపడం జరిగింది. ఆయన వర్క్స్ ఇన్‌స్పెక్ట్ చేస్తున్నాడు. మినిట్ బుక్స్ కలెక్టరుగారి స్వాధీనంలో భద్రంగా వున్నాయి. యాంటీ డేట్ వేస్తారనే దానికి ఆస్కారం లేకుండా రికార్డ్స్ అన్నీ ఆమె స్వాధీనంలో వున్నాయి. పూర్తి విచారణ జరుపుతున్నాము. వర్క్స్ నాణ్యత చూడవలసిందని ఎస్.ఐ.ని పంపాము. మొత్తం సర్వనాశనం అయిందని చెప్పడం భావ్యం కాదు. లోపాలు వున్నాయని విచారణలో తేలితే భాద్యులైన వారిపై చర్యతీసుకోటానికి ప్రభుత్వం వెనుకాడదు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— కలెక్టరుగారి నుండి వచ్చిన రిపోర్టు చదవండి. ఇందుకు సంబంధించిన భాగం చదవండి.

శ్రీ కె. రామచంద్రరావు :—ఆ భాగం చదువుతున్నాను. క్రాంతిపథం నిధులను దుర్వినియోగం చేశారని, సరిగా వినియోగించలేదనే ఆరోపణలపై కడప జిల్లా కలెక్టరు విచారణ జరిపారు. కడప పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిర్వహించిన రికార్డులలో జిల్లా ప్రణాళిక మండలి మంజూరు చేసిన అన్ని పనులను కనుకొనడం జరిగింది. కడపలోని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జిల్లా ప్రణాళిక మండలి ఆమోదించిన పనులకు సంబంధించి వర్కు ఆర్డర్లు జారీ చేయడం జరిగింది. పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షణ క్రింద ప్రతిపాదకులు ఈ ప్రతిపాదిత పనులన్నీ చేపట్టారని ఆమె తెలియచేశారు. జిల్లా ప్రణాళికామండలి జరిపిన వివిధ సమావేశాల మినిట్ల పుస్తకాలు చెక్కు చెదరకుండా జిల్లా కలెక్టరు ఆఫీసులో వున్నాయని కూడా ఆమె తెలియచేశారు.

జిల్లా కలెక్టరు కొన్ని పనులను కూడా మచ్చుకు అక్కడక్కడ తనిఖ చేశారు. అసలు అంచనాల ప్రకారం పనులు పూర్తి కాలేదని, పనులలో కొంత భాగం మాత్రమే పూర్తయ్యాయని అవిడ అభిప్రాయపడ్డారు.....

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—అంటే దాని అర్థం ఏమిటండీ.

శ్రీ కె. రామచంద్రరావు :— ఎస్టిమేటెడ్ కాస్ట్ ప్రకారం మొత్తం పని పూర్తి కాలేదని అవిడ అభిప్రాయపడ్డారు. పనులు కొంతవరకే జరిగాయి. దీనిపై పూర్తి విచారణ జరిపించవలసిందని చెప్పడమే కాక ఎస్.ఇ. విజిలెన్సును పంపడం జరిగింది. వారు విచారణ జరుపుతున్నారు. దీనిలో ఎవరు దోషులని తేలినా వారు ఎంతటివారైనా వారిపై చర్య తీసుకోటానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని మరొకసారి మనవిచేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. రాయచోటి నుండి పెరిగి అనే గ్రామానికి మధ్య వున్న దూరం కేవలం మూడు కిలోమీటర్లు ఈ మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం గడచిన నాలుగేళ్ళలో ఎన్. ఆర్. ఇ. పి. క్రింద కాని, మరో పద్దు క్రింద కాని మొత్తం 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. వేరువేరు వర్క్సుగా ఎక్కడెక్కడ జరిగినా క్రాంతి పథకం క్రింద జరిగిందని బిల్స్ వేసుకున్నారు. ఇది తప్పా, కాదా? పోయిన సంవత్సరం ఆ పని ఆర్.ఎల్.ఇ.జి.పి. క్రింద జరిగిందా లేదా అనేది మినిట్స్‌బుక్ చూస్తే తప్ప తెలియదు. కాని అలా చూడకుండా పని పూర్తి కాని చోట కూడా బిల్ కు చేసినట్లుగా మాకు అర్థమవుతున్నది.

శ్రీ కె. రామచంద్రరావు:— వర్క్సు జరిగినంతవరకూ పే చేశారు.

(శ్రీ) వై.ఎస్. రాజశేఖరరెడ్డి:— మీరు అలా చెప్పమంటే వారు అలా చెబుతారేమో. మేము ఖచ్చితంగా రుజువు చేసాము. 800 లక్షలు శాంక్షన్ చేసిందంటున్నారు. అందులో సగం రాయచోటిలో పెట్టారు. వీ చేసిన ఎమౌంట్ 71 లక్షలలో ఎమ్.పి. భోజనం చేశాడు. ఆయన 42 లక్షలు భోంచేశాడు. మిగిలిన అధికారులు 80 లక్షలు తిన్నారు. కడపలో జరిగిన పనులలో రామచంద్రయ్య గారు కూడా భోజనం చేశారు. దీనిని నేను రుజువు చేస్తాను మంత్రి రామచంద్రయ్య భోజనం చేశాడని నేను రుజువు చేస్తాను. దమ్ము వుంటే హౌస్ కమిటి వేయండి. మా ముఖ్యమంత్రి చండశాసనుడు అంటారు కదా. వేరు వేరు పనులకు మాన ప్లేట్ చేసుకొని డబ్బు తిన్నారని రుజువు చేయటానికి నేను సిద్ధంగా వున్నాను. కడప గ్రామీణ క్రాంతి పథకం క్రింద ఇలా జరిగింది. ఎను రజువు చేస్తాను. రుజువు చేయలేకపోతే నా శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. రుజువు అయితే మీరు చేస్తారా? ఆర్ యూ రెడీ? చెప్పండి.

(శ్రీ) కె. రామచంద్రరావు: — అధ్యక్షా, గౌరవసభ్యులు ఏవో అవక 11-40 a. m.
తకలు జరిగాయని ఆరోపణలు చేస్తున్నారు. దాని మీద ప్రభుత్వం వెంటనే విచారణ చేయడం కోరకు కలక్టరును ఆదేశించడం జరిగింది. ఎస్.ఇ, విజిలెన్సును కూడ పంపించాము. వారు రుజువు చేస్తామంటున్నారు. చాలా సంతోషం. రుజువు చేస్తే వెంటనే చర్య తీసుకుంటాము. అనవసరంగా లేని వారిపైన ఆరోపణలు పెట్టడం మంచిది కాదు— యు. పి పైన గాని యింకొకరి పైన గాని విచారణాధికారి ముందు రుజువు చేయమనండి. రుజువు అయితే వారి మీద చర్య తీసుకుంటాము. అంతేగాని ఏమీ లేకుండా యిష్టం వచ్చినట్లు మాట్లాడితే సరైన విధానం కాదు.

డాక్టరు వై.ఎస్. రాజశేఖర రెడ్డి:— అక్కడ మీ తొత్తులు వున్నారు తప్ప వేరే ఎవరూ లేరు. ఆ తొత్తులతో ఎంక్వయిరీ జరిగితే ఏమీ లాభం లేదు. హౌస్ కమిటీని వేయండి, రుజువు చేస్తాను. రుజువు చేయకపోతే శాశ్వతంగా ప్రజా జీవితము నుండి బయటకు పోతాను. మీ తొత్తులైన ఆఫిషియల్స్ అక్కడ వుంటారు. అందుకని హౌస్ కమిటీని డిమాండు చేస్తున్నాను.

Chairman:—There can't be House Committee for all these thing .

(Interruptions)

ఎవరైనా నేను పర్మిషను యివ్వకుండా మాట్లాడితే ప్రొసీడింగ్సులోకి వెళ్లదు.

(ఇంటరప్షన్స్)

(శ్రీ) కె. రామచంద్ర రావు:— గౌరవ సభ్యులందరికి తెలుసు. దీంలో కర్మిదశాల నాయకులకు వర్క్స్ యివ్వడం జరిగింది. ఎవరికి వర్క్స్ యివ్వాలనేది మార్గదర్శక నిర్దేశిక సూత్రాలు విశదీకరించబడి వున్నవి. వర్క్స్ ఎవ్వరికి

ఎంక్వైర్డు చేయబడితే వారు చేస్తారు, వారికి పేమెంటు చేస్తారు. కాని సంబంధం లేని యితరులకు పేమెంటు అయి ది అనడం సరైనది కాదని మాని చేస్తున్నాను. ఎం.పి. గారు ఎక్కడా పని చేసినట్లు లేదు. ఆయనకు పేమెంటు చేయలేదు. పేమెంటు చేశారని, 40 పర్సంటు ఆయనకే పోయిందని అన్నారు. పని చేయకుండా పేమెంటు చేయాలనే విధానము ఏదైనా కొత్తగా పనిపెట్టినారేమో నేను చెప్పలేను. ఇప్పటిదాకా జరిగే విధానము– ఎవరికైనా పని ఎంక్వైర్డ్ చేస్తే అగ్రిమెంటు చేస్తారు, వారు వర్క్ చేస్తారు. ఇంజనీరింగు సిబ్బంది రికార్డు చేస్తారు చానిని పేమెంటు చేస్తారు. దానికి భిన్నంగా జరిగిందని చెబితే–అనుభవం వున్న వారు చెబితే – సరైనది కాదు. ఇప్పటికే విచారణ జరుగుతోంది. ఎస్.ఐ. విజిలెన్సును పంపించాము. కలక్టరు వూరుకోరు. అక్కడ నిరూపించుమనండి. నిరూపిస్తే ఎవరు బాధ్యులైతే వారి మీద చర్య తీసుకుంటాము. యాంటి డేట్స్ ఏవో. తీసుకుంటారంటే,-రికార్డ్సు కలక్టరు ఆధీనములో వున్నవి.-అది సాధ్యం కాని పని. ఇప్పటికైనా రుజువు చేయమనండి. వాస్తవం రుజువు అయితే తప్పకుండా చర్య తీసుకుంటాము. కోపతాపాలు రావలసిన అవసరం లేదు. వాస్తవం రుజువు అయితే తప్పకుండా చర్యతీసుకుంటాము.

(శ్రీ యం. బాగారెడ్డి :—మొత్తం కడప జిల్లాలో మూడు కోట్లు ఖర్చు పెడితే, రాయచోటి నియోజకవర్గములో ఒకటిన్నర కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఖర్చు పెడితే సంతోషమే. కాని యీ విధంగా ఖర్చు పెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చిందనే అనుమానానికి ఆస్కారం కలుగుతున్నది. ఆఫిషియల్స్ ద్వారా మీరు ఎంక్వయిరీ చేయిస్తే అభ్యంతరం లేదు. చేయించండి. కాని హౌస్ కమిటీని వేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయి గాబట్టి మినిస్టరుగారు హౌస్ కమిటీకి ఒప్పుకోవాలి. ఇక్కడ గౌరవ సభ్యులు అది పూర్తిప్ కాకపోతే రిజిగ్నేషను యిస్తామన్నారు. మంత్రిగారు, మీ మీద ఎందుకు వేసుకుంటారు, మీరు హౌస్ కమిటీని ఎనౌన్స్ చేయండి.

(శ్రీ కె. రామచంద్రరావు :—గౌరవ ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేసేదేమంటే గ్రామీణ క్రాంతి పథకము వర్క్సు సాంక్షను చేసే అధికారము జిల్లా ప్లానింగు బోర్డుకు యివ్వడం జరిగింది. వారు, రాయచోటికి అన్ని ఎందుకు సాంక్షను చేశారంటే ప్లానింగు బోర్డును అడుగాలి. ప్రభుత్వానిది ఏమి తప్పు ? సభ్యులు ఎక్కడ సాంక్షను యిస్తే అక్కడ కార్యక్రమాలు సాంక్షను అయినవి, అక్కడ వర్క్సు చేస్తున్నారు. పొరపాటు జరిగిందంటే ఎంక్వయిరీ వేశాము, అది విచారణలో వుండగా, యింకా దీని గురించి అక్కర లేదు. విచారణాధికారి ముందు రుజువులతో నిరూపణ చేయుమనండి. బాధ్యులైనవారి మీద తప్పకుండా చర్య తీసుకుంటాము.

(శ్రీ యం. బాగారెడ్డి :—ప్లానింగు బోర్డుకు సూపర్వయిజరీ పవర్సు వున్నా ఓవర్ వాల్ రెస్పాన్సిబులిటి ప్రభుత్వం మీద వుంటుంది. దానిని చెక్ చేసే అధికారము ప్రభుత్వానికి లేదని కాదు, కానవసరం లేదని కాదు. మంత్రిగారికి

పర్యటిస్తానికి ఏమీ ఏవర్సు లేవు అనే పరిస్థితి కాదు. మీకు అధికారాలు వున్నవి, యి శాసనసభకు అధికారం వుంది, వారు సరిగా చేయకపోతే చెక్ చేసి రెక్టిఫై చేసే అధికారము వుంది.

(శ్రీ కె. రామచంద్రరావు :—పొరపాటు జరిగిందని నిర్ధారణ కాలేదు. వర్క్సు సాంక్షను అయినవి సాంక్షను అయిన వర్క్సుకు ఆర్డర్సు యిచ్చారు, వారికి ఎంట్రస్టు చేయడం జరిగింది. వర్కు జరిగింది, జరిగిన వర్కు రికార్డు అయింది, రికార్డు అయిన వర్కుకు పేమెంటు జరిగింది. ఇంతెగాక, ప్లానింగు బోర్డులో వున్న గౌరవ సభ్యులు అక్కడి యం.ఎల్.ఎ.లు యినస్పెక్షను కొరకు ఒక కమిటీని వేయడం జరిగింది. అవి అన్ని వుండగా ఏవో పొరపాట్లు జరిగా యంటే సరైనది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ యం. భాగారెడ్డి :—పొరపాట్లు జరుగకపోతే డిస్కషను ఎందుకు ? క్వశ్చన్ ఎందుకు వస్తుంది ?

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—సక్రమంగా జరుగలేదు, మేము రుజువు చేస్తాము. రామచంద్రయ్యగారు కూడ దీనిలో భోంచేశాడని రుజువు చేస్తాను. గ్యారంటీగా ఆయన భోంచేశాడని రుజువు చేస్తాను. రుజువు చేయకపోతే శాశ్వతంగా ప్రజాజీవితం నుండి బయటకు పోతాను. మీరు రెడీగా వుండండి, ఐ యామ్ రెడీ ఫర్ ఎంక్వయిరీ.

(ఇంటరప్షన్సు)

చైర్మన్ :—నా మాట వినే పనే లేదా ? ఎంక్వయిరీ కండక్ట్ చేస్తున్నారు ...

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—ఆ ఎంక్వయిరీ వారి తొత్తుల ఎంక్వయిరీ — ఆ ఎంక్వయిరీ మీద మాకు నమ్మకం లేదు.

Chairman :—That is not the correct opinion. You should not say that.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—ఇందాక 804 క్రింద హౌస్ కమిటీకి ఒప్పుకున్నారు. ఇక్కడ కోట్ల రూపాయల నష్టం జరిగితే హౌస్ కమిటీకి ఒప్పుకోరా ?

Chairman :—I am now going to the Call Attentions.

(ఇంటరప్షన్సు)

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—హౌస్ కమిటీ అంటే ఎందుకు అంత భయం ? మీరంతా భోంచేశారు గాబట్టి మీరంతా తిన్నారు గాబట్టి ఆ డబ్బులో మీ అందరికీ భాగం వుంది గాబట్టిమీరుభయపడుతున్నారు హౌస్ కమిటీని వేయడానికి

దమ్ము ఉంటే మీ ముఖ్యమంత్రిగారు, శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లుగా, చండశాసనుడు.....

(Interruptions)

Chairman:—Nothing goes on record without my permission.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం భాగారెడ్డి:—ప్రత్యేకంగా కడప డిస్ట్రిక్ట్ కే గాకుండా — దానికోరకు అభ్యంతరం వుంటే — మొత్తం స్టేటులో యిది ఎట్లా జరుగుతుందనే దానికి హౌస్ కమిటీని వేస్తే — యీ పథకం గురించి — బాగుంటుంది. కడప కోరకు అభ్యంతరం వుంటే స్టేటు మొత్తం కోరకు వేయండి.

చైర్మన్:—ప్రతి చిన్న విషయానికి, ప్రతి దానికి హౌస్ కమిటీ ఆడగడం ధర్మం కాదు.

డాక్టరు వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—ఐ ఛాలెంజ్ — వారు భోంచేశారు గాబట్టి హౌస్ కమిటీని వేయడానికి వెనక్కు పోతున్నారు.....

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నర్సింహారెడ్డి:—అధ్యక్షా, ఈ వారము అంతా ఇటు కాంగ్రెస్ అటు తెలుగు దేశము కుంభకోణాల వారంగా జరిగిపోతున్నది. ఇది చాలా దురదృష్టకర సంఘటన. ముఖ్యంగా యీ విషయములో తెలుగుదేశము యం.పి. గారు వున్నారని యిటునుండి కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. లు ఆరోపణలు చేస్తున్నారు. అటు నుండి మంత్రులు వేరే చెబుతున్నారు. ఈ వారంలో అన్ని హౌస్ కమిటీలను వేస్తున్నాం గాబట్టి విజానిజాలు బయటకు రావడానికి దీని గురించి కూడ హౌస్ కమిటీని వేసి న్యాయం చేయాలని చెప్పి నిజంగా తెలుగు దేశము వారికి చిత్తశుద్ధి వుంటే రుజువు చేసుకోడానికి హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి శ్రీరాములు:—ఈ పథకానికి సంబంధించి రాయచోటి విషయం సభ దృష్టికి తెచ్చారు. కాని వరంగల్ జిల్లాలో క్రాంతి పథకం క్రింద జరిగిన అవకతవకలు గురించి ప్లానింగ్ బోర్డులో చర్చకు తీసుకువచ్చాము. ఆ సందర్భంగా ఒకరిద్దరిని సస్పెండు చేశారు. మైలారం గ్రామంలో పని చేయకముందే ముగ్గురికి బిల్లు చేసి డబ్బులు యివ్వడం జరిగింది. దాని మీద ఎంక్వయిరీ పెట్టడం జరిగింది. అరెస్టు చేస్తామని, 420 క్రింద కేసు పెడుతామని చెప్పడం జరిగింది. కాని యింతవరకు కేసు కాలేదు. అక్కడ ఒక పార్టీ మండలాధ్యక్షుడు రాజరెడ్డిగారు స్వయంగా డబ్బు స్వాహా చేస్తే ఆయన మీద కేసు పెట్టాలని ప్లానింగ్ బోర్డులో నిర్ణయం చేసినా యింతవరకు యాక్షన్ తీసుకోలేదు. అన్ని జిల్లాల్లో అవకతవకలు వున్నవి. ఎవరికి పక్షపాతం లేకుండా హౌస్ కమిటీని వేయండి, స్టేటు మొత్తానికి

చేస్తే ఎవరు డబ్బు దుర్వినియోగం చేశారనే విషయం బయటకు వచ్చే అవకాశం వుంటుంది, అధికారులు, అనధికారులు యిన్వాల్వ్ అయిన వారందరు బయటకు వచ్చే అవకాశం వుంటుంది. దయచేసి స్టేట్ మొత్తానికి కలిపి హౌస్ కమిటీని వేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

(శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, ఇటువంటి అవినీతికి సంబంధించినటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు వీటిని రాజకీయపరంగా ఆలోచించుకొంటున్నాము అనే అభిప్రాయం బైట ప్రజానీకానికి కలుగకుండా చూడవలసిన అవసరం మనమీద ఉంది. కలెక్టరుగారి రిపోర్టును మంత్రిగారు చదివినప్పుడు దానిలో ప్రయిమా ఫసీ కేసు ఉన్నట్లుగా అనిపిస్తున్నది. అందువల్ల ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు ఎవరైనా కాని దాని లోతుపాతులకు వెళ్ళి అర్థం చేసుకొనే ప్రయత్నం చేయడానికి ఈ సభకు అవకాశం కావాలి అనే దానిని ఎందుకు వ్యతిరేకించాలో నాకు అర్థం కావడం లేదు. ఈ సమస్యమీద శ్రీ రాజశేఖర రెడ్డిగారు క్లియర్‌గా ఒక విషయం చెప్పారు. 8 కిలో మీటర్ల దూరం ఉన్నటువంటి రోడ్డుకు 4½ సంవత్సరాల కాలంలో 20 లక్షల రూపాయిలు ఖర్చు అయిందని అంటున్నారు, ఖర్చు అయ్యే అవకాశం కూడా ఉంది. అక్కడ పెద్ద వాగు ఉండి పెద్ద కల్వర్టు కట్టి ఉంటే కావడానికి అవకాశం ఉంది. అసలు అక్కడ అంత అయ్యే అవకాశం ఉందో లేదో మనకు తెలియదు కనుక ఇటువంటి విషయాలు అక్కడ ఉన్నాయా లేవా, రోడ్డు వేశారా లేదా అని తెలుసుకునే బాధ్యత ఈ సభకు ఉంది. అందుచేత ఈ విషయాలు విచారించడానికి ప్రభుత్వం హౌస్ కమిటీకి అంగీకరించాలని నేను మా పార్టీ తరపున కోరుతున్నాను. 11-50 a.m

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—అధ్యక్షా, ఇప్పుడు ఈ హౌసులో దీనిమీద చర్చ జరుగుతున్నది. మినిష్టరుగారు చెప్పిన రిప్లయిలో వారు అనుమానాస్పదంగా వివరాలు ఇచ్చారు. ఈ రహదారి గురించి, ఇందిర కార్యక్రమాల గురించి, గౌరవనీయులైన సభ్యులు వివరాలు చెప్పారు. ఇప్పుడు హౌసుకు ఒకవిధమైన అనుమానం వచ్చింది. సందేహం కూడా కలుగుతున్నది. ఎందుకంటే గ్రామీణ ప్రాంతివపథకంలో ఖర్చు పెట్టిన కోట్లాది రూపాయలు ఏదైతే ఉందో అది ఈవిధంగా అనుమానాస్పదంగా కార్యక్రమాలు జరిగినట్లు స్పష్టంగా అర్థం అవుతున్నది. దుర్వినియోగం జరిగినట్లు కూడా అర్థం అవుతున్నది. కనుక ఇందులో సంపూర్ణంగా విచారణ జరిగితే బాగుంటుంది. దీనిమీద హౌసు కమిటీ వేయడానికి మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాము. మీరు అంగీకరించకపోతే మరీ అనుమానాలకు, సందేహాలకు చోటిస్తుంది. ఎటువంటి అనుమానాలకు, సందేహాలకు కావుతెరుడు. మీరు చిత్తశుద్ధి ఉంటే వెంటనే హౌసు కమిటీకి అంగీకరించాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, ఈ గ్రామీణ క్రాంతి పథకం నిధుల ఒక్క కడప జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగింది. నెల్లూరు జిల్లాలో 8 కోట్ల రూ. ల వైచిలుకు దుర్వినియోగం అయింది. అదిలాబాద్ జిల్లాలో, నల్గొండ జిల్లాలో ఈ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ క్రాంతి పథం క్రింద కోట్లాది రూపాయలు స్వాహా చేస్తున్నారు కనుక రాష్ట్ర మొత్తంగా ఉన్న ఈ అవకతవకలమీద, అనీతిమీద, భోంచేసినదానిమీద సమగ్ర విచారణ జరపడానికి హౌసు కమిటీ వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, హౌసు కమిటీని వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

شری محمد امان اللہ خان :۔ کڑپہ میں جو گرامینا کرانتھی پتاکم کے اسمیں ۳ لاکھ دوہزار کی جو بد عنوانیاں ہوئی ہیں اس تعلق سے سب ہی اپوزیشن پارٹی لیڈروں نے مطالبہ کر رکھے ہیں کہ اسمیں جو بد عنوانیاں ہوئے ہیں وہ سب چیزیں معلوم ہونے کیلئے ایک ہاوز کمیٹی بنائی جائے ۔ میں اور میری پارٹی کا بھی یہی مطالبہ ہے کہ ایک ہاوز کمیٹی بنائی جائے جو بھی بد عنوانیاں ہوئی ہیں وہ ہمارے سامنے آجائینگے ۔

శ్రీ మహమ్మద్ జానీ :—అధ్యక్షా, ఒక్క విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తాను. ఈ మధ్య గ్రామీణ క్రాంతి పథం నిధులు మున్సిపాలిటీలకు తరలించడం జరిగింది. నెల్లూరు జిల్లాలో నెల్లూరు మున్సిపాలిటీకి, గూడూరు మున్సిపాలిటీకి, కావలి మున్సిపాలిటీకి 8 కోట్ల రూపాయలు ఏ లెక్కన ఈ ప్రభుత్వం మంజూరు చేసిందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు (రాయచోటి) :—కడప దివిజనులలో జరిగినటు వంటి సమస్య గురించి ఈనాటి చర్చనీయాంశం. దానికి అన్ని జిల్లాలలో ఏదో జరిగిపోయిందని ఇప్పుడు ఇక్కడ చెబుతున్నారు. దీనిని ఖండించే అధికారం గౌరవ సభ్యులకు ఉంది. అవకతవకలు జరుగుతున్నాయని తెలిస్తే అక్కడ సబ్‌కమిటీ వేసుకొని పరిశీలించే అవకాశం శాసనసభ్యులకు ఉంది. స్టాండింగ్ బోర్డ్సుకు ఆ అవకాశం ఉంది. సబ్‌కమిటీలు వేసుకొని వర్క్సు ఇన్‌స్పెక్టు చేయడానికి అవకాశం ఉంది. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే, వెంటనే తెలిపితే డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ వేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎక్కడి నుంచి ఎవరు ఏ ఆక్షేపణ తెలుపకపోవడం ఈ నాడు ఈ సమస్య రాగానే మొత్తం ఏదో ప్రపంచం మునిగిపోయిందని మాట్లాడడం భావ్యం కాదని మరొకసారి వినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఇంటర్వెన్సు)

గౌరవసభ్యులు వరంగల్ విషయం చెప్పారు. అక్కడ ఎంక్వయిరీ చేయడం, ఇద్దరిని సస్పెండు చేయడం జరిగిందని గౌరవ సభ్యులు చెప్పారు. ప్రభుత్వం ఎక్కడా వెనుకాడే సమస్య లేదు. మా దృష్టికి తీసుకొనివచ్చిన ప్రతి విషయాన్ని తుణ్ణంగా విచారణ చేయిస్తాము. పొరపాటు ఏమి ఉన్నా, ఎవరిని అయినా, ఎంతటివారిని అయినా శిక్షిస్తాము, కనుక అటువంటి దానికి సబ్‌కమిటీ అక్కర లేదు. అయినా వర్క్సుకు సభా కమిటీ ఏమి చేస్తుంది. అది టెక్నికల్ మ్యాటర్. ఎస్. ఇ. విజిలెన్సును పంపించాము. అక్కడ రుజువు చేయమనండి, తప్పకుండా చర్య తీసుకుంటాము. అనవసరంగా సంబంధంలేని వ్యక్తులకు ఇన్‌వాల్వుమెంటు ఉందని—శాసన సభ్యులకు, ఎమ్.పి. లకు వాటాలు ఉన్నాయని చెప్పడం సమంజసం కాదు. కలెక్టరు రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎస్టిమేటెడ్ ప్రకారంగా పార్టు వర్క్సు జరిగాయని కలెక్టరు చెప్పారు. పూర్తి పనులు జరుగలేదు, పార్టు వర్క్సు జరిగాయి, వాటికి పార్టు పేమెంట్సు జరిగాయని ఆమె చెప్పారు. కాని వర్కు చేయకుండా పేమెంట్ జరుగలేదు. జరిగినట్లు ఆమె ఎక్కడా చెప్పలేదు. ఎస్. ఇ., విజిలెన్సు ఇప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాడు. కనుక అక్కడ వాస్తవాలు రుజువు చేయించమనండి, చర్యలు తీసుకోనడానికి మేము సిద్ధంగా ఉన్నాము ఇంకా కమిటీ ఎందుకు? ఎస్.ఇ, విజిలెన్సు, కలెక్టరు రిపోర్టును కూడా అనుమానం ఉంచే అప్పుడు ప్రభుత్వం చర్య తీసుకోకపోతే ప్రభుత్వాన్ని అడగమనండి. దీని మీద హౌసు కమిటీ ఎందుకు?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—మేము డబ్బులు తిన్నాము, తెలుగు దేశం శాసనసభ్యులం, పార్టు మెంటు సభ్యులం భాగం పంచుకున్నాము, కనుక దీనిలో విచారణ చేయడానికి అవకాశం లేదని మీరు చెబితే మేము నోరు మూసుకుంటాము. లక్షల, కోట్ల రూపాయలు భోంచేసి విచారణ అంచే వద్దని అంటారా?

(ఇంటరప్షన్స్)

మీరు భోం చేసారు, మీరు తిన్నారు, మేము రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము

శ్రీ ఎమ్. వాగిరెడ్డి :—మేము రుజువు చేస్తాము. మేము రుజువు చేయలేకపోతే మేము శాసన సభ్య సభ్యత్వానికి రాజీనామా చేస్తాము. దానిలో ఈ మంత్రులకు భాగం ఉంది, మీరు భోం చేశారు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—ఇంతకు ముందు అన్నిటికి జవాబు 12.00 noon కమిటీ వేశారు—వంద గజాలకు వేశారు—దీని మీద కూడా హౌస్సు కమిటీ వేయాలి.

Mr. Deputy Speaker :—The House is adjourned for Tea-break.

(The House, then adjourned at 12-01 p. m, for tea-break.)

The House re-assembled at 12-18 p. m.

(Mr. Deputy Speaker in the Chair)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నెక్స్ట్ ఐటము కాలింగు ఎటెన్షను నెం. 1..

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి :—యిందాకటి దాని మీద హౌస్ కమిటీ వేయమంటున్నాము. వారు తిన్నారు. అందులో అనుమానపడవలసిన అవసరం ఉంది....

(ఇంటరప్షన్స్)

డాక్టరు యం. వి. మైసూరారెడ్డి :—మీరు హౌస్ కమిటీని వేయాలి. మీకు చిత్తశుద్ధి ఉంటే హౌస్ కమిటీని వేస్తారు. మీ శీలాన్ని మీరు ప్రూవ్ చేసుకోవాలి. మీరు తిన్నారని మాకు బాగా అర్థము అవుతున్నది. మీరు హౌస్ కమిటీని వేయడానికి అంగీకరించాలి. ప్రతి చిన్న చిన్న దానికి హౌస్ కమిటీని వేస్తారు కాని దీనికి వేయరా ?

(Interruptions)

Mr. Deputy Speaker :—The Minister has already rejected.

డాక్టరు వై. యస్. రాజశేఖరరెడ్డి :—మీరు హౌస్ కమిటీని వేయండి. ప్రతి చిన్న దానికి వేస్తారు కాని యింత పెద్ద ఇస్యూకు మీరు హౌస్ కమిటీని వేయరా ? కోట్ల రూపాయలు భోజనము చేశారు, కేవలం యం. పి. గారు 40 లక్షల రూపాయలు భోజనము చేశారు. తెలుగు దేశం పార్టీలోకి వచ్చిన శ్రీ రామచంద్రయ్య గారు నాలుగైదు లక్షల దాకా ఆయన తిన్నారు....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—రాజశేఖరరెడ్డి గారు మీరు హౌస్ కమిటీని వేయమంటున్నారు. మీరు ప్రస్ చేసినా....ఇనిసిస్ట్ చేసినా పంచాయతీరాజ్ శాఖామాత్యులు హౌస్ కమిటిని వేయడానికి అంగీకరించలేదు.

డాక్టరు వై. ఎన్. రాజశేఖరరెడ్డి :—కాలూచీ పడి అందరు భోజనము చేశారు. ప్రతి దానికి హౌస్ కమిటీలు వేసినారు. కాని వారి దగ్గరకు వచ్చేటప్పటికి వారు హౌస్ కమిటీని వేయడానికి వెనుకాడుతున్నారు. యం.యల్.ఏ, యం.పి. లక్షల రూపాయలు కాజేసినారు. కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి, కలెక్టరు రిపోర్టు....

డాక్టరు యం. వి. మైసూరారెడ్డి :—మంత్రి గారు ప్లానింగు కమిటీలు జరిగినవని అందులో వర్క్సు శాంక్షన్ చేసి తీసుకున్నారని చెబుతున్నారు. మాకు తెలిసినంతవరకు ప్లానింగు కమిటీ సమావేశాలు జరిగినా అందులో మా పార్టీకి చెందినవారము ముగ్గురమే ఉన్నాము. వారి పార్టీకి చెందిన

వారు 8 మంది వారి వాళ్లే ఉన్నారు. వర్క్ శాంక్షన్ అయినవి. యస్. ఆర్. ఇ. పి., ఐ. ఆర్. డి. పి. క్రింద పనులు చేసినారు కాని క్రాంతి పథకము క్రింద ఒక వర్క్ కూడా జరగలేదు. కొత్తలో తోలుతారు. తరువాత దానిమీద ఎర్రమట్టి వేస్తారు. దానిమీద గుండు తిప్పుతారు. 10 శాతము వర్క్ కూడా జరుగలేదు. కోట్ల రూపాయలు కుంభకోణము జరిగింది. దీనిమీద హౌస్ కమిటీని వేయమంటే వేయడం లేదు. మీకు చిత్తశుద్ధి ఉంటే హౌస్ కమిటీని వేయండి. అన్ని పార్టీలవారు అడుగుతున్నారు. అయినా మీరు వెనుకకుపోతున్నారు. వారు ఎందుకు వెనుకకు పోతున్నారో అర్థము చేసుకోండి.

(ఇంటరప్షన్స్)

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—చీఫ్ విప్ నారాయణరావు గారు ఆదిలాబాదు జిల్లాలో తమ స్వంత నిధులతో ఆయన భోజనం చేసిన విషయం ఉంది. తోడు దొంగలుగా తిన్నారు. మీరు ప్రూవ్ చేసుకునే ధైర్యము ఉంటే, సాహసం ఉంటే రుజువు చేసుకునేందుకు ముందుకు రండి. మేము శాసన సభ్యులము మీ దృష్టికి తీసుకుని వచ్చినా కూడా మీరు ఏమీ చేయడం లేదు, బండరాముడు, చండశాసనుడు అని...

(ఇంటరప్షన్స్)

డాక్టరు యం. వి. మైసూరారెడ్డి :—ఆవినీతిని అంతము చేస్తామని అంటారు కదా. యిందులో ప్రయిమా ఫేసియా ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—హౌస్ కమిటీని వేయడానికి మంత్రి గారు రిజెక్ట్ చేయడం జరిగింది.

డా. యం. వి. మైసూరారెడ్డి :—డిపార్టుమెంటల్ ఎంక్వైరీ చేయించుతాను అంటున్నారు. మాకు న్యాయం కావాలి.

(ఇంటరప్షన్స్)

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి :—న్యాయం కావాలి, న్యాయం కావాలి, జస్టిస్ కావాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నెక్స్ట్ ఐటము కాలింగు ఎటెన్షను....

శ్రీ ఎం. వాగిరెడ్డి :—దీని మీద న్యాయ విచారణ జరగాలి, హౌస్ కమిటీని వేయండి. అన్యాయం జరిగిపోయింది. ఒక కోటి రూపాయలు దాకా దుర్వినియోగం జరిగింది. తెలుగుదేశం పార్టీ వారు భోజనము చేశారు. హౌస్

కమిటీని వేయండి. రుజువు చేయడానికి సిద్ధముగా ఉన్నాము. దమ్ములుంటే హౌస్ కమిటిని వేయండి. మీ కీలాన్ని నిరూపించుకోండి, యిప్పటికైనా ధైర్యము ఉంటే, దమ్ము ఉంటే....

Sri. C. Ramachandraiah (Cuddapah) :—Sir, certain allegations are levelled against me during my absence. I am prepared to face any enquiry. They are all base-less. Are they going to resign, if they are not proved.

Dr. Y.S. Rajasekhara Reddy :—Yes.

Sri M. Nagi Reddy.—Yes.

Dr. Y. S. Rajasekhara Reddy ;—Point of order, Sir.

Sri C. Ramachandraiah :—They are false allegations. ఎంక్వైరీ జరిగితే వాళ్ళు ఆఁదరూ అందుకు ప్రిపేరు అవుతారా ? నోటికి వచ్చినట్లు మాట్లాడకండి. అర్థముపర్థము లేకుండా మాట్లాడకండి. దేనికైనా హద్దుపద్దు ఉండాలి.

(ఇంటరప్షన్స్)

యిది మీ యిల్లు కాదు. యిష్టము వచ్చినట్లు ఎగిరితే హౌస్ కమిటీ వేయమంటే ఈల్డ్ కాదు....

(At this stage, Sri M. Nagi Reddy, handed over a blank signed letter stating that it was his resignation letter to the Dy. Speaker.)

డాక్టరు వై. యస్. రాజశేఖరరెడ్డి :—కేబినెట్ జాయింటు రెస్పాన్సి బులిటీ జాయంటు రెస్పాన్సిబులిటీ అన్నప్పుడు కేబినెట్ సభ్యులు అయినప్పుడు..

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. వెంకటపతి :—నేను వరద ప్రాంతాలలో స్కూలు ఫీజులు వసూలు చేయడం గురించి కాలింగు ఎటెన్షను యిచ్చాను. యిది యివ్వాళ పోస్టు చేశారు. యిది యివ్వాళ వస్తుందా ? నా కాలింగు ఎటెన్షను విషయంలో మంత్రిగారిని రిప్లయి యివ్వమనండి. యిది ఏమీ తెలదండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నేను ఎన్నెండో ప్రకారమే చెప్పుతున్నాము.

డాక్టరు వై. యస్. రాజశేఖర రెడ్డి :—కేబినెట్ జాయంటు రెస్పాన్సి బులిటీ. కేబినెట్ సభ్యులు యిద్దరి విషయంలో మేము చాలెంజ్ యిచ్చాము. ఆ చాలెంజ్‌ను వారు చాలెంజ్‌గా తీసుకుని దీనిని రుజువు చేయమనండి. మేము రుజువు చేయలేకపోతే మా శాసనసభ్యులు రాజీనామా చేస్తారని ఒప్పుకున్నారు.

వారుకూడా రుజువు అయితే రాజీనామా చేస్తామని ఒప్పుకోవాలి. దీనికి సంబంధించిన మంత్రిగారు హౌస్ కమిటీ వేయకుండా వెనుకకు పోతున్నారని కేబినెట్ జాయంటు రెస్పాన్సిబులిటీ కనుక కేబినెట్ సభ్యులు యిద్దరు....

Sri P. Siva Reddy :—The constitution of the House Committee is at the discretion of the concerned Minister.

డాక్టర్. వై.యస్. రాజశేఖరరెడ్డి :—ఒక మినిష్టరు యింకొక మినిష్టరు విషయంలో రెస్పాన్సిబులిటీ తీసుకుని యిక్కడ అన్సరు చేస్తూ ఉంటారు. అటువంటిది మేము యిద్దరు కేబినెట్ మినిష్టర్సు చాలెంజ్ చేస్తే మేము రుజువు చేయలేకపోతే రాజీనామా చేయడానికి ఒప్పుకున్నప్పుడు ఈ ప్రభుత్వము ఎందుకు వెనుకబడుతూంది అని నేను నిలదీస్తున్నా ఈ ప్రభుత్వాన్ని.

శ్రీ సి. రామచంద్రయ్య :—మా కానిస్టిట్యూయన్సీ అర్బన్ ఏరియా. రాతివలకలు—పనులు సోగవు..శ్రీ పాలకొండరాయుడు అటు నుంచి యిటు వచ్చారు. వారి మీద ఎలిగేషన్సు చేశారు. మొదట అలే వున్నారు. పొలిటికల్‌గా వారికి వీరికి ఏదో ఉంటే—మధ్యలో పొలిటికల్‌గా నన్ను ఎందుకు లాగుతారు. అది మీలో మీరు చూసుకోండి.

డాక్టరు వై. యస్. రాజశేఖరరెడ్డి :—అయన కానిస్టిట్యూయన్సీలో మూడు మండలాలు ఉన్నాయి. ఏదో పొరపాటు వలన 1985 మరల వచ్చారు. యిప్పుడు వారు అంతా మంత్రులయ్యారు.....

శ్రీ సి. రామచంద్రయ్య :—మీ పార్టీలో ఉన్నప్పుడు శ్రీ పాలకొండ రాయుడును నెత్తి మీద పెట్టుకున్నారు. నెత్తి మీద ఎక్కించుకుని పూజ చేసుకున్నారు....

మినిస్టర్ డిప్యూటీ స్పీకరు :—ప్రతిపక్ష సభ్యులూ.....హౌస్ కమిటీ విషయంలో మంత్రిగారు వేయడానికి రిజెక్టు చేసినారు, ఎజెండా ప్రకారం నెక్స్ట్ ఐటము కాలింగు ఎటెన్షను తీసుకుంటున్నాను...

శ్రీ యం. కాగారెడ్డి :—డిప్యూటీ స్పీకరు గారూ.....ఈ కేసులో క్లియర్ క్లియరుగా ఎలిగేషను పెట్టబడింది. కొంతమంది సభ్యులు ఫేక్‌గా మాట్లాడడం జరిగింది. ఈ విషయంలో క్లియరు క్లియరుగా చార్జెస్ పెట్టడం జరిగింది. ఆ చార్జెస్ కనుక ప్రూవ్ కాకపోతే గౌరవ శాసనసభ్యులు తాము రాజీనామా చేస్తామని మొదటనే వేపరు మీద సంతకం చేసి యివ్వడం జరిగింది. ప్రభుత్వానికి యిది గోల్డెన్ అపర్చ్యునిటీ. ప్రభుత్వము మీద మీరు పెట్టిన చార్జెస్ నిజం కావు. రుజువు చేయడానికి హౌస్ కమిటీని వేస్తున్నామని ముందుకు రావాలి. హౌస్ కమిటీని వేయాలని ప్రతిపక్ష సభ్యులు అందరూ చెప్పడం జరిగింది. మీరు హౌస్ కమిటీని వేయకపోతే చేసిన చార్జెస్ మీరు నిజం అని ఒప్పుకున్నట్లుగా అనుకోవాలి, అది మీరు ఒప్పుకోవాలి. లేదా హౌస్ కమిటీని

30 p.m. ఒప్పుకోవాలి. రెండింటిలో ఏదో ఒకటి మీరు ఒప్పుకోవాలి. కాబట్టి ఇది మీ మీద ఇంటరెస్టుతోనే చెబుతున్నాను. ఇది పెద్ద విషయం కాదు. హౌస్ కమిటీకి ఒప్పుకోమని కోరుతున్నాను. లేకపోతే, బయట వున్న ప్రపంచానికి నిజమే వుండవచ్చునేమోనని అందువల్ల నే హౌస్ కమిటీకి ఒప్పుకోలేదని అనుకొంటారు. వాస్తవంగా కరప్ట్ క్లియర్‌గా బయట పడుతుంది.

(శ్రీ కె. రామచంద్రరావు :—ఇప్పటికే పలుసారులు సుస్పష్టం చేయడం జరిగింది. ప్లానింగ్ బోర్డు శాంక్షన్ చేసిన వర్క్సునకే ఆర్డర్సు యివ్వడం జరిగింది. ఆర్డర్సు యిచ్చిన వర్క్సునే ఎంటరెస్ట్ చేయడం జరిగింది. ఎంటరెస్ట్ చేసిన పనులే పూర్తి చేయడం జరిగింది. కనుక వర్క్సు అయినంతవరకు పేమెంట్ చేయడం జరిగింది. కాబట్టి అవి చేయలేదని.....

(ఇంటరప్షన్స్)

పలువురు సభ్యులు—లేదు—లేదు—చేయలేదు—చేయలేదు....

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—మీకు దమ్ముంటే హౌసు కమిటీని వేయండి.

(శ్రీ కె. రామచంద్రరావు :—హౌస్ కమిటి విషయం గతములో చెప్పాను. ఇపుడు కూడా చెబుతాను. సభ్యులకు గత సంవత్సరం నుండి కార్యక్రమాలు జరుగుతూ వుంటే అనుమానాలు రాలేదు. రేప తేదీన మాత్రమే జ్ఞానోదయం అయింది. రేప తేదీన రెప్రజెంటేషన్ రాగానే కలెక్టరును ఎంక్వయిరీ చేయమని అన్నాము. 30 తేదీ వరకు రిపోర్టు తెప్పించాము. దానితో సంతృప్తి చెందకుండా ఎస్.ఇ. విజిలెన్సుకు పంపించాము. He is inspecting there. ఇంత సత్వరంగా సరియైన సమయంలో చర్య తీసుకొన్నందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసింది పోయి, బాధ్యులైన వారిని తప్పకుండా శిక్షిస్తామని ఒకవైపు సభలో మీరు ఇస్తున్న తరుణములో సభా కమిటి కావలెనని కోరడం అది రాజకీయ ఉద్దేశముతో అనడంతప్ప యింకొకటి కాదని.....

(ఇంటరప్షన్స్)

రేప తేదీన శాసన సభ్యుల నుండి వినతి పత్రము రాగానే వారము రోజులలో ఎంక్వయిరీ రిపోర్టు 30 తేదీన కలెక్టరు నుండి తెప్పించాము.

(ఇంటరప్షన్స్)

దాని రికార్డ్సు సీజ్ చేయించాము. ఎస్. ఇ. విజిలెన్స్‌కు పంపించాము. అవకతవకలు లేవని వారన్నారు. ఆ సందర్భములో హౌస్ కమిటీని వేయక పోవడం రాజకీయ దురుద్దేశము కాదు. ఈ విషయంలో సాంకేతికపరమైన సమస్య ఇది. దీన్ని తుణ్ణంగా విచారణ చేయిస్తాము. అది కాకపోతే ఇంకా అవసరమని అనుకొంటే ఎవరినయినా ఆఫీసరును వేసి సభ్యులను తృప్తిపరచి,

వాస్తవాలను అక్కడ రుజువు చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మరొకసారి సభా ముఖంగా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి హౌస్ కమిటీ అవసరం లేదని ప్రభుత్వము భావిస్తున్నదని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Dy. Speaker :— The request for House Committee is rejected.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—ఏ అధికారి అయితే కోటి రూపాయలకు పైన బిల్లులు యిచ్చారో అటువంటి అధికారికి ప్రమోషన్ యిచ్చారు. బాగా తెలుగుదేశం వాళ్లకు బిల్లులిచ్చారు. వీరు బాగా భోజనం చేశాడు. వారిని భోజనము చేయడానికి బాగా అవకాశం యిచ్చారు. అటువంటి రాజ్యములో, అటువంటి అధికారులతో ఎంక్వయిరీ చేయిస్తామంటే ఎక్కడ నమ్ముతాము? మూడు నెలల క్రితమే ఒక కంప్లయింట్ ఇస్తే, దానిపైన విజిలెన్స్ ఆఫీసరు వచ్చి ఎంక్వయిరీ చేస్తే అతనికి ఎక్కడా రోడ్లు కనిపించ లేదు. అటువంటి విజిలెన్స్ ఆఫీసరును గెస్టు హౌస్‌కు తీసుకొనిపోయి ఈ కాంట్రాక్టర్స్ ఇంజనీర్స్ కలిసి 77 వేల రూపాయలు యిచ్చి, మానేజ్ చేసి, వారు ఆయన నోరు మూయించి యింటికి పంపారు. అటువంటి పరిస్థితులలో ఈ ఇంజనీర్లను, అధికారులను ఏ విధంగా నమ్మాలి? ఎట్టి పరిస్థితులలోమా హౌస్ కమిటీని వేస్తేనే న్యాయం జరుగుతుందనే ఉద్దేశములో ఉన్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రాజశేఖర రెడ్డిగారు, హౌస్ కమిటీ విషయం రిజెక్ట్ చేయడం జరిగింది. ఇక చర్చ అనవసరం.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— డబ్బు తినడానికి వాళ్ళబ్బ సొత్తా అది? లేక వాళ్ల బాబు సొత్తా? కోట్ల రూపాయలు తింటే.....

శ్రీ పి. వెంకటపతి :— ఇక్కడ ఈ సభను రెండు వైపులనుండి గందర గోళం చేయడం న్యాయం కాదు. హౌస్ కమిటీని వేయడానికి అంగీకరించక పోవడం, తప్పును అంగీకరించినట్లేనని వారంటున్నారు. మరొకవైపు అటువంటి హౌస్ కమిటీని వేసినా హైకోర్టుకు వెళ్ళి కోర్టులో రద్దుచేసుకోవడానికి ప్రయత్నం చేసినా తప్పును అంగీకరించినట్లేనని మా అభిప్రాయం. ... (యింటరప్షన్స్)... కనుక అజెండాలో వున్న విద్యార్థుల సమస్య మీదకు సభను తీసుకొని రావలెనని మనవి చేస్తున్నాను.

(యింటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, పాయింట్ ఆర్డర్ రెయిజ్ చేస్తున్నాను. ఈ సభలో ఈ యొక్క ప్రొసీడింగ్సు ఎట్లా జరుగుతాయో మేము చూస్తూ వినుకుంటూ వుండాలా? లేక మేము పార్టిసిపేట్ చేయవలసిన అవసరం ఉందా లేదా? ఇక్కడ వాదం - ప్రతివాదం వుంది. ఏదయినా చెప్పేదానికి అవకాశమే

లేదు. ఈ పాంప్రదాయం బాగా లేదు. ఈ ఇష్యూ మీద ప్రతిపక్ష సభ్యులందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి, హౌస్ కమిటీని వేయమని మంత్రిగారిని అడగడం జరిగింది. శ్రీనివాసులు రెడ్డిగారు అనేకసార్లు ఈ సభలో చెప్పారు. ఏమంచే, ఈ సభలో ఏ విషయం వచ్చినా ప్రభుత్వము వెనకాడదు. సభను ఆర్డరులో పెట్టాలంచే హౌస్ కమిటీని వేయాలి. ఎందుకనగా చిన్న చిన్న విషయాలపై మీరు సభా కమిటీని ప్రకటించారు. ఇందులో చాలా పెద్ద కుంభకోణం ఉందని ఛాలెంజి చేస్తూ, సభ్యత్వానికి రాజీనామా చేయడానికి రాజీనామాను కూడా తయారు చేశారు. ఇంతగా ఛాలెంజి చేసినప్పుడు ఇది ప్రభుత్వానికి మంచి అవకాశం. సభా కమిటీని వేస్తే ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందని, నిజాయితీ వుందని ప్రజలు తెలుసుకుంటారు. ఇటువంటి మంచి అవకాశాన్ని జారవిడువ కూడదు. సభ్యులు రాజీనామా యివ్వడానికి ముందుకు వచ్చినారు. మీరు వేయకపోతే ప్రభుత్వము మీద ఇంకా అనుమానాలు వస్తాయి. మంత్రిగారి మీద చార్జి వుంది. కమిటీని వేయకపోతే ప్రభుత్వము అప్రతిష్టపాలవుతుందని మనవి చేస్తున్నాను. ఆ అప్రతిష్ట నుండి మిమ్ములను మీరు రక్షించుకోడానికి, ఈ సభను సక్రమంగా నడవడానికి వెంటనే తమరు ఇన్వాల్వయి హౌస్ కమిటీని వేయండి. ఒకవేళ కడప వరకే పరిమితమవడానికి ఇష్టము లేకపోతే ఇంకా విస్తారంగా రాష్ట్ర వ్యాప్తంగా క్రాంతి పథంలో మీరు ఎంక్వయిరీ చేయడానికి హౌస్ కమిటిని వేయడం అత్యావశ్యకమని మనవిచేస్తున్నాను. డిలే చేయవద్దు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—ఆ సబ్జెక్టు అయిపోయింది. రిజెక్టు చేయడం కూడా జరిగింది.

శ్రీ ఎం. భాగారెడ్డి :—ఇది డిసైడ్ చేయాలి ముందు. ఛార్జెస్ ఒప్పుకుంటామంటే మాకు అభ్యంతరమేమి లేదు. ఒప్పుకుంటున్నారా? శివారెడ్డి గారు ఛాలెంజి చేశారు. రామచంద్రయ్య గారు ఒప్పుకున్నారు. ఇక్కడున్న వారు రాజీనామా ఇస్తామని ఒప్పుకున్నారు. ఇంత స్టేజికి వచ్చిన తరువాత గౌరవ. మంత్రిగారు ఏమి చెప్పకపోతే [illegible] ఇక్కడ వాళ్లు ఒప్పుకుంటున్నారు. ఇక్కడ వీళ్లు ఒప్పుకుంటున్నారు. మరి మంత్రిగారు . .

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— మంత్రిగారు రిప్లయి కూడా యివ్వడం జరిగింది. హౌస్ కమిటి రిజెక్టెడ్.

(ఇంటరప్షన్స్)

12-40 p.m. హౌసు కమిటీని రిజెక్టు చేశారు. ఇప్పుడు ఎజెండాలో తరువాత ఐటమ్ కాల్ అటెన్షన్సు.

(పలువురు సభ్యులు లేచి నిలబడి ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు.)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— సభను 15 నిమిషాలు వాయిదా వేస్తున్నాను.

(12-48 గం.లకు సభ వాయిదా పడినది.)

The House Re-assembled at 1-00 P.M.

(Mr. Speaker in the Chair.)

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:—ఇంతకుముందే 304 సబ్జక్టు మీద హౌస్ కమిటీని వేయమని కోరాము.

(శ్రీ) నాయని నరసింహారెడ్డి:—అధ్యక్షా, పంచాయతి రాజ్ శాఖా మంత్రి రామచంద్రయ్య గారు రిప్లయి యిచ్చినపుడు కలక్టరు రిపోర్టులో గ్రామీణ క్రాంతి పథం అమలులో జరిగిన అవకతవకల మీద కలక్టరు గారి రిపోర్టులో ప్రయిమా ఫేసి కేసు ఉన్నట్లు చెప్పారు. అదే సందర్భంలో నాగిరెడ్డి గారు, మైసూరారెడ్డిగారు, రాజశేఖరరెడ్డి గారు అవకతవకలు జరగలేదని ప్రూవ్ అయితే తాము రాజీనామా చేస్తామన్నారు. అందువల్ల యిందులో నిజానిజాలు బయటపడడానికి ప్రతిపక్షాలవారము అందరమూ కలిసి హౌస్ కమిటీని వేయవలసిందిగా కోరాము. ఈ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత యిక్కడ హౌస్ కమిటీలు చాలా వాటిమీద వేయడం జరిగింది. ఇపుడు యీ కేసులో మంత్రులూ, ఎం.ఎల్.ఏ. లు కూడా ఉన్నారని అంటున్నారు కాబట్టి నిజానిజాలు బయటపడడానికి ఒక హౌస్ కమిటీని వేసి ప్రొసీడ్ అయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Sri C. Ramachandraiah:—When I was not in the House certain allegations were levelled, which are totally false. I request that they may be expunged.

Mr. Speaker:—I will go through the record and if there is anything objectionable, I will expunge.

Sri D. K. Samarasimha Reddy:—The point is simple. We have made out a case as there has been misappropriation and mis-utilisation of funds and used for party purposes.

The report of Collector also prima facie supports our allegation. Almost all the Opposition Parties have asked for a House Committee to find out the truth. Do you want to shelter those who have swindeled crores. I hope wiser counsel will prevail and House Committee will be appointed.

(శ్రీ) పి.వి. కృష్ణారావు (కొవ్వూరు):—స్పీకర్ సర్, ఇంతకుముందు కూడా వెంగళరావుగారి ఎపార్టుమెంట్సు విషయంలో హౌస్ కమిటీని వేశారు. దానికి హైకోర్టు స్టే యిచ్చినది. ఇపుడు హౌస్ కమిటీ వేస్తే మరల హైకోర్టు స్టే యివ్వవచ్చును. ఇంతకు పూర్వమే చాలా హౌస్ కమిటీలు వేసారు. హౌస్ కమిటీలలో వేయడానికి యింకా యిక్కడ సభ్యులు ఖాళీగా ఉన్నారా?

Sri A. Dharma Rao :—The High Court has passed order against a thing which has not come into existence, the House Committee has not yet been constituted.

మిష్టర్ స్పీకర్ :—హైకోర్టులో జడ్జిని మిస్‌లీడ్ చేసారు కదా ?

Sri D.K. Samarasmha Reddy :—Honourable Speaker has made a very valid point. The Judge was mislead. This House was also mislead saying the matter is subjudice whereas .....

(Interruptions)

Mr. Speaker :—I will not allow further discussion.

(శ్రీ) వి. (శ్రీ)రాములు:—అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మేము ఎంక్వయిరీ చేయించాము. మైదరం గ్రామంలో కూడా యీ క్రాంతి పథం ప్రోగ్రాము క్రింద మిస్‌అప్రొప్రియేషన్ జరిగింది. 12,000 రూపాయలు ఒక పార్టీ కార్యకర్త తింటే దానిమీద కేసు పెట్టలేదు. అతనినుంచి యీ వసూలు చేయలేదు. మొత్తం రాష్ట్రంలో యీ పథకం అమలు విషయంలో ఒక హౌస్ కమిటీని ఎందుకు వెయ్యరు?

డాక్టర్ ఎం.వి. కృష్ణారావు(ఇచ్ఛాపురం):-గ్రామీణ క్రాంతిపథం అనే పథకం మొత్తం రాష్ట్రం అంతటా కౌన్స్ తప్పించి అమలు జరిగింది. గౌరవనీయులైన శాసనసభ్యులు ఒక జిల్లాలో అమలు జరిగిన విషయంమీద హౌస్ కమిటీని వేయమని అడగడం మంచిది కాదు. ఇపుడు ఈ కేసులో ఒక ఆఫీసరుచేత
1-10 p. m ఎంక్వయిరీ చేయించి ఎవరయినా తప్పుచేసివుంటే వారిని రిమూవ్ చేయవచ్చును.

(శ్రీ) టి. పెంచలయ్య (కోడూరు):—అధ్యక్షా, ఈ ఇస్యూ గురించి గౌరవ సభ్యులు జిల్లా ప్రజా పరిషత్ మీటింగ్‌లో రైజ్ చేయడం జరిగింది. ఈ విషయంలో ఆ రోజే ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసారు. దీనిలో ఏమైనా మిస్‌యూజ్ జరిగిందా లేక ఈ ఫండ్స్‌ను వేరే రకంగా యుటిలైజ్ చేసారా అన్నది చూడడానికి కడప జిల్లాపరిషత్, మండల ప్రజాపరిషత్తుల అధ్యక్షులను కూడా సభ్యులుగా వేసి కమిటీని ఏర్పాటుచేసారు. వాళ్ళు విచారణ జరిపాక ఏదైనా తప్పు జరిగివుంటే సభకు తెలియ జేస్తారు కదా. మళ్ళీ ఇప్పుడు హౌస్ కమిటీ వేయడం ఎందుకు? ఒక కమిటీ వుండగా మళ్ళీ ఇంకో కమిటీని ఏర్పాటు చేయడమనేది భావ్యం కాదని నా అభిప్రాయంగా చెపుతున్నాను.

డా. యం. వి. మైసూరారెడ్డి:—నల్లూరు మండలంలో ఒక పని జరగవలసి వుండగా పని చేయక డబ్బు చేసుకొన్నారనే ఎలిగేషన్ ప్లానింగ్ బోర్డులో రెయిజ్ చేయబడింది. ఆ వర్క్ జరిగిందా లేదా చూడమ్మని ఇద్దరు ముగ్గురు ఎం. ఎల్. ఏ. లకు చెప్పారు, అంతేకాని కమిటీని వేయలేదు. ఇక ఆ వర్క్ జరిగిందో లేదో వెళ్ళి చూడడానికి ఎం. ఎల్. ఏ. లను ఆఫీసర్లు తీసుకువెళ్ళలేదు.

అలాంటప్పుడు అక్కడ కమిటీ వుందని చెప్పడం అందువల్ల హౌజ్ కమిటీ అవసరం లేదనడం సభను తప్పుద్రోవ పట్టించడమే అవుతుంది. కడపలోని రాయచోటిలోనూ, వల్లూరు మండలంలోనూ అక్రమాలు జరుగుతున్నాయి, అలాగే రాష్ట్రమంతటా జరుగుతున్నాయని చెపుతున్నాము హౌస్ కమిటీని వేయండి. మేము ప్రూవ్ చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—హౌజ్ కమిటీని వేయడానికి సందేహించవలసిన అవసరం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఒకచోట తప్పు జరిగిందని చెపుతున్నప్పుడు ఆ తప్పు జరిగిందా లేదా తెలుసుకొనడానికి హౌస్ కమిటీ వేసేందుకు ఎందుకు వెనకాముందు అడడం ఎందుకో అది కొన్ని అనుమానాలకు దారితీస్తుంది తప్ప దానివల్ల ప్రయోజనం కలగదు. మొత్తం జిల్లాలో జరిగింది అంటున్నాము. భయపడవలసిన అవసరం ఏమిటి? హౌజ్ కమిటీని వేయండి. ఎక్కువచోట్ల ఇలా జరగకపోతే ఒకటి, రెండు సిట్టింగ్స్‌లోనే విచారణ పూర్తి అవుతుంది. దానిమీద ఎందుకు ఇంత పట్టుదల? ఇదివరకు చిన్న కమిటీవేసినా హౌజ్ కమిటీ వేస్తే తప్పు అని నేను అనుకోవడంలేదు.

(అంతరాయము)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ప్రతి సందర్భంలోనూ ఈ సెషన్‌లో హౌస్ కమిటీలు వేయాలనే వాతావరణం రావడమే ఒక రకమైన దురదృష్టకరమైన పరిస్థితిగా నేను భావిస్తున్నాను. సహజంగా చిన్న సమస్య వచ్చినా, పెద్ద సమస్య వచ్చినా ఒక ప్రశ్నగానీ, కాల్ ఎటెన్షన్, నోటీసుగానీ, ఇతర నోటీసులుగానీ ప్రభుత్వానికి చేరగానే మంత్రులుగానీ, ముఖ్యమంత్రిగానీ చురుకుదనంతో వ్యవహరించి సమాధానం ఇచ్చేటప్పుడే దానిపై కఠినమైన చర్య తీసుకొన్నట్లుగా రుజువు అయిందని గౌరవ సభ్యులకు అర్థమయ్యే పద్ధతిలో వ్యవహరించినట్లయితే అనేక సందర్భాలలో హౌస్ కమిటీలు వేయడం గురించి, విచారణ జరిపించడం గురించి పట్టుపట్టవలసిన పరిస్థితి రాదు. మన బ్యూరోక్రసీ, మన యంత్రాంగం క్రింద వున్న ఇంజనీరింగ్ స్టాఫ్‌గానీ, కాంట్రాక్టర్స్ గానీ, మధ్యదళారులుగానీ ఎంతగా పెచ్చరిల్లిపోతున్నారంటే ప్రభుత్వం నిర్మాణ కార్యక్రమం గానీ, మరే కార్యక్రమాలు గానీ చేపట్టి డబ్బు ఖర్చు పెడితే అందులో 40 శాతమో, 50 శాతమో—అంత ఎక్కువగా జేబులు నింపుకోవచ్చు అనేది గేరేంటీగా అందరికీ నిర్ధారణ అయిపోయింది. మీకు తెలుసు, గ్రామీణ క్రాంతి పథకం ప్రారంభించినప్పుడు ముఖ్యమంత్రిగారిని ప్రోత్సహించిన వాళ్లలో నేనుకూడా ఒకన్ని. రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం వివరమైన పరిశీలన లేకుండా అర్జంటుగా తీర్మానంచేసి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయిస్తే, అందుకు కోట్ల రూపాయల డబ్బు కేటాయిస్తే ఈ విధంగా జరుగుతోంది. కడప జిల్లా విషయం నాకు తెలియదు, ఇప్పుడే వింటున్నాను. కాని మొదక్ జిల్లాలోనూ, ఇంకా అనేక జిల్లాలోనూ అధికారులు, పార్టీ క్రింద వున్న అధికారులు డబ్బు దుర్వినియోగం చేసే పద్ధతిలోకి దిగజారినట్టు తెలిసింది.

ప్రభుత్వం దీనిపై చేసిన పరిశీలన, తీసుకొన్న కఠినమైన చర్యలు మా దృష్టికి వస్తే ఈ వేళ హౌస్ కమిటీ కొరకు ఇంతగా పట్టుపట్టవలసిన పరిస్థితి ఉండేది కాదు. దురదృష్టవశాత్తూ ఈ సమస్యపైనే కాదు, మిగతా సమస్యలపై కూడా ఇదే విధంగా పట్టుపట్టవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వంవారు ఇప్పుడు దీనిని ఒక పార్టీ సమస్యగా తీసుకొంటే చాలా దురదృష్టకరం. ఇది తెలుగుదేశం పార్టీ సమస్యకాదు; ముఖ్యమంత్రిగారి సమస్య కాదు, దీని వెనుక సంఘ వ్యతిరేకశక్తులు-ప్రజల ధనాన్ని కొల్లగొట్టే దుర్మార్గుల దురాశ బాగా ఇమిడి ఉన్నది. దీనిని మీరు కప్పిపుచ్చాలనే పద్ధతిలో ఎందుకు వ్యవహరిస్తారు? ఈ రోజు సభా సంఘాన్ని వేయడానికి మీరు వ్యతిరేకిస్తే కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగితే దానిని తెలుగుదేశం ప్రభుత్వం మీద్దు చేస్తోందన్న అపవాదు మీకు వస్తుంది. సభా సంఘాన్ని వేస్తే మీ ప్రిస్టేజ్ పోదు. ఏ నాయకుడి పేరు పెట్టి కూడా మేము చెప్పడం లేదు. మీ పార్టీకి కూడా సంబంధం లేకపోవచ్చు, కాని ఇది జరిగిపోతున్నది. అందువల్ల కాంగ్రెస్ వారు ఏదో అడిగారనీ, వాళ్లకు ప్రిస్టేజ్ వస్తుందనీ రాజకీయాలకు ముడిపెట్టవద్దు లంచగొండితనం విచ్చలవిడిగా పెరిగిపోతున్నది. అందువల్ల ఈ లంచగొండి విశృంఖలత్వాన్ని అరికట్టాలంటే, దానిని కొమ్ములు పట్టి నిలదీయాలంటే మీరూ, మేమూ అందరం కలిసి ఎదిరించవలసిన అవసరం ఉంది. ఆ సందర్భంలో సభా సంఘం ఏర్పాటు చేయడమన్నది ప్రారంభం మాత్రమే దీనితో సమస్య పరిష్కారం కాదు. కాని ఎంతమేరకు దుర్వినియోగం జరిగిందో ఎన్ని తిల్లాలలో జరిగిందో అన్న విషయం తెలుస్తుంది. కాబట్టి సభా సంఘాన్ని వేసి ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనాలి. మీరే సభాసంఘాన్ని వేయవచ్చు ప్రభుత్వం ఒప్పుకోవాలనే నిబంధన కూడా ఏమీలేదు. ప్రభుత్వం వారిని మీరు కన్‌సల్టు చేయండి, చేయకపోండి, కాని సమస్య యొక్క లోతుపాతులను తెలుసుకొనడానికి, శాసన సభా గౌరవాన్ని కాపాడడానికి రాజనీతిని చక్కగా నడపడానికి సభా సంఘాన్ని వేస్తే తప్ప పరిష్కారం కాదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—I will take a decision and announce it.

శ్రీ కాయని నరసింహారెడ్డి :—ఎప్పుడు చేస్తారు.

మిస్టర్ స్పీకర్ :—నా మీద వదిలిపెట్టండి, చెప్పుతాను

As far as my Ruling on High Court stay-order is concerned I will give it tomorrow. All the Calling Attention Notice stand postponed.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Mr. Speaker:—All the Papers are deemed to have been laid and all the Reports placed on the Table of the House. 1-20 p.m.

They are :—

Commission of Inquiry Report:

Copy of the Commission of Inquiry Report on the death of Sri David Raju while in Police custody in I-Town Police Station Khammam on 23-9-1985 together with the memorandum of action taken thereon, as required under sub-section (4) of section 3 of Commission of Inquiry Act, 1952.

Annual Report (1983-84) of the A. P. Pollution Control Board:

Copy of the Annual Report. (1983-84) of the Andhra Pradesh Pollution Control Board, as required under section 39 (2) of Water (Prevention and Control of Pollution) Act, 1974.

Audit Report (1977-78)of A. P. State Board for the Prevention and Control of Water Pollution:

Copy of Audit Report for 1977-78 of Andhra Pradesh State Board for Prevention and Control of Water Pollution and Audit Report for 1978-79 of Andhra Pradesh Pollution Control Board, as required under Section 40 (7) of Water (Prevention and Control of Pollution) Act, 1974.

Consolidated Accounts and the Review of Audit Report of Panchayat Samithis and Zilla Parishads (1981-82):

Copy of the Consolidated Accounts and the Review of the Audit Reports of Panchayat Samithis and Zilla Parishads for the year 1981-82 as required under section 36 (4) read with section 65 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishadsh and Zilla Abhivrudni Sameeksha Mandals Act, 1986.

A. P. Legislature Members (Provision of Phones) Rules, 1974:

Copy of Amendments to the Andhra Pradesh State Legislature Members (Provision of Telephones) Rules, 1974, issued in G. O.Ms. No. 23, Legislature (M. S.) Secretariat, dated 6-7-1987, as required under sub-section (3) of section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953.

A. P. Educational Institutions (Admission of Students into Colleges of Physical Education.)

Copy of the Andhra Pradesh Educational Institutions Admission of students in Colleges of Physical Education) Rules, 1986 issued in G. O. Ms. No. 563, Ed. (Rules) dated 17-11-1986 as required under sub-section (2) of section 15 of the Andhra Pradesh Educational Institution (Regulation of Admission and Prohibition of Capitation Fees) Act, 1983.

A. P. Educational Institutions (Establishment, Recognition, Administration and Control of Institutions of Higher Education):

Copy of the Andhra Pradesh Educational Institutions (Establishment, Recognition, Administration and Control of Institutions of Higher Education) Rules, 1987, issued in G. O. Ms. No. 29, Edn. Rules Dt 5-2-1987, as required under sub-section (3) of section 99 of the Andhra Pradesh Education Act, 1982.

A. P. Commissionerate of Higher Education Act, 1986:

Copy of the Andhra Pradesh Commissionerate of Higher Education (Condittions of Service of Chairman, Vice-Chairman and other Members) Rules, 1971, issued in G. O. Ms. No. 142, Edn. Dt. 1-6-1987 as required under sub-section (1) and (6) of section 5 read with section 18 of the Andhra Pradesh Commissionerate of Higher Education Act, 1986.

A. P. State Trading Corporation Limited:

Copy of the Fifteenth Annual Report for 1984-85 of Andhra Pradesh State Trading Corporationl Limited, in compliance with section 619-A of the Indian Companies Act, 1956.

Presentation of Reports of the Committees

Report of the Committee on Public Undertaking

First Report of the Committee on the general working and Audit Paras contained in the Report of the Comptorller & Auditor General of India for the year 1980-81 (Commercial) on Andhra Pradesh State Electricity Board.

Second Report of the Committee on the General working and Audit Paras contained in the Report of the Comptroller & Auditor-General of India for the year 1980-81 (Commercial) of Andhra Pradesh State Road Transport Corporation.

Third Report of the Committee on the General working and Audit Paras contained in the Report of the Comptroller & Auditor-General of India for the year 1981-82 (Commercial) in respect of

Hyderabad Allwyn Limitted ; Andhra Pradesh Scooters Limited, and Leather Industries Development Corporation of Andhra Pradesh Limited.

Fourth Report of the Committee on the General working and Audit paras contained in the Report of the Comptroller and Auditor–General of India for the year 1981–82 (Commercial) of Andhra Pradesh State Trading Corporation 1985-87: Limitted.

Report of the Committee on Government Assuarance,

Second Report of the Gommitte on Government Assurances (1985–87).

Report of the House Committee on District Co-operative Marketing Societies and Markfed:

Report of the House Committee to go into the misappropriation of funds in the District Co-operative Marketing Societies and Irregularities and Misuse of Funds in Markfed.

Report of House Committee on Sri Lakshmi Globe Tobacco Companies.

Report of the House Committee on non-payment of arrears to the ryots by Sri Lakshmi and Globe Tobacco Companies.

ANNOUNCEMENT

re : Bills to be taken up on 14-8-1987

Mr. Speaker :—I have to announce to the House that the following two Bills will be taken up tomorrow :

1. The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1987.

AND

2. The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1987.

GOVERNMENT BILLS

The Andhra Pradesh Highways (Prevention of Ribbon Development and Removal of Encroachments) Bill, 1987.

Minister for Roads and Buildings (Sri K. Jana Reddy):–Sir, I move :

"That leave be granted to introduce the Andhra Pradesh Highways (Prevention of Ribbon Development and Removal of Encroachments) Bill, 1987."

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduce The Andhra Pradesh Highways (Prevention of Ribbon Development and Removal of Encroachments) Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Gram Panchayats (Second Admendment) Bill, 1987.

Minister for Panchayati Raj (Sri K. Ramachandra Rao):—Sir, I move:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1987."

Mr. Speaker :—Motion moved.

The question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1987-88 DEMANDS FOR GRANTS

Demand No. XLI—Industries

Demand No. XXIII—Labour and Employment.

Demand No XLII —Mines and Minerals

Demand No. XL —Village and Small Industries.

Sri G. Muddu Krishnama Naidu:—Sir, with your permission, on behalf of Chief Minister, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 55,24,07,000 under Demand No. XLI —Industries."

Sri P. Shiva Reddy (Minister for Labour and Employment):—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 20,31,64,000 under Demand No. XXIII–Labour and Employment."

Sri M.B. Narase Goud (Minister for Law and Courts):—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 11,79,09,000 under Demand No. XLII—Mines and Minerals."

Sri K. Ramachandra Raju –(Minister for Small Scale Industries):—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 45,31,49,000 under Demand No. XL—Village and Small Industries."

Mr. Speaker :—Demands moved.

DEMAND NO. XXIII–LABOUR AND EMPLOYMENT– Rs. 20,31,64,000

Sri A. Narendra:—Sir, I move:

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/–

To discuss the plight of the unorganised beedi workers.

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/-

To discuss the need to provide group insurance scheme for Rs. 30,000 to handloom workers, Fishermen and Toddy Tappers.

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/—

To discuss the need to provide Rs. 800 per month as minimum wage per family of a handloom workers.

Sri P. Ramaiah:–Sir, I move :

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/—

రాష్ట్రంలో ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీలలో పేర్లు నమోదు చేసుకొన్న నిరుద్యోగు లకు నిరుద్యోగభృతి మరియు కనీసం ఇంటర్వ్యూ సమయంలో ప్రయాణ ఖర్చులు చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/—

రాష్ట్రంలో అన్ని ఎంప్లాయిమెంట్ కేంద్రాలలో నమోదు చేసుకొన్న వారి సీనియారిటిని వదలి జూనియర్స్‌కు కాల్స్ పంపుతున్నందుకు నిరసనగా

Sri D. Chinna Malliah:—Sir, I move:

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/—

నిరుద్యోగ సమస్య నిర్మూలన చేయలేకపోగా నిరుద్యోగ భృతి కూడా యివ్వ నందులకు నిరసనగా

Sri Jakka Venkaiah:— Sir, I move :

To reduce the allotment of Rs. 20,31,64,000 for Labour and Employment by Rs. 100/—

నిరుద్యోగులుగా వున్న విద్యావంతులైన యువకులకు వుద్యోగ వసతి కల్పించడంలో విఫలమైనందుకు నిరసనగా

DEMAND No. XL. VILLAGE AND SMALL INDUSTRIES— Rs. 45,31,49,000

Sri A. Narendra:—Sir, I move :

To reduce the allotment of Rs. 45,31,49,000 for Village and Small Industries by Rs. 100/—

To protest against placeing orders for Kambals at Panipat and Amritsar without encouraging the vast potential and expertise in making Kambals available in our State.

Sri A. Chittarangan Sir, I move:

To reduce the allotment of Rs. 45,31,49,000 for Village and Small Industries by Rs. 100/—

గ్రామీణపారిశ్రామికులలో నిరుద్యోగులయిన యువకులకు పరిశ్రమలు నెలకొల్పు కొను సందర్భములో నిబంధనలను సరళించి సులభముగా పరిశ్రమలు స్థాపించు టకు వీలులేకుండా నిబంధనల పెరిట అనేక యిబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా

